ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్



# యుగశక్తి  గాయత్రి



ఓం వందే భగవతీం దేవీం శ్రీరామంచ జగద్గురుం
పాదపద్మే తయోః శ్రిత్వా ప్రణమామి ముహుర్ముహుః

ప్రఖర ప్రజ్ఞ — మాతృ దేవోభవ ! పితృ దేవోభవ ! ఆచార్య దేవోభవ ! అతిథి దేవోభవ ! — సజల శ్రద్ధ

సంకల్పం - సంరక్షణ
వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత
**శ్రీరామ శర్మ ఆచార్య**
శక్తి స్వరూపిణి
**మాతా భగవతీ దేవి శర్మ**

ప్రధాన సంపాదకులు
డా॥ ప్రణవ్‌పండ్యా
సంపాదకులు
బి.సి.హెచ్.వి. సుబ్బారావు
(అశ్విని)
ఉప సంపాదకులు
ముక్కామల రత్నాకర్
సంపాదక మండలి
సాధన నరసింహాచార్య
శ్రీమతి లక్ష్మీరాజగోపాల్
డి.వి.ఆర్. మూర్తి

సంపుటి 21 - సంచిక 03
ఆగస్టు 2016

పత్రిక అందనివారు మరియు
పత్రికకు సూచనలు, సలహాలు
ఇవ్వదలచినవారు ఈ క్రింది
ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు
040-23700722
99491 11175
94407 69798

## రాఖి యొక్క దారం

పురుషుని పురుషార్థం, నారీ యొక్క మర్యాద – ఈ రెండు రాఖి యొక్క దారంతో ముడిపడి ఉన్నాయి. ఈ రాఖి యొక్క దారం నీరసించిపోతే లేక తెగిపోతే పురుషుని యొక్క పురుషార్థంలోని తీవ్రత దారి తప్పుతుంది. నారీ యొక్క మర్యాద తన మాధుర్యాన్ని కోల్పోతుంది. ఈ దారం యొక్క బలంపైన, దృఢత్వంపైన సమాజ జీవనం యొక్క ఆరోగ్యం ఇంద్రధనుస్సు వలె అందంగా ఉంటుంది.

పురుషుల మరియు స్త్రీలమధ్య స్వాభావికమైన సంబంధం సృష్టి ఆది నుండి ఉన్నది. స్త్రీ పురుషుల మధ్య స్వాభావిక ఆకర్షణ, ఆసక్తి ప్రకృతి సిద్ధంగా ఉంటుంది. పురుషుడు పతిగా, ప్రేమికుడుగా, పుత్రుడుగా, సోదరుడుగా తన పురుషార్థం నిర్వహించేందుకు, నారీ పత్నిగా, ప్రేమికగా, పుత్రికగా, సోదరిగా తన మర్యాదలను తగిన విధంగా తీర్చిదిద్దుకుంటుంది.

పురుషుల మరియు స్త్రీల మధ్యగల అనేక సంబంధాలలో, సోదర సోదరీల సంబంధం చాలా మధురమైనది. ఈ సంబంధంలో ఆకర్షణ అనంతం, వాసన (కోరిక) అనే విషం ఉండదు. మోహం బదులుగా భావపూర్వకమైన బలిదానం ఉంటుంది. పవిత్ర ప్రేమ యొక్క భావనాత్మక సంబంధం రాఖి యొక్క రంగుల దారాలలో ఉన్నది. ఈ రాఖీల ద్వారా పురుషులు మరియు స్త్రీలు తమ పురుషార్థం, తమ మర్యాదలను నాటుకుని స్వధర్మాన్ని తిరిగి ప్రాప్తించుకోవచ్చు.

*– అఖండజ్యోతి, ఆగస్టు 2007*

*అనువాదం: ముక్కామల రత్నాకర్*

# విషయసూచిక


1. **సంపాదకీయం:** రాఖీ యొక్క దారం 3
2. **విషయసూచిక-సద్గురువాణి:** అలవాట్లు 4
3. **యుగనిర్మాణ చిత్రావళి - 16:** లోకమంగళం కొరకై శంకరాచార్యులు ఓర్పుతో చేసిన తపస్సు 5
4. **పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర - 50:** గురుదేవుల సాధనా క్రమంలో థియోసాఫికల్ సొసైటీ పాత్ర-1 7
5. **సూక్ష్మీకరణ సాధన-9:** ప్రజ్ఞాయుగం ఎలా ఉంటుంది? 10
6. **పరమపూజ్య గురుదేవుల అమృత వచనాలు - 12:** వ్యక్తిత్వ నిర్మాణం, పరివార్ నిర్మాణం మరియు సమాజ నిర్మాణం 15
7. **స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకం:** దేశ ఆరాధనకు చెందిన నాలుగు ధారలు 17
8. **శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రత్యేకం:** కృష్ణం వందే జగద్గురుం 20
9. **తంత్ర విద్య-5:** మానవీయ విద్యుత్తు నిశ్చయముగా జాగృతమౌతుంది 22
10. **మనము - మన ఆరోగ్యం:** ఆరోగ్యంగా నిండూ నూరేళ్ళు బ్రతకాలి 26
11. **బోధ కథ:** ఆదర్శవాదులు ఎన్నడూ అమ్ముడుపోరు 29
12. **సాహసోపేతమైన సంవేదన పేరే యౌవనం** 30
13. వెన్నుతట్టి ప్రోత్సహించే భార్య **పతి నుదుటిరాతను తిరగరాస్తుంది** 32
14. కర్మఫల సిద్ధాంతము విధాత యొక్క **విధివ్యవస్థకు ప్రమాణము** 33
15. **పూజ్య గురుదేవుల అమృతవాణి:** ఆధ్యాత్మికతకు సంబంధించిన మూడు అంశములు-2 36
16. **నా వారితో నా మాట:** నిరంతర ప్రగతిశీల యువతకు క్రమపద్ధతిలో ప్రశిక్షణ 41
17. **ఆయుర్వేద వైద్యం-17 :** పెరుగు-మజ్జిగ & బెల్లము-గుధము 44
18. **స్ఫూర్తిదాయక గాయత్రీపరివార్ సభ్యులు-27** 45
19. **తొమ్మిది రోజుల సంజీవిని సాధనా శిబిరంపై నివేదిక-3** 47
20. **వార్తలు :** ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన వివిధ కార్యక్రమాలు 49




## సద్గురు వాణి

### అలవాట్లు

కొన్ని అలవాట్లను మార్చుకోవలసి వస్తుంది. సంపర్కములను, వాతావరణమును, అభ్యాసములను మార్చుకోగలిగితే, కొద్ది రోజులు కష్టపడితే అలవాట్లను కూడా మార్చుకోవచ్చు. ప్రబల మనోబలంతో, సంకల్పపూర్వకంగా ఒక్కక్షణంలో ఆ అలవాట్లను వదిలివేయవచ్చు. కానీ అలా జరగడం అరుదు. దుర్బలమైన మనస్సుగల వారు అలవాట్లను వదలివేస్తారు. కానీ కొద్ది రోజులలో ఆ అలవాట్లకు తిరిగి లొంగిపోతారు. అలవాట్లను మార్చుకోవడానికి సుదృఢ నిశ్చయం తప్ప వేరే మార్గం లేదు.

– అనువాదం: ముక్కామల రత్నాకర్


## యుగశక్తి గాయత్రి

**విడి ప్రతి రూ॥ 15/-** **సం॥ చందా రూ॥ 150/-**
**3 సం॥ చందా రూ॥ 420/-** **10 సం॥ చందా రూ॥ 1300/-**

చందా రుసుమును ఎట్ పార్ చెక్ ద్వారా (at par cheque) లేక డి.డి.ద్వారా కాని పంపగలరు. యం.ఒ. ద్వారా కూడా పైకం పంపించవచ్చు. కానీ యం.ఒ. ద్వారా వచ్చినప్పుడు పూర్తి అడ్రస్సు ఉండుట లేదు. అందువలన యం.ఒ. ద్వారా పైకం పంపినప్పుడు క్రింద ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించి మీ వివరాలు అన్నీ ఇవ్వ ప్రార్థన. రూ.5,000 లేక అంతకన్నా ఎక్కువ పంపదలచుకున్నప్పుడు ఆన్‌లైన్ ద్వారా పంపవచ్చును. దీనికన్నా తక్కువ పంపేవారు, రూ. 50/- అదనంగా చేర్చి పంపాలి.

ఖాతాపేరు: **శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు**
బ్యాంకు పేరు: **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ఎర్రగడ్డ శాఖ, హైదరాబాద్**
ఖాతా నెం.: **32506416087**
IFSC Code: **SBIN-0013272**

ఆన్‌లైన్‌లో పంపినప్పుడు బ్యాంక్ చలానా జిరాక్సు కాపీని మీ చిరునామా తెలుపుతూ తప్పక మాకు పంపించాలి.

**"శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు"**
**గాయత్రీ చేతనా కేంద్రము,** హెచ్.పి. రోడ్, మూసాపేట
అశ్విని హౌస్ దగ్గర, హైదరాబాదు – 500 018.
ఫోన్: 040-23700722, సెల్: 9949111175


**భవిష్యత్తుకు ఓ రూపం లేదు. అది నీవు సృష్టించే దానితో ముడిపడి ఉంటుంది**

# లోకమంగళం కొరకై శంకరాచార్యులు ఓర్పుతో చేసిన తపస్సు



దీక్ష, శిక్షణ పూర్తి చేసిన తదుపరి శంకరాచార్యుల వారి ముందు ఇప్పుడు ఏమిచెయ్యాలి అనెడి ప్రశ్న ప్రతి యువకునికి ఎదురైనట్లు ఎదురయ్యింది. అప్పుడు అతని తల్లి “కుమారునికి మార్గదర్శనం చేస్తూ ఇలా అన్నది – “కుమారా? గృహస్థుడవై ఇప్పుడు నీవు సుఖజీవనాన్ని గడపాలి! దీనితో నాకు కూడా సుఖం లభిస్తుంది!”

నేడు సామాన్యప్రజలు అధికంగా తమ సుఖాన్ని తమ సమృద్ధిని గురించి ఆలోచిస్తున్నారు! కాని వీరికి భిన్నంగా శంకరాచార్యులు ఆనాటి సమాజ స్థితిగతులవైపు తమ దృష్టిని సారించారు. ఆయనకు సర్వత్రా మోసపూరితాలు, కుటిలత్వము అజ్ఞానం మున్నగు వికృతులు దర్శనమిచ్చాయి.

ప్రతి గొప్పపని కఠిన అగ్నిపరీక్షల అనంతరమే పూర్తి అవుతుంది. మన ఉత్సాహాన్ని, శ్రద్ధాసక్తులను పరీక్షించుటకై కష్టాలు వస్తాయి. వ్యక్తిగత కష్టాలలో మరియు లేమి స్థితిలో నున్ననూ, మనం లోకమంగళ పనుల చేపట్టగలమా? లేదా? అనెడివి పరీక్షిస్తాయి మనలను! ఈ పరీక్షలో దృఢతరమైన ఆత్మలు కూడా కొన్ని పరీక్షల్లో ఉత్తీర్ణతనొందజాలవు. ఆవేశంలో ఏదైనా పనిని ప్రారంభించి వారి దారిలో ఒక చిన్నరాతిముక్కలా తరచూ అడ్డు నిలువగానే అవి నిలచిపోతాయి.

శంకరాచార్యులు 22 సంవత్సరాల వయస్సులో భగంధర వ్యాధి సోకి పెద్ద వ్రణంలా లేచింది. దీని నివారణకై వైద్యుని సంప్రదించగా “నీవు ప్రయాణం చెయ్యరాదు. ఇది పూర్తిగా తగ్గిపోయేంత వరకు”. విశ్రాంతి తీసికొనవలసినదని సలహా ఇచ్చాడు. వైద్యుని సూచనను, సలహాను విన్న శంకరాచార్యుని మదిలో ఒక ప్రశ్న ఉదయించింది. “లోకమంగళకరమునకై సేవలనందించవలయుననెడి తన లక్ష్యము ఏమవుతుంది? సమాజంలో వ్యాప్తిజెందుచున్న చెడు సంస్కృతిని ఎవ్వరు దూరం చేస్తారు? ఈ ప్రశ్నలకు ఆయన అంతఃకరణం నుండే జవాబు ఈ రీతిగా లభించింది– “శరీరము నాతో ఉన్నా లేకున్నా, లేక నాకు సహకరించినా లేకున్నా, నా ఆత్మ బలంతో నిండి ఉన్నంత కాలము ఈ భగంధర రోగాన్ని మరియు ఇటువంటి నూరు వ్రణాలను సైతం లెక్క చెయ్యను! భయంకర బాధలు ఉన్నప్పటికీ ముందుకు సాగుతూ ఉంటాను. అజ్ఞానంతో నిండిన మూఢ ఆచారాలను నశింపజేస్తూ నా లక్ష్యం వైపు సాగి పోతూ ఉంటాను” ఇట్టి దృఢ దీక్షా సంకల్పుని మరణం 32 సంవత్సరాల వయస్సులో సంభవించింది.

పది సంవత్సరాలపాటు ఆ వ్రణం ఆయనను బాధించినప్పటికీ తన లక్ష్యసాధనకై ఒక్కరోజు కూడా విశ్రమించక పనిచేశాడు. యావత్ దేశంలో వేదాంత ధర్మం మరియు ఆధ్యాత్మిక చేతన ప్రచారాన్ని చేపట్టి సముద్ర కెరటాల మాదిరి ఈ ఆధ్యాత్మిక, ధర్మతరంగాలను దేశవ్యాపితంగావిస్తూ దేశాన్ని కలియతిరిగాడు. ఇంతటి శారీరక బాధలో కూడా. మనిషిలో

**నీ కోరికలే నీ శత్రువులు మరియు మిత్రులు**

తీవ్ర ఆకాంక్ష బయలు దేరినప్పుడు ఆ వ్యక్తిని, అతని శారీరక ఇబ్బందులు, కష్టాలు అతని లక్ష్యం నుండి మరల్చజాలవు. దీనికి శంకరాచార్యుల జీవితమే ఒక చక్కని ఉదాహరణ.

పై వానికి తోడు ఇన్ని శారీరక కష్టాలను భరిస్తూ కూడా పిన్న వయస్సులోనున్న శంకరాచార్యులవారు ఉపనిషత్తులకు మరియు బ్రాహ్మణాల గ్రంథాలకు భాష్యాన్ని వ్రాశారు. యావత్ భారతదేశాన్ని సమైక్యం గావించెడి దిశగా తూర్పు నుండి పశ్చిమానికి మరియు ఉత్తరము నుండి దక్షిణానికి అనేకమార్లు ప్రదక్షిణ చేసి నలుదిక్కులా నాలుగు శక్తిపీఠాలను నిర్మించి, నాలుగు ధామాలను ఈ దృష్టితో నిర్మించారు. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు తీర్థయాత్రల రూపంలో పరస్పరము కలుసుకుంటూ ఒకే ధార్మిక మరియు సాంస్కృతిక ధర్మానికి జోడింపబడెడి లక్ష్యాన్ని సాధించుటలో విజయాన్ని సాధించిన ధీరోధాత్తుడు. 10 సంవత్సరాల ప్రాయమప్పుడు ఎన్నో వయస్సుకు మించిన పనులను చేసిచూపాడు. తద్వారా తన శారీరక కష్టాలను గుర్తుంచుకొనలేదు! ఆయనలోని ఈ నిష్ఠ మహారాజు మాంధాత మున్నగుగొప్ప సంపన్న వ్యక్తులను, శంకరాచార్యుని ఇట్టి గొప్ప ధర్మ ఉద్ధరణ పనులకై సహకారం మందించుటకై అధిక ప్రేరణనందించింది.

శంకరాచార్యులవారు మానవతకు ప్రధాన స్థానాన్ని ఇచ్చాడు. పరంపరకు మరియు ఆచారాలకు ప్రాధాన్యత నివ్వలేదు. ఇట్టి స్థితిలో ఆయన తల్లి కోరిక ప్రకారము ఆమె మరణించిన సమయంలో, ఆమె శరీర మృతక సంస్కారాన్ని పూర్తిచేయుటకై ఇంటికి తిరిగి చేరుకున్నాడు. అతని బంధు వర్గం, మృతక శరీరానికి అగ్నిదహన సంస్కారాన్ని చేయుటకు బ్రహ్మచారియైన శంకరాచార్యుల వారికి లేదని తీర్మానించిరి. దీనితో ఏ ఒక్క కుటుంబీకుడు శంకరాచార్యుని వద్దకు రాలేదు. ఈ మొండిమూర్ఖులను వాదంలో ఓడించెదనని సవాలు విసిరారు. అప్పుడు తన తల్లి మృతకళేబరాన్ని భుజంపై నిడుకొని ఒంటరిగా స్మశానానికి చేరి, దహన సంస్కారాలు పూర్తిచేశారు. ఆయన సాహసాన్ని గుర్తించి వచ్చిన వారంతా, భయపడి పోయారు.

శంకరాచార్యులవారు ఈ రీతిగా, ఒక చక్కని ఆదర్శాన్ని స్థాపించి, లోకమంగళ పనులకై, వ్యక్తిగత సుఖాలకు మాత్రమే శరీరం పుట్టలేదు అని ప్రకటించాడు. అదేమార్గంలో నడుస్తూ ఎట్టి బాధలు కలిగినా వానికి భయపడి ఆ మార్గాన్ని వీడవలదు అని ప్రభోధించారు.

– అనువాదం: పార్థసారథి

## శ్రద్ధ-నిష్ఠలతో చేసెడి పనికి విశిష్టత చేకూరుతుంది

*ఇంగ్లాండులో కామన్స్ సభ జరుగుతోంది. వాదోప వాదాలు జరుగుతున్నాయి. ఒక సభ్యుడు తన విరోధితో అన్నాడు. "మహాశయా! మీరు వెనుకటి రోజుల్ని మరచి పోతున్నారు. ఒకప్పుడు బూట్‌పాలిష్ చేసి బ్రతికిన విషయాన్ని గుర్తు చేసికోండి" దానికా సభ్యుడు గంభీరంగా సమాధానమిచ్చాడు. "మహోదయా! ఔను నేను చిన్నపనిని చేసిన మాట నిజం. కాని ఆ పనిని చాలా శ్రద్ధ నిష్ఠలతో చేసేవాడిని. నా పని వల్ల ఎవ్వరు అసంతృప్తి చెందలేదు. ఆ శ్రద్ధ నిష్ఠలే నన్ను నేడు మీ సరసన కూర్చోబెట్టాయి. ఆతని సమాధానం విని నిందించిన వ్యక్తి సిగ్గుతో తలవంచు కున్నాడు.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

## అనవసరమైన బాధ నాకెందుకు?

*పండిత మదన మోహన మాలవ్యా బొంబాయిలో ఉన్నారు. బొంబాయిలోని ప్రసిద్ధ విద్వాంసుడు ఆ రాత్రి పండిత రమాపతి మిశ్రాగారు మాలవ్యా దగ్గరకు వచ్చి "మాలవ్యాగారూ! నేను చాల సహనాన్ని అలవరచుకున్నాను. మీరు నూరు తిట్లు తిట్టినా నాకు కోపం రాదు" అన్నారు.*

*దీనికి మాలవ్యాగారు బదులు పలుకుతూ "మిశ్రా గారూ! మీరు చెప్పింది. నిజమే వంద తిట్లు తిట్టిన తరువాత కదా మీ కోపానికి పరీక్ష. కాని నేను ఒక్కతిట్టును కూడా తిట్టలేను. అలా తిట్టినట్లైతే నేనే బాధపడాల్సి వస్తుంది. నాకెందుకు అనవసరమైన బాధ!" మాలవ్యాగారు నవ్వుతూ అన్నారు. ఈ మాటలకు మిశ్రాగారు సిగ్గుతో తలదించు కున్నారు.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

**కాలాన్ని తేలికగా తీసికొంటే కాలగర్భంలో కలిసిపోతాం**

పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర-50

# గురుదేవుల సాధనా క్రమంలో థియోసాఫికల్ సొసైటీ పాత్ర-1



### డాక్టర్ అనిబిసెంట్ వారసులు

డాక్టర్ అనిబిసెంట్ దివంగతురాలైన తదుపరి కూడా, థియోసాఫికల్ సొసైటీలో పొడచూపిన విభేదాలు కొనసాగు తూనే ఉన్నాయి. ఈ సొసైటీ శాఖను ఆగ్రాలో స్థాపించుట జరిగింది. ఈ విభేదాలు ఈ శాఖలో కూడా ప్రతిధ్వనించ సాగాయి. ఈ సొసైటీ కార్యకలపాల గురించి శ్రీరామ్‌కు బాగా తెలుసు. క్రియాశూన్యమగుట చేత థియోసాఫిక్ సొసైటీ కార్యకలపాల గురించి సమాజానికి తెలియరాకున్నాయి. ఆధ్యాత్మిక ఆలోచనలపరంగా శ్రీరామ్‌కు థియోసాఫికల్ సొసైటీతో ఏకీభవిస్తున్నప్పటికి ఆచరణపరంగా శ్రీరామ్ ఆర్యసమాజ్‌కు దగ్గరయ్యారు. రాజకీయపరంగా కాంగ్రెసు పార్టీ వేదికపై ఉంటూ, సంస్కృతిపరంగా ఆర్యసమాజ కార్యకలపాలలో పాలుపంచుకొనేవారు శ్రీరామ్.

1934 నుండి థియోసాఫికల్ సొసైటీ కార్యకలపాలు ఆగ్రాలో ఊపందుకున్నాయి. 1934లో పండిట్ అనంత నారాయణ జట్సీ అనే సాధకుడు ఆగ్రాలోని థియోసాఫికల్ సొసైటీ పగ్గాలను చేపట్టి, అశ్విని నవరాత్రి అనే ఉత్సవాన్ని నిర్వహించాడు. ఇది 4 రోజుల సాధనా శిబిరము 12 మంది సాధకులు దీనిలో పాల్గొన్నారు. ధ్యానం మరియు ధర్మోపదేశంలతో పాటు శిబిరంలో మధ్యాహ్నం మరియు సాయంత్రపు వేళలలో ప్రవచనాలు ఉండేవి. జట్సీజీ, థియోసాఫికల్ శిక్షణ శిబిరంలో పాల్గొనమని శ్రీరామ్‌పై ఒత్తిడి తేగా శ్రీరామ్ దీనిలో పాల్గొని ఈ రీతిగా సొసైటీతో అనుబంధాన్ని పెంచుకొన్నాడు. తత్కారణంగా సొసైటీలోని విభేదాలపట్ల శ్రీరామ్‌కు అవగాహన పెరిగింది.

### నిర్ధారిత ప్రయోగాల ఎంపిక

థియోసాఫికల్ సొసైటీ ఉద్యమానికి ఆటంకాలు ఒక గొప్ప తెలివైన యువకుడైన జె. కృష్ణమూర్తి వలన ఏర్పాడ్డాయి. అప్పుడు దారితప్పి చరించుచున్న మానవాళికి సరియైన దిశా నిర్దేశనాన్ని అందించెదనన్నారు. అదే సమయంలో కృష్ణమూర్తిని వెంట పెట్టుకొని ఇంగ్లాండ్ మరియు అమెరికా దేశాలలో అనిబిసెంట్ పర్యటించింది. బహిరంగసభల్లో కృష్ణమూర్తిని పరిచయం చేస్తూ, ఈ యువకుని ద్వారా గౌతమబుద్ధుడు తిరిగి తన సందేశాన్ని అందిస్తూ మానవాళికి తగిన మార్గదర్శనం చేస్తాడు అంటూ చెప్పేది అనిబిసెంట్.

ఆయా సభలలో అనిబిసెంట్‌తోపాటు కృష్ణమూర్తి కూడా ఉపన్యసిస్తుండేవాడు. ఆయన రెండు అంశాలపై మాట్లాడుతుండేవాడు. ఒకటి 'అప్పాదీపోభవ' అనగా 'నీకు నీవే దీపానివి' – రెండవది సర్వం దుఃఖము, దుఃఖము అనగా 'అన్నిచోట్ల బాధ, దుఃఖము వ్యాపించి ఉన్నాయి. రెండు సంవత్సరాలపాటు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, ఇటలీ, జపాన్ మున్నగు దేశాలలో ప్రవచనాలిస్తూ అనిబిసెంట్ భారతదేశానికి తిరిగి వచ్చింది. తదుపరి కృష్ణమూర్తిని కూడా భారతదేశానికి పిలిపించింది. కృష్ణమూర్తి తల్లిదండ్రులు తమ కుమారునిపై (కృష్ణమూర్తి) తమకు గల హక్కును వెల్లడిస్తూ అనిబిసెంట్‌పై ఒత్తిడితేసాగారు. ఇంతకు పూర్వము కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పటికీ, కృష్ణమూర్తి ఇంగ్లాండులో ఉండుట చేత న్యాయపరంగా ఒత్తిడి చేయలేక పోయారు. 1927లో కృష్ణమూర్తి తిరిగి భారతదేశానికి రాగానే, ఆయన తల్లిదండ్రులు మద్రాసు హైకోర్టులో ఈ విషయం ఆధారంగా థియోసాఫికల్ సొసైటీపై దావావేశారు. దావాలో ప్రతివాదులనుగా అనిబిసెంట్‌ను మరియు లెడ్‌బీటర్‌ను చేర్చి, తమ కుమారుని బాల్యంలో తస్కరించి, బాలుని భయపెట్టి తమ సంరక్షణలో ఉంచుకొని విభిన్న సంస్కృతిలో పెంచారు" అని ఫిర్యాదు చేశారు.

ఈ వివాదం సుదీర్ఘకాలం సాగింది. వాదోపవాదాల వేళ అనేక ఆరోపణలు అనిబిసెంట్‌పై మోపబడగా ఆమె చాలా, మనోవేదనకు గురైంది. దీనికి తోడు బాలుని తస్కరించింది,

**మీదైన రంగంలో ఎవరూ ఎంగిలి చేయని ఆలోచనల్ని సృష్టించండి. ఇదే మీ విజయానికి మూలం**

బాలుని వ్యక్తిత్వాన్ని నాశనం చేసింది అనెడి అభియోగాలు ఆమెను మరింతగా బాధించాయి. "ఇండియన్ హోమ్‌రూల్‌లీగ్" సంస్థకు అధ్యక్షురాలు ఒక గొప్ప ఉన్నత స్థానంలోనున్న వ్యక్తిని ఈ రీతిగా అగౌరవపరచుట మరింతగా బాధించింది.

### కృష్ణమూర్తి ధైర్యసాహసాలు, నిజాయితీ

కేసు వాదోపవాదాల సమయంలో కృష్ణమూర్తి స్వయంగా సాక్ష్యం ఇవ్వవలసి వచ్చింది. అప్పటి ఆయన వయస్సు 32 సంవత్సరాలు, థియోసాఫికల్ సోసైటీలో మంచి గౌరవస్థానాన్ని కలిగి అందరి మన్ననల పొందుచున్నాడు. అప్పుడు వాంగ్మూల మిస్తూ తాను స్వేచ్ఛా జీవినని, తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మరియు థియోసాఫికల్ సోసైటీకి చెందనని విస్పష్టంగా ప్రకటించాడు కోర్టులో. ఎవ్వరిపైన ఎట్టి ఫిర్యాదు చేయుట లేదని నాకు ఎవ్వరితో సంబంధము లేదని చెప్పాడు. న్యాయ పోరాటం ఆశ్చర్యకరంగా ముగిసింది. కోర్టు తీర్పు ఏ ఒక్కరికి అనుకూలంగా రాలేదు దీనితో అనిబిసెంట్ తీవ్రమనస్తాపానికి లోనై జబ్బుపడి, ఆ మనోవ్యధతోనే 1933లో కన్నుమూసింది.

1934 ఆగ్రా సాధనా శిబిరంలో పై విషయాన్ని కూడా ఒక అంశంగా జోడించి చర్చించారు. సాధకులంతా అనిబిసెంట్ మరియు లెడ్‌బీటర్ పట్ల తమ సానుభూతిని తెలిపారు. వారంతా కృష్ణమూర్తిలో కలిగిన ఆధ్యాత్మిక చైతన్యము, అనిబిసెంట్ మరియు లెడ్‌బీటర్ల కృషివల్లనే జరిగిందనెడి అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, కృష్ణమూర్తి సొసైటీలో కొనసాగుతూ దాని ఎదుగుదలకై కృషిచేసి ఉండవలసింది అని తీర్మానించారు.

### లోపం ఎక్కడుంది?

శిబిరం ప్రారంభమై అది మూడవరోజు. కృష్ణమూర్తి తన స్వంత సంస్థను ప్రారంభించాడని సాధకులు మాట్లాడుచున్నారు. ప్రతిరోజులానే శ్రీరామ్ ఆరోజు కూడా ఉదయం మూడు గంటలకే మేల్కొని జపం-ధ్యానం చేయుటలో లీనమైపోయాడు. జన్మతః వచ్చిన సద్గుణాలు గల కృష్ణమూర్తిని (మదనపల్లి, చిత్తూరు జిల్లాలో జన్మించాడు) అనిబిసెంట్, ఆమె సహచరులైన సి.డబ్ల్యు.లెడ్‌బీటర్ తమ సంరక్షణలోనికి తీసికొన్నారు. ఇంతకు పూర్వమే వీరు, కృష్ణమూర్తి అన్నగారిని తమ సంరక్షణలోకి తీసికున్నప్పటికీ వారి ఆశలన్నీ కృష్ణమూర్తిపైనే ఉంచారు.

పిన్న వయస్కుడైన కృష్ణమూర్తికి కొంతశిక్షణ ఇచ్చినచో ఆధ్యాత్మిక భావాలను ప్రపంచవ్యాప్తం గావించగల సమర్థుడని అనిబిసెంట్ భావించింది. అందులకై ఆమె, అవకాశము ఉన్నంతలో చక్కని విద్యను అందించే ఏర్పాటు చేసింది. ఆమె, కృష్ణమూర్తిని లండన్ నగరానికి తీసికొని పోయి థియోసాఫికల్ సొసైటీ సాధకులకు అందుబాటులో ఉంచింది. కృష్ణమూర్తికి కావలసిన విద్యా బోధనను, వసతిని, భోజన సదుపాయాలను శ్రద్ధగా కల్పించారు. ఈ రీతిగా 15 సంవత్సరాలు చేశారు. జన్మ యొక్క లక్ష్యాన్ని గురించి, మిషన్ లక్ష్యాల గురించి, కృష్ణమూర్తికి తెలుపుచూ, అనిబిసెంట్ కొన్ని ఉపన్యాసాలను ఇచ్చింది. ఈ ఉపన్యాసాల సారాంశము - బుద్ధభగవానుడు తన మహానిర్యాణానికి పూర్వము తన శిష్యులకు హామినిస్తూ, తాను మరల 2500 సంవత్సరాల తదుపరి జన్మించెదనని, మరొకరిని వాహకంగా చేసికొని పనిచేస్తా అన్నారు.

ధ్యానం పరిసమాప్తం కాగానే శ్రీరామ్‌లో ఒక మెరుపుతో కూడిన గుర్తింపు కల్గింది. ఇదంతా థియోసాఫికల్ సొసైటీలో క్రితం రోజు జరిగిన చర్చలకు సంబంధించింది. ఉదయం 7.30 గం॥లకల్లా సంసిద్ధుడై శ్రీరామ్ సాధనా శిబిరంలో పాల్గొన్నాడు. ఆరోజు చర్చించి నేర్చుకొనవలసిన విషయం "కంటికి కనిపించని మార్గదర్శనం ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నది" - దీనిపై స్వామి నిఖిలానందను ప్రసంగించాల్సిందిగా ఆహ్వానించుట జరిగింది. స్వామీజీకి వారి స్వంత ఆశ్రమం ఉంది. ఆయన థియోసాఫికల్ సొసైటీ వారి సిద్ధాంతాలతో అమితంగా ప్రభావితుడైయున్నాడు. స్వామీజీ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ''సాధనామార్గంలో నడవాలని నిర్ణయించుకొనుటయే చాలు. ఇట్లు తీర్మానించుకొన్న ఆత్మలు (వ్యక్తులు) సాధకుని సాయానికై ఆశ్రయిస్తారు. దుష్ట ఆత్మలు వ్యక్తిని అధఃపాతాళంలోనికి ఎలా తోస్తూ ఉంటాయో, అదేరీతిలో జాగృత ఆత్మలు ముక్తికై వారి ప్రయత్నాలను సాధనలను ముమ్మరం చేస్తూ ఉంటాయి" ప్రవచనం పూర్తి కాగానే, యోగేంద్ర మాథుర్ అనే సాధకుడు ఒక ప్రశ్నను అడిగాడు- "స్వామిజీ! ముక్తిని పొందిన ఆత్మలకు సహకరిస్తే అప్పుడు ఆత్మలు సాధకులను సంరక్షిస్తాయి గదా?" స్వామీజీ బదులిస్తూ "తప్పకుండా!" అన్నారు. తదుపరి మాథుర్ ప్రశ్నిస్తూ "ఇదే నిజమైతే, కృష్ణమూర్తి ఎందుకు ఆ సంస్థ నుండి వెలికి వచ్చాడు (ఎవ్వరైతే తనను పెద్ద చేశారో)?"

**ఆలోచనలోని మెరుపును వ్యాపారంగా మలచుకొనే విద్వత్తుగా మార్చుకో**

స్వామీజీ వద్ద ఈ ప్రశ్నకు సమాధానం లేదు – మౌనంగా ఉండిపోయాడు. శక్తిని కూడదీసుకొని, యదార్థాన్ని అంగీకరిస్తూ "నావద్ద దీనికి జవాబు లేదు. మీలో ఎవ్వరైనా ఏమైనా చెప్పదల్చుకుంటే ముందుకు వచ్చి చెప్పండి" అన్నారు స్వామీజీ. సాధకులు ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ ఉన్నారు. ఎవ్వరూ ముందుకు రాలేదు. అప్పుడు శ్రీరామ్ తన చేతిని పైకెత్తి, స్వామీజీ పిలువగా శ్రీరామ్ లేచి నిలబడి చెప్పసాగాడు. **"తీర్మానించుట ఒక్కటే చాలదు దానికి సాధన కూడా కావాలి. ఇది లేనిచో, కనిపించని దేవతలు కాదు గదా భగవంతుడు సైతం సహాయమందించజాలడు.** కృష్ణమూర్తిని పెంచెడి విధానములో అనిబిసెంట్ మరియు ఇతర సాధకులలో కొన్ని లోపాలున్నాయి. అదేమనగా వారేసాధన చేశారు కాని కృష్ణమూర్తిచేత చేయించలేదు. తత్ఫలితంగా కృష్ణమూర్తి స్థాయిని పెంచింది కాని, ఆ శక్తిని ఆయన జీర్ణించుకొనలేకపోయాడు. తత్ఫలితంగా ఇతర సాధకులు ఆధ్యాత్మికంగా ఎదిగెడి బాధ్యతను అప్పగించగా కృష్ణమూర్తి ఆ బాధ్యత నుండి తప్పుకొన్నాడు, బాధ్యతను తిరస్కరించాడు."

శ్రీరామ్ తన అంతరాత్మ నుండి అందిన సందేశాన్ని, అనుభవాన్ని తెలుపుచున్నాడని స్వామి నిఖిలానంద భావించాడు. స్వామిజీ ఇలా అడిగాడు "బుద్ధుని యొక్క చేతన, కృష్ణమూర్తిలో ప్రవేశిస్తుందనెడిది నిజమా?" శ్రీరామ్ సమాధానమిస్తూ "తప్పక ప్రవేశిస్తుంది ఏలనన థియోసాఫికల్ సొసైటీలో మహోన్నతులైన అనిబిసెంట్ మరియు తదితరులు దీనికై తీవ్రంగా శ్రమించు చున్నందున, కృష్ణమూర్తి తగిన మాధ్యమంగా (గత సంవత్సరాల నుండి) రూపుదాల్చుట తథ్యం." అన్నాడు. తిరిగి స్వామీజి ప్రశ్నిస్తూ "లోపంఎక్కడుంది? బుద్ధుని చేతనత్వం కృష్ణమూర్తిలో ఎందుకు ప్రవేశించలేదు?" అడిగాడు. "కృష్ణమూర్తి ఆ చేతనత్వాన్ని తనలో దింపుకొనుటకు సంసిద్ధంగా లేదు. అట్లు కాక కృష్ణమూర్తి ముందుగనే సంసిద్ధంగా ఉండి ఉన్నచో అనిబిసెంట్ చేసిన ప్రయోగం ఫలించి ఉండేది" అంటూ బదులిచ్చాడు శ్రీరామ్. కొంత తడవు ఆగి తిరిగి శ్రీరామ్ మాట్లాడుతూ "ఈ అవకాశం పూర్తిగా పోయింది అని చెప్పజాలం. ఇంకా అవకాశముంది. బుద్ధుని చేతనత్వం మరొకరిని మాధ్యమంగా చేసికొని రావచ్చు" అన్నాడు. ఆ సంఘటన ఎప్పుడు చోటు చేసుకుంటుంది. మనం దానికై సాక్ష్యంగా నిలువగలమా? అని అడిగాడు. స్వామీజీ బదులిస్తూ "ఒక అవకాశం జారిపోయినప్పుడు, మరొకటి త్వరితగతిని చోటుచేసుకుంటుంది. యథార్థంగా ఇది సరియైన సమయం కాని ఎవరిని మాధ్యమంగా ఆ తథాగతుడు ఎన్నుకుంటాడో చెప్పజాలను, కాని సమీప భవిష్యత్తులో అది జరుగనున్నది. దీనికి ఋజువు సాక్ష్యాలు అక్కరలేదు. ప్రపంచం అప్రయత్నంగానే దీనిని గుర్తిస్తుంది"

## థియోసాఫికల్ సొసైటీ సమావేశాలు

వారాంతపు స్వాధ్యాయ తరగతులు, ధ్యానం థియోసాఫికల్ సొసైటీలో జరుగుతున్నాయి. ఆదివారాలు కూడా సాధకులు జట్సీజీ ఇంటివద్ద చేరి ఆధ్యాత్మిక విషయాలపై చర్చిస్తూ ఉంటారు. ఒక్కొక్కరు ఒక్కో విషయాన్ని చదివి దానిని ఇతరులతో చర్చించి ఆ జ్ఞానాన్ని పంచుకొంటూ ఉంటారు. ఇవే తరగతులు శ్రీరామ్ ఇంటి వద్ద కూడా రెండుసార్లు జరిగాయి. సొసైటీ అన్నీ విషయాలు నచ్చాయి శ్రీరామ్‌కు, ఒక్కటి తప్ప. అది రాజకీయ స్థితిగతులపై చర్చించకపోవుట ఆయనకు నచ్చలేదు. దీనిని బాధ్యతల నుండి తప్పుకొనుట అన్నారు. శ్రీరామ్ ప్రయత్నించగా ఇతర సాధకులకు సహకరించలేదు. థియోసాఫికల్ సొసైటీని స్థాపించిన వ్యక్తి రాజకీయాల నుండి వచ్చారు. కాని సొసైటీ సభ్యులు ఉత్సాహం చూపకపోవుట ఆశ్చర్యంగా ఉంది అన్నారు.

"లక్షలాది మంది ప్రజలు దేశ స్వాతంత్రానికై పోరాడుచున్నారు. వారితో సహకరించుట, వారి భావాలలో పాలుపంచుకొనుట మన ధర్మము" అన్నారు శ్రీరామ్. ఆగ్రా విభాగం అధిపతి కూడా శ్రీరామ్ భావాలతో విభేధించాడు.

## శ్రీరామ్ వ్యతిరేకత

ఆగ్రా విభాగం అధిపతి సమాధానం శ్రీరామ్‌కు అచ్చెరువు గొల్పింది. లేచి నిలబడి ఇలా అన్నాడు. హిమాలయ ప్రాంతంలో రహస్య స్థావరాలలో ఉంటున్న ఋషులు మనకు అన్ని విధాలా సహాయం చేస్తున్నారు. అయినా మనం బలహీనంగా ఉన్నాం. మన నమ్మకం కూడా స్థిరంగా లేనట్లున్నది. "స్వాతంత్ర్యము లేనిదే ఆధ్యాత్మిక ప్రగతి కూడా ఉండదు. వీరితో విభేదించి శ్రీరామ్ సంస్థ నుండి బయటకు వచ్చేశాడు.

*– అనువాదం: ఎ. వేణుగోపాలరెడ్డి*

**అవకాశాలు వెతుక్కో వానిని అవకాశాలుగా మార్చుకో**

సూక్ష్మీకరణ సాధన - 9

# ప్రజ్ఞాయుగం ఎలా ఉంటుంది?

నేను భవిష్యత్తు యొక్క flash చూశాను. అది ఒక గొప్ప యుగంగా చూశాను. నా కల్పనలో రాబోయేయుగము ప్రజ్ఞా యుగము. ప్రజ్ఞ అనగా దూరదర్శి వివేకశీలత కలిగిన వ్యక్తుల సముదాయము. ఇప్పుడు కనిపిస్తున్న లోభమోహవశులై, కూడబెట్టుకొనుట, పరస్పర వేర్పాటు ప్రవృత్తులు, రాబోయే కాలంలో ఒక చేదు స్మృతి వలె మిగిలిపోతుంది. ప్రతి వ్యక్తి ఒక ఆదర్శ ప్రమాణమై (Unit) ప్రతి కుటుంబము అటువంటి వ్యక్తుల సముదాయమై, ఆదర్శసమాజానికి ఒక అవయవముగా రూపొందుతుంది. అందరి ఆలోచనలు ఉచ్చస్థాయిలో ఉంటాయి. ప్రతివొక్కరూ వ్యక్తిగత లాభం చూడకుండా సామూహిక హితము కొరకు ఆలోచిస్తారు.

ప్రజ్ఞాయుగంలో ప్రతి వ్యక్తి తనను తాను సమాజము యొక్క అవిచ్ఛిన్న అంగంగా గుర్తిస్తారు. స్వంతలాభము, హానిని గూర్చి ఆలోచించకుండా విశ్వహితముతోపాటు తన హితము కలసి ఉన్నదని తెలుసుకుంటాడు. అందరి మహత్వాకాంక్షలు, క్రియాకలాపాలు, సంకీర్ణ స్వార్థపరతమీద కాక లోకహితంపై కేంద్రీకృతమౌతాయి. రాబోయేరోజులలో అహంకారాన్ని పరబ్రహ్మములో లీనం చేసి ఆధ్యాత్మిక జీవనముక్తి లక్ష్యము సాధించబడుతుంది. తనగురించి తన కోర్కెల పూర్తిగురించి, కుటుంబముల ప్రగతి గురించి పట్టించుకునే అవసరము కానీ, కోరికగాని వుండదు. ఒక కుటుంబంలోని వ్యక్తు లందరూ ఎలా పంచుకుని జీవిస్తారో ఆవిధమైన ఆలోచనావిధానానికి మాన్యత (importance) ఇవ్వబడుతుంది.

ఋషులు, మునులు పర్ణకుటీరాలు వేసుకొని, తమ కుటుంబాలతో ఉండేవారు. కానీ సమాజం నుండి దూరం కాలేదు. ఆరోజులలో లోభ, మోహబంధాలనుండి యోగ సాధనల నుండి ముక్తి పొందేవారు. తపఃపురుషార్థమును సాధించేవారు. ఆ శక్తుల సువినియోగము సత్ప్రవృత్తుల సంవర్థనకొరకు జరిగేది. ఇప్పుడు అదే పని ఆలోచనలలో ఉత్కృష్టత, జీవనక్రమ నిర్ధారణ, వాతావరణ ప్రభావం వల్ల సుసంపన్నమౌతుంది. అందరూ అటువంటి జీవితమే జీవిస్తూ పరస్పరము సహకరించుకుంటారు.

ప్రజ్ఞాయుగ నాగరికులు పెద్దవాళ్ళ మవ్వాలి అనే మహత్వాకాంక్ష లేక మహామానవుల మవ్వాలని కోరుకుంటారు. గుణ, కర్మ స్వభావాలలో ఎవరు ఎంత శ్రేష్ఠతను సంపాదించారో అదే నిజమైన ప్రగతిగా గుర్తింపబడుతుంది. ఎవరు కూడా విలాస వైభవములలో స్పర్ధ ఉంచుకోరు. పోటీ ఎవరు ఎంత సజ్జనులయ్యారో, శ్రద్ధాస్పదులయ్యారో అనేదానిమీద ఉంటుంది. ఇతరులు అనుకరించాలనిపించే ఎన్ని కార్యాలు, పరంపరలు నిర్మించారో అది వైభవంగా గుర్తింపబడుతుంది. ఈనాడు సంపద, సాఫల్యం యొక్క చిహ్నంగా భావించబడుతున్నది. రాబోయే రోజులలో ఈ కొలమానం (మాపదండం) (Measuring scale) పూర్తిగా మారి మానవత్వ గౌరవగరిమ పెంచబడిన స్థాయి ఆధారంగా తీసుకొనబడుతుంది.

శరీర పోషణకు అవసరమయ్యే సాధనలతోపాటు ప్రజ్ఞాన యుగంలో మానవుడు 'సద్జ్ఞానం' యొక్క అవసరము కావాలి అనుకుంటాడు. ఆహార ఉపార్జనకొరకు, లౌకిక విషయాలు తెలియజేసే విద్య మాత్రమే తృప్తినివ్వదు. దృష్టికోణాన్ని సవరించుకొని, సద్గుణాలను పెంపొందించి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుని (Intense), ప్రమాణికతను పెంచే విధి విధానాలు (Ways & means) నేర్పబడతాయి. అందరి జీవితాలు పరస్పర సహయోగముతో నిండి ఉంటాయి. దీని కొరకు అవసరమయ్యే స్వాధ్యాయ, సత్సంగ, మననము యొక్క ఉత్తమ మార్గదర్శనము లభించే స్థానాలను వెతుక్కుంటారు. ఋషికల్ప-మహామానవుల సాన్నిధ్య, సద్భావ అనుదానాలు ఎలాగో సర్వోచ్చస్థానాలనలంకరిస్తాయి.

సంచిత కుసంస్కారాల శమనము, సమాధానము నిరోధము, నిరాకరణము కొరకు ప్రజ్ఞాయుగ ఆలోచనపరులు పూర్తిగా ప్రయత్నిస్తారు. సంయమనము పాటించి సంతులితముగా ఉంటారు. శౌర్యసాహసాల కేంద్రబిందువు, ఎవరి దృష్టి కోణము, స్వభావము, ఆచరణలో ఉత్కృష్టత పెంపొందించ గలిగారో, అన్నదానిమీద ఆధారపడి ఉంటుంది. జనకళ్యాణము,

**అవాంతరాల చూచి వ్యథ జెందక వానిలోని అవకాశాల వెతుక్కో**

సత్ప్రవృత్తి సంవర్ధనములో ఉపయోగపడే ప్రతిభ, పరాక్రమ వైభవాలు మాత్రమే కొనియాడబడతాయి. విచారశీలురు ఈ ఆధారంగానే ఆత్మనిర్మాణము చేసికొని, తమ పురుషార్థక్షేత్రమును స్వంత సుఖము, కుటుంబ అవసరాలకు మాత్రమే ప్రాముఖ్యతనివ్వక విశ్వ ఉద్యానవనమును, సమున్నతము, సుసంపన్నం చేయటానికి ప్రాముఖ్యత నిస్తారు. ధనవైభవాలకు గాక నియమనిష్ఠలకు ప్రాధాన్యత ఇవ్వడుతుంది. సంకీర్ణస్వార్థములో సంలగ్నమైన వ్యక్తుల ప్రతిభ నిందింప బడుతుంది. శ్రమశీలత దుర్భాగ్యము యొక్క చిహ్నముగా కాక ప్రతిభ, నైపుణ్యము సంపాదించుకొనే ఉపలబ్ధుల ఉపార్జనకు, భౌతిక వికాసానికీ చాలా అవసరమనే భావన ఏర్పడుతుంది. శ్రమకు సన్మానము ఇవ్వకపోవుట ఒక విధంగా దారిద్ర్యమునకు, వెనకబడిపోవుటకు ఆహ్వానమే. పనిలేకుండా కూర్చొనుటవలన ఇంకొక దుఃఖము దౌర్భాగ్యము కలసి ఉంటుంది. పనిలేని మస్తిష్కము, రాక్షసుని దుకాణము (empty mind is devils workshop) అన్నది అక్షరాలా సత్యము. పనిలేనివారి మస్తిష్కము దురాలోచనలకు, శరీరము దుర్వ్యసనములకు లొంగిపోతాయి. మెల్లమెల్లగా దుర్గుణాల సంఖ్య పెరుగుతుంది. కాలయాపనకొరకు అటువంటి మిత్రులనే ఎన్నుకుంటారు. లేక ఇతరులను తమ వలలో వేసుకుని, వారి భవిష్యత్తునుకూడ నాశనము చేస్తారు. ఈనాటితరము యింత బాధ్యతారహితంగా ఉండటానికి కారణము లక్ష్యరహితమైన మిత్రమండలి వుండటమే. తమ కాలాన్నే కాక తమ మిత్రుల కాలాన్ని ప్రతిభను నిరుపయోగపరచగలిగే వ్యక్తులే, స్నేహితులుగా భావించబడుతున్నారు. ఈ సమస్త అభిశాపము లక్ష్యరహితంగా ఊరికే కూర్చోవడం వల్ల వస్తుంది. లక్ష్యరహితంగా ఒక సెకండు కూడా గడవకూడదు అనే అద్భుత ఆలోచనాసరళి ఎంత తొందరగా ఒంటబట్టించుకుంటే అంత మంచిది.

ప్రజ్ఞాయుగంలో ఆలోచన, ఆచరణ, వ్యవహారం అన్నింటి లోను కాయకల్పంవంటి మార్పులు వస్తాయి. ఇదే యుగ పరివర్తన. దీనికి ఆధారము దూరదర్శి, వివేకశీలతను వినియో గించి ఔచిత్యపూర్ణ క్రియాకలాపాలు చేయుట. ఇన్నాళ్ళుగా ఏది సవ్యమని ఆలోచిస్తున్నారో ఏ జీవిత విధానము ఆచరణ యోగ్యమని అనుకుంటున్నారో అవన్నీ శీర్షాసనం వేస్తాయి. తర్కము, తథ్యము, ప్రమాణము, న్యాయము లోకహితము అనే గీటురాయి మీద పరీక్షించబడిన ఆచరణ ఉంటుంది. జరిగిపోయిన కాలమే మంచిదనే భావన పోగొట్టుకొని భవిష్య ప్రణాళికలకు అనుగుణ్యంగా మార్చుకోవాలి. వర్తమాన నిర్ధారణ లను చేసికొనేటప్పుడు నేటి అత్యంత ముఖ్యమైన అవసరాలకు మాత్రమే ప్రాముఖ్యతనిచ్చి ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క సంభావన లకే ప్రాముఖ్యత నివ్వాలి. సవ్యమైన నిర్ధారణను ముందుగనే ఏర్పరచుకున్న ఆలోచనల గ్రహముల (Pre-conceived notions) నుండి ముక్తిని పొందిన అంతఃకరణములే చేయగల్గు తాయి. రాబోయే రోజులలో వీరినే యుగశిల్పులుగా గౌరవించి వీరి నిర్ధారణే సమాజం ద్వారా శ్రద్ధాపూర్వకంగా శిరోధార్య మౌతుంది.

పవిత్రత-నిబద్ధతల ఉన్నత అభివృద్ధే మహత్త్వాకాంక్షలకు నిజమైన ఆధారము. నిజజీవితంలో గుణ, కర్మ, స్వభావాలను పెంపొందించుకుని లోకోపయోగకరమైన కార్యములందు తమ సామర్థ్యాలను నియోగించి ఇతరులకు అనుసరణీయమైన ఆదర్శాన్ని నెలకొల్పుటకు వ్యక్తియొక్క గొప్పదనం కొలమాన మవుతుంది. 'సాదాజీవనము-ఉన్నత ఆలోచనలు' అనే ప్రేరణకి కారణమౌతుంది. ఆదర్శవంతమైన ప్రగతి సాధించ టానికి ఎంత సాహసపరాక్రమము చూపించగలిగారో అది అంతా జీవన సాఫల్యానికి కొలబద్ద అవుతుంది. రాబోయే రోజులలో మనుజులు తమ చాతుర్యమూ, సంపద, సఫలతల యొక్క అనవసర ప్రదర్శన తేలికయైన భావనతో చూస్తారు. ఉన్నతమైన ప్రతిభయొక్క వికాసం, దాని సదుపయోగము ద్వారా సంతృప్తిని, సంతోషాన్ని పొందుతారు.

యుగపరివర్తన యొక్క ముఖ్యమైన ఆధారము ఈనాటి జనమానసము యొక్క అవాంఛనీయ ప్రవాహాన్ని ఆపివేసి, దానికి సవ్యమైన దిశలో గతిని ఏర్పరచడము. ఈ దిశలో మొట్టమొదటి దెబ్బ వ్యక్తిగతమైన లాభాల మీద, తద్వారా అనేకస్థాయిలలో వృద్ధిచెందే మహత్త్వాకాంక్షలమీద పడుతుంది. ఇతరులకంటే ఎక్కువ సుఖసామాగ్రిని ఏర్పరచుకొనుట, గొప్పదనాన్ని చూపించే వస్తువులను సంచయనము చేసికొనుట వ్యక్తియొక్క ఆలోచన, శీలము (Character)లలో అత్యంత నికృష్టతను తెలుపుతుంది. వాసన, తృష్ణ, అహం (I-ness) మీదే భ్రష్ట ఆలోచనలు, దుష్ట ఆచరణ జరుగుతాయి. వారి ఆలోచనలలో సంగ్రహము, ఉపభోగము ప్రదర్శించుటలాంటి

**నేటికి పనికి వచ్చే రేపటిని శాసించే రంగాలను ఎంచుకో - ఇదే వివేకవంతుల లక్షణం**

నికృష్టతలు చాలా ఎక్కువగా వుంటాయి. వ్యక్తిగతమైన గొప్పను చాటుకునే ప్రయత్నాలన్నీ చాలా నీచంగా చూడబడతాయి.

ప్రజ్ఞాయుగంలోని ప్రతి వ్యక్తి సామాజిక నీతి-మర్యాదలకు ప్రాముఖ్యమిస్తాడు. మానవ సహజమైన విలువలను, సమాజ వ్యవస్థను భంగపరచే ఏ పనీ చేయడు. శిష్టాచారము, సౌజన్యము, పరస్పర సహయోగము, త్రికరణశుద్ధి, నిశ్చలంగా వుండగల్గుట, అతని జీవితానికి గీటురాళ్ళుగా ఉంటాయి. అవినీతికి సహకరించకుండా ఉండటమేగాక, దానికి ప్రత్యక్ష, పరోక్ష సమర్ధన కూడా చేయబడదు. సమాజం యొక్క సువ్యవస్థకి మూఢ మాన్యతలు, అవాంఛనీయ పరిస్థితులు, హానికరమైన కురీతులను విరోధించాలి. ఇదేవిధంగా మోసము, అణచివేత, ఎక్కువగా పీడించుట లాంటి అనాచారాలకు సహాయనిరాకరణ, ప్రతిఘటన, సంఘర్షణ చేయాలి. అనీతికరమైన ఆచరణలను, అనుపయుక్త ప్రచలనలతో సమానంగా భావించి అహితకర మైనవిగా వాటిని ఎవరూ గుర్తించరు.

ప్రజ్ఞాయుగంలో శారీరక, మానసిక వ్యాధుల నుండి సహజంగానే ముక్తి లభిస్తుంది. వ్యక్తులు ప్రకృతి అనుశాసనం లోనే ఉండి, ఆహార విహారాలలో సంయమనము పాటించుట వలన మిగతా ప్రాణులలాగే అంతఃప్రేరణను, దాని శాసనమును పాటిస్తారుగనుక నీరసాలు, రోగాలు ఉండవు. అకాల మృత్యువు, సమయానికి ముందే ముసలితనము రావు. రోగాలన్నీ కూడా మానసిక విక్షోభము, భయము, కుటిలత, సంకీర్ణత, ద్వేషము, మోహము, అహంకారము లాంటి మనోవికారాల వలన కలుగుతాయి. వీటివల్లనే వ్యక్తులు మానసిక అసంతులన, ఉద్వేగాలు, ఉన్మాదాలు, పాక్షిక ఉన్మాదము (అర్ధవిక్షిప్తతల) (Partial Madness) లాంటి మానసికరోగాలు ఏర్పడి అంతర్ద్వంద్వాల సంకటాన్ని భరించాల్సివస్తుంది. ఇటువంటి వారినే భూతప్రేత బాధితులు అని అంటారు.

ప్రజ్ఞాయుగంలో అందరూ సంతోషపూర్ణమైన, నీతివంతమైన, ఉదార, సరళ, సౌమ్య జీవన పద్ధతిలో కలసిమెలసి పంచుకొని, నవ్వుతూ, నవ్విస్తూ జీవిస్తారు. అందువలన వారన్ని పరిస్థితుల లోను, ఆనందోల్లాసాలతో నిండివుంటారు. అందరి శరీరాలు రోగరహితంగా, శాంతిమయ మస్తిష్కాలతో వుంటాయి.

మానవుని రచన ఒక సామాజికజీవిగా రూపొందించ బడినది. అతనికి లభించినవన్నీ సమాజం యొక్క సహయోగము, అనుదానము వలననే. కావున సమాజాన్ని సమున్నతము, సుసంస్కృతము చేయటానికి ప్రయత్నించాలి. యోగదానము చేయాలి. ఈ పనిని కుటుంబమనే 'చిన్న సమాజం' నుండి ఆరంభించాలి. భార్యాపిల్లలే కుటుంబమని అనుకోనక్కర్లేదు. ఏ సముదాయంలో కలసిమెలసి జీవించే వీలువుంటుందో అదే కుటుంబము.

ఈ సముదాయాన్ని తన అవయవములుగానే గుర్తించి సమాజం యొక్క అతి చిన్నరూపంగా భావించి, ఉద్యానవనంలో తోటమాలివలె సేవారతుడై యుండాలి. కలసిమెలసి, పంచు కొని, నవ్వుతూ, నవ్విస్తూ జీవించడమే కుటుంబజీవనము. ప్రజ్ఞాయుగంలోని ప్రతివ్యక్తి శరీర నిర్వహణలోనేగాక, కుటుంబ జీవితంలో కూడా సంపూర్ణానందమును పొందుతూ కార్య రహితుడు అవుతాడు.

పృథ్వియొక్క ఉత్పాదకశక్తికంటే ఎన్నోరెట్లు ఎక్కువగా జన సంఖ్య పెరిగినది. సంతానము కల్గడం వలన తండ్రిమీద ఆర్థికమైన భారము, తల్లిమీద అనారోగ్యభారము, అకాల మృత్యు ఆక్రమణలు, పిల్లలకు దయనీయమైన భవిష్యత్తు ప్రస్తుతము ఉన్న కుటుంబ సభ్యులకు ఆదాయభాగంలో తగ్గుదల, రాష్ట్రీయ ప్రగతికి అవరోధము, విశ్వవ్యవస్థలో భయంకరమైన లోటు లాంటి అనేకమైనవి, సంతానము పెంచుకోవడమనే మూర్ఖత్వం వల్ల ఉత్పన్నమౌతాయి.

ఒకప్పుడు అధిక సంతతి సౌభాగ్యంగా భావించబడి ప్రోత్సహించబడేది. కానీ అదిప్పుడు, విపత్తును ప్రత్యక్షంగా ఆహ్వానించడమే అవుతుంది. ప్రజ్ఞాయుగం యొక్క ఆలోచనా పరుడు సంతానోత్పాదన నుండి తప్పించుకొని వాత్సల్యాను భూతిని పొందదలచినప్పుడు దత్తు తీసుకొనుటకు బదులు అనేక అసహాయ, అనాథ పిల్లలను పోషించి, సుయోగ్యులను చేసే బాధ్యత తీసికొంటాడు.

త్రివేణీ సంగమము లాగే సత్యం, శివం, సుందరం యొక్క సమగ్రసాధన వ్యక్తి, కుటుంబ, సమాజమనే త్రివిధ సంరచనల తోనే సంభవము. ఈ మూడింటి మధ్య పరస్పర సహయోగము, సన్నిహిత సంబంధములు ఉండటం చేతనే సుఖ, శాంతి, ప్రగతులకు మార్గమేర్పడుతుంది. ఈ తథ్యం పూర్తిగా తెలుసు కొనుటచేత ప్రజ్ఞాయుగ వ్యక్తి ఈనాటి వ్యక్తి వలె సంకీర్ణ స్వార్థపరతలో మునిగి ఉండడు. వ్యక్తిత్వంలో ప్రామాణికతను

**ఖాతాదారునితోపాటు, ఖాతాదారుడు కాని వానిపై కూడా దృష్టిసారించు**

పెంపొందించుకొని కుటుంబంలోనివారిని సుసంస్కార వంతులుగా, స్వావలంబులుగా తయారుచేయటానికి గంభీర ప్రయత్నాలు చేస్తాడు. సంపూర్ణతత్పరతతో లగ్నమై ఉంటాడు. కుటుంబ నిర్మాణ బాధ్యతవల్ల సంచాలకులు ఉదారంగా, దూరదర్శులుగా, సంయమశీలురుగా మారితే ఆ వాతావరణంలో పెరిగినవాళ్ళు నవరత్నాలుగా మారే అవకాశం లభిస్తుంది. వ్యక్తిత్వ నిర్మాణము, కుటుంబ నిర్మాణము పరస్పర పూరకాలుగా గుర్తించబడి ఉమ్మడి కుటుంబాల యొక్క వైజ్ఞానిక ఆచార వ్యవహారాలు వికసించబడుతాయి.

ప్రజ్ఞాయుగంలోని కుటుంబవ్యవస్థలోకి అడుగుపెట్టే ముందు ప్రతి వ్యక్తి తన సహయోగికి అవసరమైన సాధనములు సమ కూర్చగలమా? అని ఆలోచిస్తాడు. పిల్లలను సుసంస్కార వంతు లుగా స్వావలంబి నాగరికులుగా తీర్చిదిద్దగలిగే సామర్థ్యము ఉందో లేదో ముందే తెలుసుకుని అప్పుడుమాత్రమే గృహస్థ ఆశ్రమంలో ప్రవేశిస్తాడు. ఎంత కాలము, ఎంత ధనము అవసరమౌతుందో కూడా అంచనా వేసుకుంటాడు. సంతానోత్పత్తి ముందు అనేకసార్లు క్రొత్త బాధ్యతను వహించ టానికి తల్లి ఆరోగ్యం, తండ్రి ఉపార్జన, ఇంటి వాతావరణం అనువుగా అమరాయో లేదో ఆలోచిస్తాడు. సామర్థ్యానికి మించి ఒక్క అడుగుకూడ ముందుకు వెయ్యడు. సముచితమైన పోషించే శక్తి లేనప్పుడు, సంతానం తమ యొక్క, సంపూర్ణ రాష్ట్రము యొక్క భవిష్యత్తును అంధకారమయం చేస్తుందని, అది శాపంగా పరిణమిస్తుందని తెలుసుకొంటాడు.

వివాహాలు కాముకతను తృప్తిపరచుకోవటానికి, రూప సౌందర్యాలతో ఆడుకొనటానికి కాక-ఇరువురు స్నేహ, సహయోగ, సమానంగా ఇచ్చుకొని జీవిత అపూర్ణతను దూరం చేసుకోవటానికి, కలసిమెలసి చాలా ఉన్నత ప్రగతి సాధించే ఆదర్శం కోసం ప్రేరితమై జరుగుతాయి.

ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, అధికారాన్ని చూపించ కుండా, సహిష్ణుతతో, కలసిమెలసి నిర్ణయాలు తీసుకుంటారు. మత భేదాలు తీవ్రరూపం దాల్చవు. వాటిని పెద్దగా భూతద్దంతో చూడరు. ఔదార్యంతో విభిన్న ప్రకృతులను అర్థము చేసుకుంటారు. ఈరోజులలో స్త్రీని దాసీగా మాత్రమే చూస్తున్నారు. ఇదిపోయి వారికి సమాన అధికారాలు లభించి, సహయోగినిగా సమ్మాన పూరితమైన స్థానము లభిస్తుంది. శృంగార సామగ్రి స్త్రీయొక్క ఆంతరిక హీనతగా (Inferiority-complex) భావించబడు తుంది. దానిని అనుపయుక్తమని తీర్మానిస్తారు.

ప్రజ్ఞాయుగంలో ప్రతిగృహం, భూమిమీద స్వర్గం వలె స్నేహ, సద్భావ, ఉత్సాహ, ఉల్లాసాలతో నిండి ఉంటుంది. ప్రతి కుటుంబసభ్యుడు, శ్రమశీలత, సువ్యవస్థత (organised) ఉదారసహకారం, సుసంస్కారపూరితమైన సజ్జనత్వము అనే పంచశీలము సుఖశాంతులకు ఆధారములని పరిపూర్ణంగా విశ్వసిస్తాడు. ఒక సంయుక్త సంస్థగా అభివృద్ధి చెందించుటకు తమవంతు పాత్రను నిర్వహిస్తారుతప్ప దొరకినది దొరికినట్లు తీసుకుపోదాం అని అనుకోరు. అందరు కలసి కుటుంబంలో సద్వ్యవస్థ సద్భావనల వాతావరణం నిర్మించి, వర్తమానంలో ఎక్కువ ప్రసన్నతను పొందుతారు. కుటుంబంలో నున్నవారికి ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క సంభావనలు స్పష్టంగా దృగ్గోచరమవు తాయి. ఇలాంటి సుసంస్కృత కుటుంబాలే నవరత్నాల గనిగా యుండి, సంచాలకులను ధన్యులను గావిస్తాయి.

కుటుంబసభ్యులయొక్క శారీరక అవసరాలకు తగిన అర్థవ్యవస్థ, సుఖసాధనములకు కావల్సిన వసతి, ప్రగతి, రక్షణలకు సదుపాయాలు ప్రజ్ఞాయుగంలో కూడా వుంటాయి. కానీ వాటన్నింటితోపాటు అధికార వ్యామోహం తగ్గించుకొని కర్తవ్యపాలన మీద ఎక్కువ దృష్టి వుంచుకుంటారు. దానికి తగిన ప్రయత్నాలు లేకపోతే సిగ్గుపడతారు. కుటుంబాలు సుసంస్కార ప్రశిక్షణాలయాలుగా రూపొందుతాయి. వానినుండి అనేక నవరవత్నాలు ఆవిర్భవిస్తాయి. ఉదాత్తభావనలు చక్కని ఆత్మీయభావము, మంచి సద్వ్యవహారము, చక్కని సహయోగాలు మాత్రమే కుటుంబ వ్యవస్థయొక్క సార్థకతకు, ప్రగతికి గీటు రాళ్ళవుతాయి.

అభిభావకులు సంతానమువల్ల వంశము కొనసాగించ బడుతుందనీ, పిండదానము లభిస్తుందనీ, సేవాసహాయములు లభిస్తాయనే కోర్కెలు పెట్టుకోవద్దు. అభిభావకులు కూడపెట్టిన సంపదతో జల్సా చేద్దామనే ఆలోచన వారి సంతానము పెట్టు కోవద్దు. ఇరువురి మధ్య విశుద్ధ స్నేహ సద్భావనల బంధమే ఉండాలి. పరస్పరం కర్తవ్యనిర్వహణ చేస్తూ తమ శ్రద్ధను, మంచితనాన్ని పెంచుకొనే అభ్యాసము చేయాలి. పిల్లలలో స్త్రీ-పురుష భేదము ఉండకూడదు. ఆడపిల్లకి, మగపిల్లవానికి సమానమైన స్నేహ సమ్మానాలు ఇవ్వబడతాయి. స్వావలంబియై

**వర్తమానంలో ఉంటూ భవిష్యత్తును అంచనా వేయి**

క్రొత్త గృహము యొక్క అనేకానేక బాధ్యతలను సహించగల్గిన సామర్థ్యము వచ్చినపుడే వివాహం తలపెట్టబడుతుంది. సంతానానికి డబ్బుమీద వ్యామోహమును పెంపొందించకండి. అలసత్వము, విలాసప్రియత, అహంకారి అయ్యేటటువంటి పరిస్థితుల్ని తీసికొని రాకండి. సంతానమును సుసంస్కార వంతుల్ని చేయుటయే గురుతరబాధ్యతగా గుర్తించాలి.

కొన్ని పరిస్థితులలో తప్ప ప్రతి పనిని నియమిత కాలంలోనే పూర్తిచేయుట, వస్తువులను యథాస్థానంలో సురక్షితంగా అలంకరించి ఉంచుట, ఫ్యాషన్లను చిన్నచూపుచూచి వానినుండి దూరంగా ఉండుట, సాదాస్వచ్ఛతతో సురుచిని జోడించుట, బడ్జట్ వేసికొని ఆదాయం కంటే తక్కువ ఖర్చుపెట్టుట, ఎంతో కొంత దాచుకొనుట, ఒకరికొకరు పరస్పర సానుభూతి, సహయోగములు పెంపొందించుకొనుట, నమ్రతతో కూడిన వ్యవహారము చేయుట, చరణస్పర్శములు, అభివాదముల యొక్క పరిపాలన, శిష్టాచార అనుశాసన నిర్వహణ, స్వచ్ఛంగా, అందంగా ఉంచుటకు కలిసిమెలిసి ప్రయత్నించుట, పాడైపోయిన వాటిని ఉపయోగించుట అనే కౌశలాన్ని నేర్చుకొనుట, ఇంటిలో ఎక్కడ ఏమాత్రము స్థలమున్నా పుష్పములతో, ఆకుకూరలు, కాయగూరలు లాంటివి పెంచుటవలన ఇంట్లో స్వర్గీయ వాతావరణము నిర్మించవచ్చు. రాత్రిళ్ళు కథా ప్రవచనము–ప్రొద్దున, సాయంత్రము పూజ, ఆరతులు, సహగాన కీర్తనము లాంటి ధర్మకృత్యాలతో కుటుంబాలలో ఆస్థికత్వాన్ని పెంచే వీలు కలుగుతుంది.

ఒక క్రొత్త గృహ–పరిశ్రమ–"Larger Family" సుసంతులిత కుటుంబంవలె వికసింపజేయాలి. ఈనాటి సంయుక్త కుటుంబాలు (joint families) అను శాసనహీనత, ఆచార సంహిత (code of conduct) లేకపోవుట వలన విభిన్న స్వార్థాల రణక్షేత్రంగా ఉంటుంది. వారసత్వపుహక్కు పనిచేయ కుండా ఉండటమే పెద్దరికము అనుకొనుటవల్ల జీవితాలు అశాస్త్రీయ (Non -scientific) మై, దుర్దశపాలవుతున్నాయి. ఈనాటి సంయుక్త పరిణామాలు ఎక్కువరోజులు మనలేవు. విదేశాలలోలాగే త్వరలోనే సమాప్తమౌతాయి. వీటికి ప్రత్యామ్నాయంగా ఒక శాస్త్రీయ, వైజ్ఞానిక, వ్యావహారికమైన "Larger Family" సహకారసంస్థ co-operative basis వలె వికసితమవవచ్చు. ఆ పేటలోని అన్ని కార్యక్రమాలు, అందరు కలసిమెలసి ఒకేచోట చేసుకొనవచ్చు. ఆహారం తయారుచేయుట, బట్టలుతుకుట, పిల్లలను ఆడించుట, Co-operative Stores, Tution, School, Entertainment మొదలగు నిత్యదైనిక అవసరాలు ఎవరికివారు వేరుగా చూసుకొనే బదులు అందరు కలసి శ్రమ మరియు కాలము విభజన చేసుకొనగలిగితే, కాల, శ్రమ, ధన, స్థలములు ఎంతో మిగులుటయేకాక అనేక అద్భుత లక్ష్యాలను ఏర్పరచుకొని సాధించవచ్చు. ఈ విధానంలో వ్యక్తిగత సుఖ–స్వాతంత్ర్యాలు ఉండటమేకాక, కుటుంబ వ్యవస్థ పరస్పర సహకారం వలన లాభాలు కూడా పొందగలదు.

నేను పైన వ్రాసిన పంక్తులలో వ్యక్తి, కుటుంబ, సమాజం యొక్క ఆదర్శ సంరచన, ఒక యుటోపియా (Eutopua)గా, ఒక కల్పన అని అనుకోవద్దు. ఒక ద్రష్టయొక్క రాబోయే దశాబ్దాలలో సాకారమైతీరే ఒక భవిష్యవాణిగా తెలుసుకోండి. ఇది ఎవరు చేస్తారు? ఈ ప్రశ్న అంత ముఖ్యం కాదు. ఉచ్చస్థరీయ భావనలు, బీజరూపంగా వున్న ప్రతి వ్యక్తి పరోక్ష జగత్తు సహకారముతో ప్రజ్ఞాయుగ అవతరణ కొరకు తమవంతు పురుషార్థము చేసి తీరుతాడు. ఈనాడు ఆవరించి ఉన్న కషాయకల్మషాలు, లోభ–మోహ బంధనాలు వారు త్వరలోనే త్రెంచేసుకుంటారు. ఇటువంటి తరం జన్మించినది, వికసింప బడుతున్నది. నా సూక్ష్మీకరణ సాధన దానికి కావల్సిన పోషణ ఇవ్వటానికి వినియోగింపబడుతుంది.

### విజయానికి మూలం - సంఖ్యకాదు - సమర్థత

*కౌరవపాండవ యుద్ధం నిశ్చయమైంది. వందమంది కౌరవులతో కూడిన సైన్యాన్ని ఐదుగురు పాండవులతో కూడిన సైన్యం ఎదుర్కొనబోవుచున్నది. దీనిని గమనించిన ఉద్దాలక మహర్షి శ్రీకృష్ణుని ప్రశ్నిస్తూ "వందమంది కౌరవులను ఐదుగురు పాండవులెలా గెలుస్తారు? ఈ యుద్ధం పాండవ వినాశనానికేనా?" అన్నాడు. కృష్ణుడు జవాబిస్తూ "మహామునీ! ఇక్కడ చూడవలసింది సంఖ్యా బలం కాదు, సామర్థ్యం. సూర్యుడు ఒక్కడు ఇచ్చెడి కాంతితో వందలాది నక్షత్రాలు పోటీపడజాలకున్నాయి." దీనిని విన్న మహాముని మౌనం వహించాడు.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

**బాధ్యత తెలియనివారికి పనులు అప్పగించకు-బంధాలకు విలువనివ్వనివారితో బంధుత్వం కలుపుకోకు**

## పరమపూజ్య గురుదేవుల అమృత వచనాలు - 12

# వ్యక్తిత్వ నిర్మాణం, పరివార్ నిర్మాణం మరియు సమాజ నిర్మాణం

మీ జీవనంతో మరో నూతన పనిని జోడించండి. ఏమి పనిని చేపట్టెదరు? వ్యక్తి నిర్మాణము, పరివార్ నిర్మాణము మరియు సమాజ నిర్మాణము. ఒక పని నీదే – అదే వ్యక్తి నిర్మాణము. నిన్ను నీవు చక్కదిద్దుకొనుట అనెడి ప్రతిజ్ఞను తీసికొని వెళ్ళండి. మొదట మేము మీ స్వభావాన్ని మార్చుతాం, మేము మీ ఆలోచనల మార్చుతాం, మేము మీ ఆచరణను మార్చుతాం! రెండవది పరివర్తన ఏదైతే ఉన్నదో దానిని మీరు ఇచ్చటి నుండి తీసికొని వెళ్ళాలి. మీ యొక్క పరివారానికి సంబంధించిన గౌరవమర్యాదలు వేనిపై ఆధారపడి ఉన్నాయో వానిని తీర్చిదిద్దెదము. పరివార్ యొక్క వ్యక్తులను మార్చక, వారిలోని పురాతన అలవాట్లను విసర్జించేలా చేస్తాం. తదుపరి నూతన అలవాట్లను వారు పాటించేలా వానిని మార్చుతాం. వారి నడవడిని మార్చేస్తాం! నివాసాన్ని మార్చుతాం! వారి శిక్షణను మార్చుతాం. వారి స్వరూపాన్ని మార్చుటకు వీలుపడదు. ఏలనన మీరంతా ఆ కుటుంబంలోనివారే. వీనిని మీరు తేలికగా మార్చుకొనగలరు.

సమాజం పట్ల మీకు కొంత బాధ్యత ఉంది. వారసత్వం కూడా ఉంది. వీని నుండి మీరు తప్పించుకొనజాలరు. సమాజాన్ని మీరు ఉపేక్షిస్తూ ఉంటే, కొన్నాళ్ళకు సమాజం మిమ్మల్ని ఉపేక్షిస్తుంది. అప్పుడు సమాజం నుండి ఏ లబ్ధిని పొందజాలరు. ఇది ముమ్మాటికి యదార్థం. ఈ రీతిగా మీరు గౌరవాన్ని కూడా పొందజాలరు. సహకారాన్ని కూడా పొందజాలరు. మీరు ఇలాగే నిష్క్రియపరులై ఉపేక్షిస్తూ ఉంటే మీరు ఒక బందీగా మిగిలిపోతారు. ఒంటరిగా ఉంటే ఒక్కరే తింటూ, ఒక్కరే ఆనందాన్ని పొందుతూ ఉండాల్సి వస్తుంది! మీరు అన్నింటిని మరచిపోయి, సమాజం నుండి ఎట్టి సహాయ సహకారాలను పొందజాలరు.

గౌరవమర్యాదలు మరియు సహకారమే మనిషి జీవితానికి సంబంధించిన ఆకలిదప్పులు. ఒకవేళ వీనిని మీరు వెలకట్టి ఆ కర్తవ్యాలను, వారసత్వాలను కొనసాగించినచో మీకు గౌరవమర్యాదలు, సహకారాలు ఆనందాన్ని సంతృప్తి నివ్వజాలవు. దీనికి భిన్నంగా ఉన్నచో మీ ఆనందము, మీకు లభించెడి ప్రశంస మరియు మీ యొక్క ప్రగతి మూడు అనిర్వచనీయం, పనులు నెరవేరుతాయి. ఒకటి మిమ్ముల మీరు పవిత్రం చేసికొంటూ, రెండు మీ కుటుంబాన్ని నిర్మించుకుంటూ, మూడవది సమాజ ప్రగతికై ఉన్నత గుణాలు కలిగి ఉండుటకై కొంతలో కొంత కృషి చేయాలి.

పై మూడు పనులు ఒకవేళ మీరు చేసినచో మీకు అవగత మవుతుంది. ఏమనగా మీ ఆత్మయొక్క ఆకలిని తీర్చుటకై, మీ ఆధ్యాత్మిక జీవనాన్ని సమున్నతి గావించుటకై కొన్ని అడుగులు ముందుకు వేయుట జరిగిందని తెలుసుకోండి. ఇదియే సరియైనది. నీవు నీ శరీరంతోపాటుగా మా కొరకు కూడా జీవించండి. శరీరం మీకు ప్రీతిపాత్రమైన దేవత! ఇంద్రియాల సుఖింపజేయుట మీ యొక్క ఆకాంక్ష! వాసనలు మరియు కోరికలు నెరవేర్చుకొనుట మీకు అన్నింటికన్నా ప్రధానమైనవి. వీనికై మీ జీవనం ఖర్చు అయిపోతుంది. మరో విలువైన దానికై ఖర్చుచేయుటకు మీకు మిగలదు.

మీరు తేరిపారచూపండి. సాధారణ జీవితాన్ని ఉన్నత ఆలోచనల్ని పెంపొందించుకోండి. సరళంగా జీవిస్తూ పొదుపు మిత వ్యయాన్ని అలవర్చుకోండి. వీనికై మీ అంతట మీరుగా నియంత్రణ పాటిస్తే మీకు అనేక పనులు నెరవేరుతాయి. విశ్వసించండి. ఎంతో సమయం మిగులుతుంది. మీ మూడు కర్తవ్యాల పూరించుటకై తగిన రీతిలో ఆలోచించగలరు. శ్రమించగల్గెదరు. చెమటపడుతుంది. ధనం లభిస్తుంది. అట్లు కాక మీరు వ్యక్తిగత కోరికలను భూమ్యాకాశాలంత విశాలంగా ఎత్తుగా నిలిపినచో, ఇవి ఎప్పటికి నెరవేరవు. వీని పూర్తికే నీకున్న సమస్తంతోపాటు, అరుదుగానున్న వనరుల సైతం వెచ్చించవలసి ఉంటుంది. నీవు మోసగాడివిగా నిలవవలసి వస్తుంది. తక్కువ తూయవలసి వస్తుంది, ప్రమదాన్ని ఎదుర్కొన వలసి వస్తుంది. ఇతరుల మోసం చేయుటకు సిద్ధపడవలసి వస్తుంది, దోషాన్ని భరించవలసి ఉంటుంది. ఏది ఏమైనా నీవు చెడుకై మరో చెడు కర్మను చేయవలసి వస్తుంది.

**జీవితాన్ని తరింపజేసేది ఆరాధన, శాస్త్రాన్ని విశ్లేషించేది పరిశోధన**

శరీరం సంపూర్ణం కాదు. శరీర ఆకాంక్షలు కూడా సంపూర్ణం కావు. ఇంద్రియాలు కూడా సంపూర్ణం కావు. మనస్సు యొక్క లోభము మరియు తీవ్ర వాంఛ కూడా సంపూర్ణం కావు. ఆత్మ కూడా లోభి అని చెప్తుతారు. ఒకవేళ నీ ఆత్మ లోభంతో కూడినదైనచో నమ్మండి దానికి కూడా ఆకలిదప్పులు ఉంటాయి. ఆత్మకై వరాలు అపరిమితంగా మరియు అసంఖ్యాకంగా కోరుకుంటాం. దానికి ఆకలిదప్పులు ఉంటాయి. మొక్కల ద్వారా, వృక్షాల ద్వారా పచ్చదనం లభిస్తుంది. నీడ లభిస్తుంది. పూలు పండ్లు లభిస్తాయి. ప్రాణవాయువు లభిస్తుంది. ఇవి చాలా అవసరం కూడా. ఇంత అవసరమైన వానిని ఇచ్చే వృక్షాలను మీరు ఎలా మరుస్తారు. వీనికి ఎరువు, నీరు అవసరం లేదు. దీనిని రక్షించే అవసరం లేదు. నీవు వీనికి ఎట్టి రక్షణ, పాలన పోషణ చేయక మొక్కల నుండి వృక్షాల నుండి అన్నీ పొందుచున్నావు. అవి ఏమి ఆశించుట లేదు. ఇదే రీతిలో మీ జీవాత్మ అనెడి చెట్లు, వృక్షము ఉన్నది. మీ నుండి ఆహారాన్ని అడుగుచున్నది. భోజనం ఏమి అడుగు తుంది. వీనిని ఈ రీతిగా ఇమ్మని మీకు నేను విన్నవించుచున్నాను. వ్యక్తి నిర్మాణం, పరివార నిర్మాణం మరియు సమాజం నిర్మాణం కొరకై తగిన రీతిలో చర్యలు చేపట్టండి మీ ప్రయత్నాలను ఉచ్ఛస్థితిలో చేయండి. నేటి ప్రసంగం సమాప్తం.

### జీవించే కళను నేర్పే విశ్వవిద్యాలయం

ఇప్పుడు మేము శాంతికుంజ్‌ను పూర్తిగా విశ్వ విద్యాలయంగా మార్చివేశాం! నేడు మనిషి జీవించెడి విధానాన్ని ఎక్కడ నేర్చుకొనగల్గుచున్నాడు? జీవించుట కూడా ఒక కళే. మనుష్యులంతా తింటున్నారు, త్రాగుతున్నారు, నిద్రిస్తున్నారు తదుపరి మరణిస్తున్నారు? కాని జీవించే విధానం తెలియకున్నారు? జీవించుట అనేది ఒక గొప్ప సవాలుతో కూడిన పని. దీనిని సంజీవిని విద్యా అని పిలుస్తారు. జీవితాన్ని జీవించే కళ అంటారు. ఈ విశ్వవిద్యాలయంలో శాంతికుంజ్‌లో జీవించేకళను నేర్పుతాం. ఇది నేర్చుకొని నేడు వెళ్ళిపోతారు. మీరు మీ నౌకలో మీతోపాటు వందల మందిని కూర్చోపెట్టుకొని వారిని తీరానికి చేర్చాలి. జీవిత అంతిమ సమయంలో నా శక్తినంతా ప్రతిభనంతా ఈ విషయంపై పెట్టి శాంతికుంజ్‌ను ఒక విశ్వవిద్యాలయంగా తయారుచేస్తాం! ఒక గొప్ప ప్రతిభా శాలి జీవితాన్ని జీవించేలా స్వయంగా ఒక శిక్షణను రూపొందిం చాం. ఇది కేవలం వ్యక్తికే కాదు సమాజానికి శిక్షణ ఇచ్చేలా రూపొందించాం.

– *అనువాదం: ఎ. వేణుగోపాలరెడ్డి*

---

### కృతజ్ఞతాభావం

*ప్రయాగలో ద్వివేదిగారి సభ జరుగబోతోంది. అంతా హడావుడిగా ఉంది. ఆ సభకు సర్ గంగానాథ్‌ఝా గారు కూడ వచ్చారు. వారే ఆ సభకు అధ్యక్షులు. ఇంతలో ద్వివేదీ గారు వేదిక మీదకు వచ్చారు. వెంటనే గంగానాథ్ గారు వంగి ద్వివేదీగారికి నమస్కరించబోయారు. సరిగ్గా అదే సమయంలో ద్వివేదీగారు కూడా గంగానాథ్‌గారికి నమస్కరించటానికి వంగారు.*

*ద్వివేది: మీరు నాకు సంస్కృతం వ్రాయటం నేర్పించారు. మీరు నా గురువులు నేనే మీకు నమస్కరించాలి.*

*గంగాధర్: మీరు నాకు హిందీ వ్రాయటం నేర్పించారు. మీరే నాకు గురువులు. నేనే మీకు నమస్కరించాలి.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

### పూజ్య గురుదేవులతో 24 సార్లు గాయత్రీ మంత్ర ఉచ్ఛారణ 24000తో సమానం

*పరమపూజ్య గురుదేవులు స్వయంగా ఇలా అన్నారు. “మాతోపాటు గాయత్రీ మంత్ర ఉచ్ఛారణ చేస్తే గాయత్రీ మంత్రం సవ్యంగా ఉచ్ఛరించగలుగుతారు. మాకు చాలా వాణులు ఉన్నాయి. మీకు ఒక్క వాణే ఉన్నది – 'వైఖరి'. మా దగ్గర వైఖరితోపాటు మధ్యమ, పర, పశ్యంతి వాణులు కూడా ఉన్నవి. ఈ నాలుగు వాణులను కలిపి మేము మంత్రం ఉచ్ఛరిస్తాము. మేము 24 సార్లు గాయత్రీ మంత్రం ఉచ్ఛరిస్తాము. మాతోపాటు మీరు గొంతు కలపండి. ఇలా చేయడం వలన 24 సార్లు చేసిన గాయత్రీ మంత్రోచ్ఛారణ 24000 గాయత్రీ మంత్రోచ్ఛరణలతో సమానవుతుంది. ఆ ఫలితం మీకు దక్కుతుంది.*

*అనువాదం : ముక్కామల రత్నాకర్*

**అతిదారిద్ర్యంలో కూడా తాను ఆనందిస్తూ, ఆనందిపజేస్తూ ఉండేవాడే నిజమైన కళాకారుడు**

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకం

# దేశ ఆరాధనకు చెందిన నాలుగు ధారలు



భారతీయులమైన మనమందరం ఈ భారతదేశమును ఆరాధించాలి. 15 ఆగస్టు 1947 వ సంవత్సరములో దేశం స్వాతంత్ర్యమును పొంది గౌరవాన్వితమైనది అన్న సత్యమును ఎవ్వరూ విస్మరించ లేరు. 1857లో సిపాయిల తిరుగుబాటు ఈ రోజుననే విజయవంతమైనది. ఈనాడే అసంఖ్యాక మహావీరుల త్యాగము, బలిదానము మరియు తపస్సు యొక్క ఫలితము ఫలించినది. ఆనాడు మొదలుకొని నేటివరకు ప్రతి సంవత్సరము స్వాతంత్ర్య దినమును జరుపుకునే రివాజు పాటించబడుతూనే ఉన్నది. కొన్ని ప్రసంగములు, కొన్ని పాటలు, మనోల్లాసమును కలిగించే రీతిలో కంటికింపైన కొన్ని కార్యక్రమములు... ఆ పిమ్మట పురాతనమైన ఎఱ్ఱకోట నుండి దేశ ప్రజలనుద్దేశిస్తూ ప్రధానమంత్రి ప్రసంగించటము.. ఇవన్నీ ఒక పరంపరగా జరుపబడతాయి. ఇంత జరిగిన పిమ్మట మిగిలినదేదైనా ఉన్నదీ అంటే అది రాబోయే స్వాతంత్ర్య దినం యొక్క ఏర్పాట్లు మాత్రమే!

పరంపరలు తమ ఉనికిని గట్టిగానే చాటుతుంటాయి. ఐతే వివేకము ఎందుకు మౌనం వహిస్తున్నదో తెలియదు. పాటలలో తీవ్రతయైతే ధ్వనిస్తున్నది. కానీ వాటిలో భావనల పట్ల వ్యాకులత కొరవడుతున్నది. చూడటానికి అంతా బాగానే ఉన్నట్లుగా అనిపిస్తున్నది. ఐతే దేశ ఆరాధన పట్ల శ్రద్ధ కనిపించటము లేదు. దీనితో భావనల పొంగు చల్లారి పోతున్నది. అనీతి-అనాచారము మరియు ఆపదలను నిలువరించగలిగే బలం క్షీణిస్తున్నట్లు కన్పడుతున్నది. ఉపద్రవాలను కలిగించే దుర్జనుల కోటగోడలను కూల్చివేసిన అలనాటి మహావీరుల సాహసము ఎక్కడా కానరావటము లేదు. ఏకాకిగానే రావణుని లంకలో కాలుమోపి, దానిని అగ్నికి ఆహుతి గావించగల్గే సాహసమును గుండెల్లో నింపుకున్న హనుమంతుడు ఈనాడు ఎక్కడ ఉన్నాడో తెలియటం లేదు. సదాలోచనలు, సద్జ్ఞానముల ధారను తీవ్రం నుండి తీవ్రతరం గావించగల్గే వాల్మీకి, వ్యాసుల యొక్క ప్రచండ పురుషార్థము ఈనాడు మందగించి పోయినది. కొందరు సంపన్నులు సమృద్ధి అనే ప్రవాహం మీద ఇటూ-అటూ తమ ఇష్టానుసారము ఆనకట్టలు కట్టారు. ఈనాడు శ్రమశీలత ఓటమిపాలై ఉదాసీనముగా పడియున్నది. ఈ దశలో దేశము తనను మోసగించనటువంటి, వంచించనటువంటి ఒక క్రొత్త అవతారపురుషుని రాకకోసము నిస్తేజమైన కన్నులతో ఎదురు చూస్తున్నది.

గడచిన యుగములో యావద్దేశములో క్రాంతిని తీసుకొచ్చి ఒకానొకనాడు భారతదేశమును 'మహాభారతము'గా మలచాలనే కలను తన కళ్ళలో నింపుకున్న శ్రీకృష్ణుడు దేశహితమే ఊపిరిగా జీవించే 'పురోహితుడై' నిలిచాడు! జగద్గురువైన శ్రీకృష్ణుడు దేశ ఆరాధన గావించగలిగే సంపూర్ణ ప్రణాళికను రచించటమే కాకుండా; జాతి ప్రజల జీవనశైలిలో అది అమలయ్యేటట్లుగా క్రియాన్వితము చేశాడు. గోకులం నుండి గ్రామ స్వరాజ్యోద్యమమును ఆరంభించుట, కంసుని అనాచారములను, దుర్యోధనుని దురాచారములను శమింప జేయడం వంటివి శ్రీకృష్ణుని యొక్క ఈ వ్యాపకమైన ప్రణాళికలోని భాగములే! శ్రీకృష్ణుడు బోధించినర భగవద్గీత కేవలము దార్శనికతకు, ఆధ్యాత్మికతకు మాత్రమే కాకుండా; సమాజములోని జనమానస సంస్కరణకు-సాంస్కృతిక పరిణ తికి మరియు యావద్దేశములో క్రాంతిని తీసుకు రావటానికి దస్తావేజు వంటిది. భగవద్గీతలో దేశ ఆరాధనకు సంబంధించిన

**ఆశకు అంతం లేదు - పరిశోధనకు పరిమితం లేదు**

అనేక సూత్రములు మరియు బీజములు దాగియున్నవి.

తనదైన క్రొత్త ఆలోచనాశైలి మరియు మౌలిక దేశీయ దృష్టికోణములో శ్రీకృష్ణుడు సంపూర్ణ దేశవికాస ప్రక్రియ యొక్క నాలుగు ధారలను ప్రతిపాదించినాడు. ఈ నాలుగింటిలో ఏ ఒక్కదానిని ఉపేక్షించినా దేశ ప్రజల జీవితము అవిటిదై పోతుంది అని హెచ్చరించినాడు. అంతేకాదు శ్రీకృష్ణుడు దేశ ప్రజలను కూడా నాలుగు రీతుల విభజించినాడు. ప్రాంతీయత లేదా జాతి-వంశముల ఆధారముగాకాక; ముమ్మాటికీ దేశ ప్రగతి మరియు వికాసముల ఆధారాముగా (కొరకు) ప్రజలను విభజించినాడు. ఆయన చెప్పిన **'చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణ కర్మ విభాగశః'** (4/13) అన్న గీతాసూత్రం దేశ ఆరాధన కొరకు ఈనాడు కూడా చదువదగినదియే కాక, ఆలోచించ తగినది, మననము చేసి ఆచరణలో పెట్టతగినది.

దేశ ఆరాధనకు చెందిన మొదటి ధార సద్జ్ఞానము మరియు పరిశోధన! సదాలోచనాశైలి-సద్జ్ఞానము- పరిశోధనలు - ప్రయోగములు తొలిధారకు చెందుతాయి. కవులు- సాహితీ వేత్తలు-కళాకారులు- దార్శనికులు-ధీశాలురు-మనీషులు-శాస్త్రవేత్తలు మున్నగువారంతా ఈ వర్గం క్రిందకే వస్తారు. ఈ వర్గమున సుసంస్కారవంతమైన మనోభూమి గలవారిలో దేశ భవిష్యత్తు అంకురిస్తుంది. వీరు ఓటమిపాలైనా, అలసిపోయినా లేదా తమ కర్తవ్యము నుండి విముఖులైనా దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఏ ఒక్క చిగురుటాకూ చిగురించదు. ఏ పుష్పమూ వికసించదు. ఏ పువ్వూ నవ్వులు చిందించదు. కేవలము ఆలోచనలను అంకురింపజేయటం మాత్రమే కాదు; వాటిని వ్యాపింపజేయవల్సిన గురుతరబాధ్యత కూడా వీరి భుజ స్కంధాలపైనున్నది. ఏ వర్ణమైనా కానీ, ఏ ప్రాంతమైనా కానీ జ్ఞానము మీద అందరికీ సమానమైన హక్కు ఉన్నది. జ్ఞానము ఉద్భవించటమే కాదు, వికసించాలి, వ్యాప్తిచెందాలి. ఈ బాధ్యతంతా వీరిదే. భవనమైనా లేక పూరిగుడిసైనా జ్ఞాన కాంతులు అంతటా ప్రసరింపబడాలి.

జ్ఞానమునకు చెందిన ఈ ధారలో కూడా రెండు అంశము లున్నవి. 1) పరిశోధన-ప్రయోగము 2) శిక్షణ-ప్రసారము. ఒకటి లేకుండా రెండవది అర్థరహితమే అవుతుంది. దేశ ప్రజల జీవన విధానములో ఇవి జ్ఞానతంతువుల వలె పని చేస్తాయి. ఈ నాడీమండలము ద్వారానే దేశచేతనత్వం ప్రవహిస్తుంది. కనుక ఇది ఆగకుండా-బలహీనపడకుండా క్రియాశీలమై ఉండాలి. నాడీవ్యవస్థలో ఇసుమంతైనా అవరోధము ఏర్పడినచో అనగా మొదడు పనిచెయ్యటం ఆగిపోవటం వంటిది జరిగితే కనుక నాడీమండలము యొక్క పని స్తంభించిపోతుంది. కనుకనే జ్ఞానధార ఆగకుండా నిరంతరము ప్రవహించేట్టు చూడాలి.

## దేశ ఆరాధనకు చెందిన రెండవధార రక్షణవ్యవస్థ (ప్రతిరోధకశక్తి)

జ్ఞానధార తరువాత దేశ ఆరాధనకు చెందిన రెండవ ధార రక్షణ వ్యవస్థ! అనగా శత్రువులను నిలువరించగలిగే బలము. వ్యవస్థ-పరిపాలన-సైనిక బలము ఈ ధారకి అంతర్గతముగా ఉంటాయి. దేశ రక్షణవ్యవస్థ ఉండే రవ్వంత లోటైనా కూడా అది దేశమునకు ప్రమాదమును కొని తెస్తుంది. ఏ దేశం వద్దనైతే రక్షణవ్యవస్థ యొక్క సామర్థ్యం ఎంత ఎక్కువగా ఉంటుందో ఆ దేశం అంత శక్తివంతముగా, సమర్థవంతముగా ఉంటూ అంతటా గౌరవమును పొందుతుంది. భ్రష్టాచార కీటాణువులు, విషాణువులు దేశమును జబ్బున పడవేస్తాయి. బాధ్యత చేపట్టినవారు ఈ ధార మందగించకుండా, నిలిచి పోకుండా ఎల్లవేళలా సచేతనముగా ఉండేట్టు చూడాలి. ఇదే వారు చెయ్యవలసిన దేశ ఆరాధన!

## దేశ ఆరాధనకు చెందిన మూడవధార సమృద్ధికి చెందిన ప్రవాహము

దేశ ఆరాధనకు ఆలంబనగా నిలిచే మూడవ ధార సమృద్ధికి చెందిన ప్రవాహము. దేశ ప్రజల జీవనశైలిలో దీని స్థానము సిరలు-ధమనుల వంటిది. సంపద అను ధారయే యావద్దేశ మును పోషిస్తుంది. వ్యవసాయదారులు మరియు సాగుతో ముడిపడియున్న జనులందరి మీద సంపదను పెంచే గొప్ప బాధ్యత ఉంటుంది. భవ్యమైన భవంతులు మొదలుకొని పేదవాని గుడిసెకు వరకు జీవన పోషణకు కావలసిన నిత్యావసర సాధనములు ఒనగూడవల్సినదే. ఈ వ్యవసాయ రంగములో జరిగే మోసాలు, కుతంత్రాలు అనగా నకిలీ విత్తనాలు మరియు మందుల అమ్మకము, మధ్యవర్తుల పెత్తందారీతనము, అరాచకములు, అలాగే ఋణబాధలు, కరువు కాటకాలు, అతివృష్టి-అనావృష్టి మున్నగువన్నీ దేశమును ఎంతగానో

క్షణకాలం మెరిసే మెరుపుకన్న శాశ్వతంగా కాంతినిచ్చే చంద్రకాంతి మిన్న

బలహీనపరుస్తాయి. దేశము ఆర్థికమాంద్యమునకు లోనవుతుంది. దేశమునకు జవసత్వములనివ్వగలిగే స్థాయిలో ఆహారోత్పత్తి చేయలేనటువంటి దేశము వద్ద శత్రువును ఎదిరించ గలిగే శక్తి, సామర్థ్యము లోపిస్తాయి మరియు జ్ఞానకాంతులు మసకబారిపోతాయి.

### దేశ ఆరాధనకు చెందిన నాలుగవ ధార శ్రమశీలత

దేశ ఆరాధనకు ఎంతో మహత్త్వపూర్ణమైనదిగా నిలిచే నాలుగవ ధార శ్రమశీలతలో ఒదిగియున్నది. జనజీవనశైలిలో ఈ క్రియాశీలత అన్నిచోట్లా, అన్ని ప్రాంతములలో కనిపించి తీరాలి. క్రియాశీలత శూన్యత మృత్యువుతో సమానము. ఈ క్రియాశీలతే కనుక లేకున్నచో వ్యవసాయము మనుగడ సాగించలేదు, పరిపాలన కొనసాగదు, జ్ఞానము మరియు బలముల యొక్క సమస్త ధారలు నిలిచిపోతాయి. అందుచేత దీని స్థానము ఎంతో మహత్త్వపూర్ణమైనది అని చెప్పబడినది.

ఐతే ఇక్కడ మరో విషయమున్నది. దేశ ఆరాధనకు సంబంధించిన ఈ నాలుగు ధారలు ఒకదానితో మరొకటి జతకలిసినప్పుడే తమ వెలుగుజిలుగులను వెదజల్లగలవు. ఇందులో ఏదో ఒక్కధారో మాత్రమే ఉంటే అది అర్థహీనమే అని చెప్పబడుతుంది. ప్రయత్నము చేస్తున్నవారిని దేశద్రోహులు అనే చెప్పాలి. శరీరములోని అంగములనైతే ఒక్కొక్కసారి అవసరార్థము వేరుచేయాల్సి రావచ్చుగాక! అది వేరే విషయము. ఐతే దేశ ఆరాధానకు ఆలంబనగా నిలిచే పై నాలుగు ధారలను విడదీస్తే కనుక దేశము కుంటిదైపోతుంది. కాళ్ళు-చేతులు లేని (లేదా) అంగవిహీనమైన దేశము ఎన్నడూ గౌరవమును పొందజాలదు. దేశమును ఉన్నతస్థానములో నిలబెట్టుటకు మనలోని ప్రతి ఒక్కరమూ దేశ ఆరాధనలో తత్పరులమవ్వాలి. మనలోని మంచిచెడులను సమీక్షించుకుని ఈనాటినుండే ఈ పవిత్ర కార్యములోకి కాలిడి ముందుకు సాగాలి. అప్పుడే స్వాతంత్ర్యము అను పదమునకు నిజమైన అర్థము ఆవిష్కరించ బడగలదు.

---

### రోగాలను నివారించుటెట్లు

***ప్రకృతి నియమాలను ఉల్లంఘించి జీవించుటయే అన్ని రోగాలకు మూలం.*** *ఇవి భగవత్ప్రేరకాలు కావు. ప్రకృతి సిద్ధమైన ఆరోగ్యాన్ని స్వీకరించిన మనకు జీర్ణకోశ వ్యాధులు రావు. పండ్లు, కూరగాయలు, పాలు మున్నగువానిని ఎక్కువ మసాలతో నింపక తగినపాళ్లలో తీసుకొనిన అజీర్ణ వ్యాధులు రావు.* ***అట్లే నిర్ణీత సమయాలలో మాత్రమే తింటూ నీటికి మరియు వాయువుల ఉత్పత్తికి తగిన స్థలాన్ని జీర్ణాశయంలో ఉండేలా చూచుకొన్నచో జీర్ణకోశ వ్యాధులు దరిజేరవు.*** *అట్లుకాక ఆకలితో నిమిత్తం లేకుండా ఇచ్ఛవచ్చిన రీతిలో భుజించిన, అన్ని రకాలను భుజించినచో జీర్ణకోశ వ్యాధులు తప్పనిసరి, ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు రెండు 1. క్రమశిక్షణ లేని జీవితం 2. మితిమీరిన లైంగిక కార్యకలాపాలు. ఇవి జీర్ణమండలంపైన, మానసిక మండలంపై ప్రభావం చూపి దీర్ఘాయువును దెబ్బతీస్తాయి. అట్లే శారీరక అంగములపై ప్రభావం చూపిస్తాయి. తరచుగా ధనికులు, సంపన్నులు మానసిక ఒత్తిడులకు లోనై రక్తపోటు చక్కెర వ్యాధులకు లోనయ్యెదరు.*

*అంతర్గతంగా బలహీనపడిన శరీరం తరచు రోగాలబారిన పడుతుంది. తెల్లకణాలు రక్తములో బాగా తగ్గి రోగనిరోధక శక్తిని శరీరం కోల్పోతుంది. బాహ్యస్థితిగతులెంత పరిశుభ్రంగా ఉన్నా, అంతర్గతంగా బలహీనపడిన శరీరం, రోగాలబారిన పడ్డపుడు, సమాజం, మందులు వాటంతటవి ఆరోగ్యాన్ని ఇవ్వజాలవు. వైద్యులు రోగ వ్యాప్తిని మందులతో అరికట్టగలరు,* ***కాని మందులతో శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచజాలం. ఇది కేవలము శరీరము తనంత తానుగా అంతర్గతంగా పెంచుకోవాలి. శరీరానికి ఈ శక్తిని ప్రకృతి ప్రసాదించింది. కాని దీనిని మన దురలవాట్లతో దుర్వినియోగపరచాం. దుర్వినియోగపరచిన యంత్రాలవలె, దుర్వినియోగపరచిన శరీరంలోని మాంసం, ఎముకలతో చెడుతుంది, మూలపడుతుంది. ఈ నగ్న సత్యాన్ని తెలిసి నడిచుకొన్న ప్రతివాడు గొప్ప వైద్యుడే, తనకు తాను తెలిసికొని తదనుగుణంగా ప్రకృతి నియమానుసారంగా జీవించుటే శ్రేష్ఠమైన ఆరోగ్యానికి ప్రధానం.***

*- 'మన సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారం' పుస్తకం నుండి*

---

**హృదయంలేని శరీరం ఎంత ఒడ్డూపొడుగూ ఉన్నా ప్రయోజనం లేదు**

శ్రీకష్ణ జన్మాష్టమి ప్రత్యేకం

# కృష్ణం వందే జగద్గురుం



భాద్రపద మాసం, కృష్ణపక్షం అష్టమినాడు జన్మాష్టమి ఆనందోత్సవంగా జరుగుతుంది. ఎన్నో రకాలుగా విశిష్టమైనది, అతి విశిష్టమైనదీ ఈ ఉత్సవం. దీన్ని మహారాత్రి అంటారు. తంత్రం మరియు ఆధ్యాత్మిక ప్రయోగాలకు ఈ రాత్రి అత్యంత ప్రత్యేకమైనదిగా నమ్ముతారు. ఈ రాత్రి శ్రీకృష్ణ భగవానుని పూజతో పాటు ఎన్నో ఆధ్యాత్మిక కార్యాలు చేస్తారు. కాబట్టి జన్మాష్టమి అనేది అతి సామాన్యునితో మొదలుకుని మహా తాంత్రికులు, యోగులు, యతులకు కూడా చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. ఈ పర్వానికి సంబంధించిన దర్శనం, విశేషాలు శ్రీకృష్ణ భగవానుని కర్మ యోగంతో ముడిపడ్డాయి. ఈ ఉత్సవం యొక్క సాంస్కృతిక మరియు ధార్మిక స్వరూపం కూడా చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు.

ఈ మహారాత్రినందలి విశిష్ట గ్రహదశలో, కంసుని కారాగారంలో, దేవకీదేవి గర్భాన కృష్ణ భగవానుని అవతారం జరిగింది. ఆ పుట్టిన సమయంలోని ప్రత్యేకమైన పరిస్థితులు ఆయనది అవతారమని తెలియపరుస్తున్నాయి, అంతేకాదు జీవితాంతం పడ్డ సంఘర్షణకి విజయగాధను కూడా ఘోషిస్తున్నాయి. పుట్టిన వెంటనే అసురుల కుట్రలనుండి తప్పించుకోవడం, ముళ్ళపొదలతో నిండిన బాల్యం, ఇవన్నీ ఆయన అపూర్వ తేజస్సు, వీరత్వానికి ప్రతీకలు. కిశోరావస్థలోనే రాజ్యలోలుడైన కంసుడిని, మగధరాజు జరాసంధుడిని, మహాభిమాని శిశుపాలుడిని, దురాచారుడైన నరకాసురుడు మొదలైనవారితో తలపడి సంహరించవలసి వచ్చింది. ఈ విధంగా ధార్మిక మరియు సాంస్కృతిక నమూనాను స్థిరపరచడానికి కిశోరావస్థ గడిచిపోయింది.

ఉరకలు వేసే యౌవనంలో మధుర వంటి పెద్ద దేశాన్ని పాలించ వలసి వచ్చింది. జీవితంలో ఎన్నో కోణాలకు రూపునిచ్చి, మెరుగుపరిచి, అందరికీ ఆచరణయోగ్యంగా మలిచారు. శ్రీకృష్ణభగవానుని జీవితమంతా వైవిధ్యం, విశేషాలు, అద్భుత రహస్యాలతో నిండి ఉంటుంది. జీవితంలోని అనేక స్థాయిలను ఒకేసారి ఆయన జీవించేవారు, అధికార పూర్వకంగా జీవించేవారు. ఎంతటి విపత్కర పరిస్థితులలోనైనా ధైర్య సాహసాలను వీడలేదు, ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారు. ఆయన జీవితం యోగిక ఆధ్యాత్మికతకు పరాకాష్ట. ఈ వైరాగ్యమే ఆయన జీవితానికి అందం. ఆయన శోధించిన నిష్కామ కర్మయోగం ప్రపంచానికి అతివిలువైన సంపద. ఆయన కర్మయోగి, దాంతోపాటు కర్మ నుండి నివృత్తమైన ప్రఖర సన్యాసి కూడా.

కృష్ణ భగవానుడు పూర్ణ పురుషుడు. ఆయన అద్భుతమైన పూర్ణుడు, పారంగతుడు. ఆయన ఒకే సారి అర్జునుడి సఖుడిగా, సుదాముడి సహచరుడిగా, ఉద్ధవుడి ఆచార్యుడిగా, గోపికలకు స్వామిగా, తపస్విగా, సిద్ధుడిగా, సాధువుగా, వైరాగ్యుడిగా, అద్భుత పురుషుడిగా జీవించారు. మరే ఇతర అవతారం కూడా ఇన్ని జీవిత కోణాలను చూపలేదు, జీవించలేదు. ఒకే సారి పరస్పర విరోధమైన, విచిత్ర కార్యాలను చేయడంలో చాలా పేరు తెచ్చుకున్నారు. ఒక వైపు గోపికలతో మహారాసలీల సాగించి, మరో వైపు ఘోరమైన రాజకీయ కర్మలకు పూనుకోవడం ఆయన గొప్పతనం. అసంభవాన్ని సంభవం చేయడమైతే ఆయన సహజ స్వభావం. మహాభారతంలో మహాయుద్ధరంగం మధ్యలో అర్జునుడికి గీతోపదేశం చేయడం ఆయన వినూత్న స్వభావాన్ని కనబరుస్తుంది. యుద్ధభూమిలో సమగ్ర జ్ఞానాన్ని ఉపదేశించడం దుస్సాధ్యమైన పని. ఆయన వెలుగుతున్న జ్ఞాన కాగడా. తండ్రి వసుదేవుడికి, ఉద్ధవుడికీ ఈ విషయం తెలియచెప్పారు. రాజసూయ యజ్ఞంలో సాధువుల కాళ్ళు కడగడం, ద్వారకా

**సాధనతో చరిస్తుంది సంగీతం - ఆరాధనతో తరిస్తుంది జీవితం**

ధీశుడై ఉండి సుదాముడిని ఆదరించడం ఈ గొప్పతనాన్నే చూపుతుంది.

శ్రీకృష్ణుడు జ్ఞాన శిఖరాన్ని అధిరోహించినవారు. ప్రేమ అనే కోణానికి కొత్త నిర్వచనాన్నిచ్చి వ్యాపింపచేసారు. ఆయన మహారాసలీల అత్యుత్తమ ఆధ్యాత్మిక స్థితికి ప్రతీక. ప్రతి ఒక్క గోపికకూ పూర్ణ కృష్ణుడితో నృత్యం చేసిన అనుభూతిని కలిగించడం అసామాన్య సంఘటన. 'శతపథ బ్రాహ్మణం'లో ఇంద్రుడు వేయి అప్సరసలతో నృత్యం చేసినటువంటిది. ప్రత్యేక ఈశ్వరీయ ప్రయోజనం, నిషా వ్యామోహం, స్వార్థం, సంకీర్ణత వంటి వాటన్నిటి పరిమితులను ధైర్యంగా ఉల్లంఘించడానికి ప్రతీక ఈ మహారాసలీల. ఆధ్యాత్మిక జగత్తుకే శిఖర శిరోమణి శ్రీకృష్ణ భగవానుడు. ఆయన మహాచైతన్యాన్నే శ్రీ అరవిందుల వారు 'ఓవర్ మైండ్' అన్నారు. ఈ స్థాయికి చేరిన చైతన్యం ప్రపంచంలోని అన్ని బుద్ధి-సిద్ధులతో లీల చేస్తుంది. బాల్యం నుండి చివరి వరకు శ్రీకృష్ణుని జీవితం ప్రేరణలు, పాఠాలతో నిండి ఉంటుంది. ప్రతి ఒక్కరూ వారి వారి జిజ్ఞాసలకు సమాధానాన్ని పొందగలరు. ఆయన చెప్పిన గీత ఎప్పటికీ నిత్యనూతనమైనదే.

పవిత్రమైన జన్మాష్టమి మహోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుని వారి ప్రేరణను జీవితంలో అవలంబించుకోవాలి. ముందు కృష్ణుడిని, ఆయన సఖులను, గీతను ఆహ్వానించి, పూజ చేయాలి. తెల్లవారే స్నానాదులు పూర్తి చేసుకుని చేతిలో నీళ్ళు తీసుకుని, 'శ్రీకృష్ణ ప్రీత్యర్థం జన్మాష్టమి వ్రతం కరిష్యే' అన్న తరువాత పూలు, నీళ్ళు తీసుకుని, 'వాసుదేవం సముద్దిష్య సర్వపాపప్రశాంతయే ఉపవాసం కరిష్యామి' అన్న మంత్రం చదివి ఉపవాస సంకల్పం తీసుకోవాలి. శ్రీకృష్ణుని విగ్రహాన్ని తామరాకు మీద స్థాపించి, యోగ్యులైన ఆచార్యులచేత ప్రాణ ప్రతిష్ఠ చేయించాలి. ఆ విగ్రహం మీద నెయ్యి, నీళ్ళతో అభిషేకం చేస్తూ **వసుదేవ సుతం దేవం...** మంత్రాన్ని ఉచ్చరిస్తూ ఉండాలి.

ఆ తరువాత విగ్రహాన్ని కలశంపై స్థాపించాలి. కలశాన్ని సర్వతోభద్రమండలంలో స్థాపించి కలశపూజన విధానాన్ని పూర్తిచేయాలి. ఆ తరువాత **శ్రీకృష్ణాయనమః శ్రీకృష్ణం ఆవాహ యామి, స్థాపయామి అనే మంత్రంతో ఆహ్వానించాలి. ప్రతిష్ఠా సర్వదేవానాం మిత్రావరుణ నిర్మితా. ప్రతిష్ఠాం తే కరోమ్యత్ర మండలే దైవతైః సహ. దేవక్యాదిపరివార దేవతాః సుప్రతిష్ఠితాః వరదా భవేత్ –** ఈ మంత్రంతో ప్రతిష్ఠించండి. ఆ తరువాత శ్రీకృష్ణుని మనోహర రూపాన్ని ధ్యానించండి.

ధ్యానం తరువాత క్రమంగా ఆసనం, పాద్యం, అర్ఘ్యం, ఆచమనీయం, మధుపర్కం, పయః స్నానం, దధికాస్నానం, నెయ్యి, చెక్కర, పన్నీరు, ఉద్వర్తన స్నానం, ఆ తరువాత పంచామృతాలతో స్నానం చేయించాలి. స్నానం తరువాత పురుషసూక్తంతో శ్రీకృష్ణ భగవానుని అభిషేకించాలి. అభిషేకం తరువాత గంగాజలంతో కానీ, శుభ్రమైన నీటితో కాని స్నానం చేయించాలి. తరువాత వస్త్రం, యజ్ఞోపవీతం, అలంకరణ, గంధం, అక్షింతలు, పువ్వులను సమర్పించాలి. అన్నిటికీ నిర్దిష్టమైన మంత్రాలున్నాయి. తరువాత అంగపూజ. పూజ తరువాత ఆరతినివ్వాలి. ఈ పూజా ప్రక్రియ తరువాత శ్రద్ధా భావాన్ని అర్పించండి. ఈ అనుష్ఠానంతో మహాపాతకాలన్నీ తొలిగిపోతాయి. ఈ పూజ పూర్తి విధివిధానాలతో చేయండి. ఇలా కుదరకపోతే, సామర్థ్యాన్ని బట్టి అనుష్ఠానాన్ని భక్తితో చేయండి. ఈ విధంగా జన్మాష్టమి ఆనందోత్సాహాలతో, అనంతమైన ధైర్యంతో, సహనశీలతతో, శ్రద్ధతో మన జీవితాలలో సమసిపోతే ఎన్నో లౌకిక, అలౌకిక లాభాలు చేజిక్కుతాయి. జన్మాష్టమిని ఉత్సాహంతో జరుపుకోవాలి.

అఖండజ్యోతి, ఆగస్టు 2009
అనువాదం: శ్రీమతి జయలక్ష్మి

## ఆత్మనిర్మాణం దృష్టిలో అత్యంత ముఖ్యమైన ఐదు కార్యములు

1. *మన నిత్యజీవితంలో ఉపాసనకు స్థానం ఇవ్వండి.*
2. *స్వాధ్యాయం కొరకు ప్రతినిత్యం సమయమును నిర్ధారించుకోవాలి.*
3. *నిత్యం యుగనిర్మాణ సత్సంకల్పములు మననం చేసుకోవాలి.*
4. *నిద్రపోయే ముందు నియమపూర్వకంగా ఆత్మ నిర్మాణం చేసుకోవాలి.*
5. *చెడు ఆలోచనలతో యుద్ధం చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. యుగనిర్మాణము మీతోనే ఆరంభించండి.*

*అనువాదం : ముక్కామల రత్నాకర్*

**శరీరానికి శక్తినిచ్చేది ఆహారం - మనస్సుకు శక్తినిచ్చేది దానం**

తంత్రవిద్య-5

# మానవీయ విద్యుత్తు నిశ్చయముగా జాగృతమౌతుంది

ఉదాహరణ సరియైనది కాకపోయిననూ విషయమును గ్రహించటానికి చెప్పబడినది. తంత్రవిద్య అభ్యాసము ఆరంభించగానే జాగృతమయ్యే శక్తులన్నింటిలో ప్రప్రథమముగా జాగృతమయ్యేది మానవీయవిద్యుత్తే! తంత్రవిద్యలో దీనిని తేజస్-అగ్ని-ఓజస్(కాంతి) మరియు కాళి-భైరవి-మహాకాళి మొదలైన పేర్లతో పిలుస్తారు. డాకినీ-పిశాచినీ-ఆహ్లాదినీ-మోహినీ మొదలైన నామములన్నీ కూడా ఈ శక్తి యొక్క మంచి-చెడులకు సంబంధించిన స్వరూపములే. ఈ శక్తులన్నింటిని సూక్ష్మరూప విద్యుత్తుగా అర్థము చేసుకొనవచ్చు. ఈ శక్తినే ప్రాణము-కుండలినీవిద్య మున్నగు పేర్లతో కూడా చెపుతూంటారు. లోతైన, సూక్ష్మమైన అర్థములో చెప్పినప్పుడు ఓజస్సు, తేజస్సు, వర్చస్సు మొదలైన పదముల అర్థము వేర్వేరుగా ఉంటే వుండవచ్చుగాక! సామాన్యమైన భాషలో చెప్పాలంటే ఇవన్నీ మానవ శరీరములో దాగియున్న ఆంతరిక శక్తి, విద్యుత్తు లేదా శారీరకవిద్యుత్తుతో సమానమైనవి.

విద్యార్థులు తరచుగా మానవీయవిద్యుత్తునుపయోగించి ఒక ప్రయోగమును చేస్తూంటారు. ఒక దువ్వెనను తీసుకుని-దాన్ని వ్రేళ్ళతో గానీ, అరచేతులతో గానీ పైనుంచి క్రిందకు రాపాడిస్తారు. లేదంటే చంకలో పెట్టుకుని తీస్తారు. ఇలా చేయడం వలన స్వల్పాతిస్వల్పమైన విద్యుత్తు జనిస్తుంది. పిల్లలు తమాషాకు ఆడుకునే ఆట ఇది. చెక్క లేదా ప్లాస్టిక్ అనునవి విద్యుద్వాహకములు కావు. ఐతే మానవశరీరము మీద దువ్వెనను రాపాడించినప్పుడు దువ్వెనలో ఆకర్షణశక్తి ఉత్పన్నమౌతుంది. అప్పుడది కాగితం-బట్టలు-జుట్టు-ఉన్ని మొదలైనవాటిని ఆకర్షిస్తుంది. ఈ రహస్యాన్ని విజ్ఞానశాస్త్రమును బోధించే ఉపాధ్యాయుడు ఒక పద్ధతిలో, ఏదో ఒక పేరుతో పిల్లలకు అర్థమయ్యేట్లు చెప్పవచ్చునేమో గానీ; ఆచార్య గోవింద శాస్త్రిగారు దీన్ని మానవీయవిద్యుత్తుగానే వర్ణిస్తారు.

రాపాడించకుండా లేదా స్పృశించకుండా కూడా మానవీయవిద్యుత్తు యొక్క ప్రభావమును గమనించగలము. ఢిల్లీలో గల తంత్రవిద్యాపరిశోధనాకేంద్రములో ప్రధాన శాస్త్రవేత్త తన విద్యార్థులతో చిన్నాపొన్నా అభ్యాసములను చేయిస్తూ ఉంటాడు. శాస్త్రవేత్త విద్యార్థులకు తరగతులు నిర్వహించుట ద్వారా, విద్యార్థులతో ఉత్తరప్రత్యుత్తరములు నెరపడం ద్వారా ఆ విద్యార్థులంతా ఆరంభించబడిన అభ్యాసంలో కొంతమేర విజయమును సాధిస్తారు. ఈ విద్యలోకి ప్రవేశించి, మరింత ముందుకు సాగటానికి ఆ చిన్నాపొన్నా అభ్యాసములు చాలా ఉపయోగకరముగా ఉంటాయి. చిన్నపాటి అభ్యాసాల ద్వారా సఫలతను పొందినప్పుడు విద్యార్థులలోని ఉత్సాహము ఇనుమడిస్తుంది. ఆత్మవిశ్వాసము మరింతగా పెరుగుతుంది. ఇవన్నీ కల్సి విద్యార్థులు పెద్ద పెద్ద ప్రయోగాలు చేపట్టి విజయమును కైవశం చేసుకునేందుకు దోహదకారులుగా నిలుస్తాయి అని అంటారు శాస్త్రిగారు.

'ఎవరైనా ఒక వ్యక్తి తల వెనుక అంటే మెడ-కపాలము కలుసుకునే చోటును తెప్పవాల్చకుండా చూడాలి'. ఇదొక ప్రయోగము. 'ఆ ఎదుటి వ్యక్తికి ఈ విషయమును చెప్పకుండా; తెప్పవాల్చకుండా స్థిరంగా శిరస్సు క్రిందిభాగమును చూడండి' అని ప్రయోగము చెపుతారు. అలా చూడటం మొదలుపెట్టే ముందు గడియారములో సమయమును గుర్తుపెట్టుకోవాలి. కచ్చితముగా ఇన్ని గంటల, ఇన్ని నిమిషముల, ఇన్ని సెకన్లు అని వ్రాసిపెట్టుకోవాలి. నీ ముందున్న వ్యక్తి వెనక్కుతిరిగి చూసేంతవరకూ అలా స్థిరంగా చూస్తూనే వుండాలి. కొద్ది క్షణములలోనే నీ ముందున్న వ్యక్తి కలవరపడుతూండటాన్ని నువ్వు చూడగలుగుతావు. ఎదురుగా ఉన్న వ్యక్తి తత్తరపాటుతో వెనక్కు తిరిగి చూస్తాడు. అతను తలను వెనక్కి తిప్పుతున్నప్పుడే అక్కడినుండి నీ దృష్టిని మరల్చి తిరిగి సమయమును వ్రాసిపెట్టుకోవాలి.

అరగంట తర్వాత మళ్ళీ ఈ ప్రయోగమును చెయ్యి. ఆ వ్యక్తియైనా సరే లేదా మరో వ్యక్తియైనా సరే. ఆ వ్యక్తియే ఐతే మరీ మంచిది. రెండవసారి ప్రయోగము చేసినప్పుడు తొలివిడతగా చేసిన ప్రయోగ సమయములో నీ ముందున్న వ్యక్తి ఎంత సమయము తరువాత వెనక్కు తిరిగాడో కచ్చితముగా అంతకన్నా తక్కువ సమయములోనే ఈసారి అతను వెనక్కు తిరిగి చూస్తాడు. ఈ ప్రయోగమును 5 నుండి 7 రోజులపాటు చెయ్యాలి. ఒకసారి అభ్యాసము చేసినప్పుడు రెండు ఆవృత్తాల కన్నా ఎక్కువ చెయ్యకూడదు. వారంపాటు అభ్యాసం

**ఆకలితో నీవు ఉన్నప్పుడు ఆకలిగొన్న మరోవ్యక్తికి భోజనం పెట్టుటే దానం**

పూర్తవుతూనే సాధకునికి దృష్టిని స్థిరంగా నిల్పవల్సిన అవసరము ఉండదు. అతను నిలకడగా చూడటము చేతనే ఆ సంబంధిత వ్యక్తి యొక్క మనస్సు కలతచెంది అతను వెనుదిరిగి చూస్తాడు.

మానవీయవిద్యుత్తుకు చెందిన ఈ ప్రయోగము సాధకుడు స్వయముగా తనమీద తానే చేసుకొనవచ్చును. ఈ విద్యుత్తు యొక్క పరిమార్జితమైన, పరిష్కృతమైన రూపమును యోగభాషలో 'ప్రాణము' అని అంటారు. ఇది ప్రాణం యొక్క ఉపరితల పొర కావున దీనిని మానవీయవిద్యుత్తు అని పిలుస్తారు. పృథ్వి యొక్క పైపొర మీద దుమ్ము-ధూళి ఉంటాయి కనుక దాన్ని భూమి పైపొర అనగా భూమి ఉపరితలం అని అంటారు. అలాగే ప్రాణశక్తి యొక్క పైపొరను మానవీయవిద్యుత్తు అన్న పేరుతో పిలువవచ్చును. శ్రీఅరవిందులవారు ప్రాణచేతన యొక్క సహజవికాసమునకు ఆత్మికశక్తి ఉపయోగపడుతుందని సెలవిచ్చారు. తంత్రశాస్త్రము ఈ శక్తిని దేవి మరియు బీజం మొదలైన పవిత్రనామములతో పిలుస్తుంది. అఘోర-సంప్రదాయ భారతీయ సాధనలలో ఈ శక్తిని దేవ-ప్రేత-వీర అని కూడా పిలుస్తారు.

సాధకుడు స్వయంగా తనమీద తాను శక్తిని ప్రయోగించు కుంటే దానిని 'ఆత్మసమ్మోహనము' అని అంటారు. ప్రారంభములో చేయించబడే అభ్యాసం కూడా సమ్మోహనము వంటిదే. అది తొలి అడుగు! సమ్మోహనము ద్వారా చమత్కారము చూపించే టటువంటి ఫలితములను పొందవచ్చును. జిత్తులు ప్రదర్శించుట, మోసము, ఇంద్రజాలము వంటి ఆశ్చర్యం గొలిపే దుష్కృత్యములూ చేయవచ్చును. వైద్యవిధానములో పనికొచ్చే శస్త్రచికిత్స, ఉపచారము వంటి ప్రాణం పోసే సత్కార్యములనూ ఈ విద్య ద్వారా చేయవచ్చును. విశాల జనసముదాయమును సమ్మోహితులను గావించి అందరిలోనూ ఒకేవిధమైన భావధారను అంకురింప జేయగలిగే ప్రయోగము కూడా చేయబడినది. ఐతే ఇది చాలా ఉన్నతస్థాయికి చెందిన ప్రయోగము. ఇంత విస్తృతస్థాయి ప్రయోగము చెయ్యాలంటే అచంచలమైన ఆత్మవిశ్వాసము, ప్రచండమైన మనోశక్తి మరియు అంతులేని మానవీయ విద్యుచ్ఛక్తి అవసరము. కాలక్రమములో సాధన యొక్క స్థాయి పెరుగుతున్నప్పుడు సాధకుడు మెల్లమెల్లగా అట్టి అపరిమితమైన శక్తిని ఆర్జించుకోగలడు.

ఆరంభములో చిన్నపాటి ప్రయోగములు చేయించ బడతాయి. ఆ చిన్ని ప్రయోగాలలో విజయము లభించి నప్పుడు ఆత్మవిశ్వాసము సుదృఢమౌతుంది. తొలి సాఫల్యము సాధకుడు ముందుకు సాగటానికి ఒక మెట్టు వలె పనిచేస్తుంది. దాని సహాయముతో మరింత ఉన్నతస్థాయికి ఎదగవచ్చు.

ఆచార్య రామగోవిందశాస్త్రిగారు ఇలా వ్రాశారు. 'దృష్టిని ఏకాగ్రపరచుట వలన పొందిన శక్తితో ఆరంభములో ఒక వ్యక్తి వెనక్కు తిరిగి చూసేవిధముగా ప్రేరేపించినప్పుడు నమ్మకము పెరుగుతుంది.' ఇలా చేయటము ద్వారా ఎక్కువ మంది జనులను కూడా ఆకర్షించవచ్చును అని విశ్వసించ బడుతుంది. ఒకరికంటే ఎక్కువ అని అన్నప్పుడు అది ఇద్దరు కావచ్చు లేదా 10,000 మంది కావచ్చు.

ఆత్మసమ్మోహన ప్రయోగములో తన కోసము ఆత్మికశక్తిని ఉపయోగిస్తూ ఆధ్యాత్మికజగత్తులోని ఉన్నతతలములకు చేరుకొనవచ్చు. ఈ ప్రయోగములో మానవీయవిద్యుత్తు లేక మనోశక్తి వాటి సూక్ష్మరూపమైన ప్రాణశక్తిగా రూపొందుతాయి. ఆత్మిక ప్రయోగముల అభ్యాసక్రమము ఒక కచ్చితమైన సమయము నిర్ధారించుకొని సరిగ్గా ఆ వేళకు నిద్రలేవటముతో ఆరంభించబడుతుంది. రాత్రి నిద్రించేముందు 'వేకువజామున 4 లేదా 5 గం॥లకు మేల్కోవాలి' అని సాధకుడు నిర్ణయించుకునే విధముగా సూచనలివ్వబడతాయి. అభ్యాసము చేస్తున్న సాధకుడు ఇలా అనుకొని నిద్రపోతాడు.

అనిద్రారోగం వల్ల లేదా చింత వలన లేదా మరేదైనా జబ్బువలన కూడా సరిగ్గా నిద్ర పూర్తవకుండానే తెల్లవారి పోవచ్చు. అలాగే లేవాల్సిన సమయము కన్నా గంట లేదా అరగంట ముందే మెలకువ వచ్చేయవచ్చు. కానీ అలా మేల్కొనటమన్నది వేరే అంశము. సాధకుని సంకల్పబలం చేత సరిగ్గా అనుకున్న సమయమునకు నిద్ర లేవకుండా ఏదైనా జబ్బు లేదా చింత అతనిని ఆపలేవు. సంకల్పశక్తి మేల్కొల్పు తుంది. మొదటిరోజు కచ్చితమైన సమయమునకు నిద్ర నుండి మెలకువ వచ్చినపుడు మరునాడు తప్పకుండా మెలకువ వచ్చేయవచ్చు. కానీ అలా మేల్కొనటమన్నది వేరే అంశము. సాధకుని సంకల్పశక్తి మేల్కొల్పుతుంది. మొదటిరోజు కచ్చితమైన సమయమునకు నిద్ర నుండి మెలకువ వచ్చినపుడు మరునాడు తప్పకుండా మెలకువ వస్తుంది అన్న నమ్మకము ఏర్పడుతుంది.

రెండు వారముల అభ్యాసము తరువాత సంకల్పించకుండా నిద్రించుట అభ్యసింపజేయబడుతుంది. రోజులో ఎప్పుడైనా ఒక గంట లేదా అరగంట ఖాళీ సమయము దొరికినప్పుడు 'ఈ సమయములో గాఢనిద్ర వచ్చుగాక' అన్న సంకల్పము తీసుకొనుట అనేది అభ్యసింపజేయబడుతుంది. మొదట్లో కొంచెము కష్టముగానే ఉంటుంది కానీ సంకల్పశక్తి ద్వారా

**తృప్తితో మనోబలం, తద్వారా, ఆరోగ్యం ఆత్మశక్తి పెరుగుతాయి**

నిద్ర మేల్కొనుట అన్నది సాధించిన పిమ్మట ఈ ప్రయోగము లోకి చాలా తేలికగా ప్రవేశించవచ్చును. మొదటి విజయము తరువాత తిరిగి సాఫల్యము పొందటానికిగానూ ఈ అభ్యాసము మళ్ళీ మళ్ళీ చేయించబడుతుంది. 15-20 నిమిషాల పాటు గాఢనిద్ర పోయేవిధముగా శరీరమునకు ఆదేశమివ్వబడు తుంది. నెలపాటు సాగే ఈ ప్రయోగముల తరువాత సాధకునిలో మనశ్శరీరముల మీద సాధికారత వచ్చిందన్న భావన బలపడుతుంది. ఇక అప్పుడు సాధకుడు తర్వాత స్థాయికి వేగముగా చేరుకొనగలుగుతాడు.

'మానవీయవిద్యుత్తు లేదా మనోశక్తి' ఆరంభములో ఈవిధముగా చిన్న చిన్న చమత్కారములను చేయటానికి మాత్రమే ఉపయోగించబడుతుంది. ఇటువంటి చిన్న చిన్న ప్రయోగములలో నైపుణ్యమును ప్రదర్శించటంతో పాటు మనో శక్తితో దృష్టిబంధము - సమ్మోహనము వంటి చమత్కారము లను కూడా చేయవచ్చును. ఈ విద్యలో ఇంకా ముందడుగు వేయాలనుకునేవారి చేత మరికొన్ని అభ్యాసములు చేయించ బడతాయి. ప్రారంభములో చెప్పబడిన అభ్యాసములు చెయ్యటముతోపాటు సాధకుడు కొన్ని షరతులను పాటిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ అభ్యాసములలో సదాలోచనలు-సద్భావనలు అనగా ఆలోచనలు మరియు భావనలను ఎంతో పవిత్రముగా ఉంచుకోవటముతో పాటు మనస్సును సంయమించి దానిని పూర్తిగా ఖాళీగా అట్టిపెట్టాలి అన్న దానిమీద అధిక దృష్టి పెట్టబడుతుంది.

మనోశక్తులను తట్టిలేపి జాగృతము కావించే సాధనలలో ప్రముఖమైనది - 'త్రాటకసాధన! ఐతే ఆ సాధన కూడా మనస్సు నియంత్రణలోనూ, అదుపాజ్ఞలలోనూ, ఖాళీగానూ ఉన్నపుడే సాధ్యపడుతుంది. సమ్మోహనవిద్య ప్రయోగించ టములో నిపుణులైన సత్యానంద్‌గారు సంయమనముతో నిగ్రహము చూపించే దృఢసంకల్పముగలవారినే తమ వద్ద ప్రాథమిక పాఠములను నేర్చుకొనటానికి అనుమతిస్తారు. మనోశక్తులు జాగృతపరచుకునే ముందు 'నేను ఈ శక్తులను దేనికై వినియోగిస్తాను?' అని సాధకుడు తనను తాను ప్రశ్నించు కోవాల్సి ఉంటుంది అని ఆయన అభిప్రాయపడతారు. ఒక లక్ష్యమును నిర్ధారించుకోవాలి. ఆ లక్ష్యము ఆత్మవికాసము మొదలుకొని ఏదైనా సామాజికకార్యము వరకు అది ఎటువంటిదైనా అయ్యుండవచ్చు. ఇలాగ ఏదో ఒక లక్ష్యమును నిర్ధారించుకొని దానిని తప్పకుండా పూర్తిచెయ్యాలి అన్న గట్టి పట్టుమీద నిలబడాలి తప్ప ఏమాత్రము వెనుకంజ వెయ్యరాదు.

లక్ష్యమును నిర్ధారించుకొన్న తరువాత చెడు అలవాట్లు - దుర్వ్యసనములను విడిచిపెడతాననే సంకల్పం చేయించ బడుతుంది. దురలవాట్లనన్నింటిని ఒక్కపెట్టున విడిచి పెట్టెయ్యటము చాలా కష్టము. కనుక ఒకొక్కటిగా త్యజించాలి. ముఖ్యంగా దుర్వ్యసనాలలో మత్తుమందు సేవనము నుండి తక్షణమే బయటపడాలి. 'మత్తుపదార్థములన్నీ కూడా మనస్సును మూర్ఛితావస్థలోనికి నెట్టివేస్తాయి. అవి మనస్సును ఎంత వికృతము గావిస్తాయంటే దానితో పోలిస్తే శరీరము మీద అంత పెద్ద ఎత్తున ప్రభావము ఉండబోదు. అనగా శరీరం మీద కన్నా మనస్సు మీద అది ఎక్కువ ప్రభావమును చూపిస్తుంది. శరీరము-దానిమీద కనపడే దుష్ప్రభావమును విజ్ఞులు వృక్షం యొక్క పై భాగపు విస్తారముగా చెపుతారు. మనస్సే దాని మూలము (వ్రేళ్ళు). మూలములో (వ్రేళ్ళలో) ఏదైనా వికృతి కానవస్తే వృక్షం యొక్క పైభాగమంతటిలోనూ ఆ ప్రభావము కనపడుతుంది. మనస్సు అస్వస్థతగా ఉన్నచో శరీరము తప్పకుండా రోగాలపాలబడుతుంది.

మాదకద్రవ్యములు మనస్సు మీదనే బలమైన దెబ్బకొట్టి దాన్ని విక్షిప్తం గావిస్తాయి. ఏ స్రోతము నుండైతే శక్తిని తట్టి లేపాల్సి ఉంటుందో అదే విషాక్తమైనచో లక్ష్యము నెరవేరదు. శక్తి యొక్క స్రోతం ఆ అవరోధము కారణముగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పడి ఉంటుంది తప్ప విస్తరించదు. శక్తిజాగరణ-సమ్మోహనము-ప్రాణచేతనను సమర్థవంతముగా ఆకర్షించడము వంటి సాధనలు చేసే ముందు సాధకుడు 'చేసిన ప్రతిజ్ఞలను నిలబెట్టుకుంటాను' అని గట్టిగా తీర్మానించుకోవాలి. ఎట్టిపరిస్థితులలోనూ, ఎవరితో ఉంటున్నా కూడా తనకు నిర్ధారించబడిన పాత్రత(యోగ్యత)ను కోల్పోకుండా, నియమములు- సంకల్పము-ప్రతిజ్ఞల నుండి రవ్వంతైనా వైదొలగకుండా లక్ష్యం పట్ల గట్టిపట్టుతో ముందుకు సాగాలి. కలలో కూడా మనస్సులోని శక్తిని జాగృతము కావించుట కొరకు అంతగా శ్రమించాల్సిన అవసరము ఉండదు. ఐతే అతి కొద్దిమంది విలక్షణమైన సాధకులు మాత్రమే ఈ అరుదైన స్థితిని సాధిస్తారు.

పైన చెప్పిన మూడు షరతులు లేదా నియమములను పాటిస్తూ ముందుకు సాగుచున్నచో మనోశక్తిని జాగృతము కావించే సాధనాక్రమములో త్రాటకసాధనలోకి ప్రవేశము లభిస్తుంది. దాని లోతుల్లో లోపలికి ప్రవేశించుట ఈ స్థాయిలో అంత ముఖ్యము కాదు. సంక్షిప్తముగా చెప్పాలంటే ఒక్కటే! దృష్టిని నెమ్మది నెమ్మదిగా 'దీపం-వత్తి-నల్లనిబిందువు-

**సంస్కరింపబడ్డ బంగారం ఆభరణానికి శోభనిచ్చినట్లు - సంస్కరింపబడ్డ శిశువు సమాజానికి శోభనిస్తుంది**

అద్దము–చంద్రుడు–పూల' మీద కేంద్రీకరించాలి. ఇలా దృష్టిని కేంద్రికరించటము అంటే ఱెప్పవాల్చక శ్రద్ధతో చూడటము. గాయత్రీ ఉపాసకులకైతే త్రాటకమనే సౌమ్యమైన సాధన వారి ఉపాసనాక్రమములోనే పూర్తయిపోతూంటుంది. వారు ఉపాసనాకాలములో భృకుటి మధ్యన–ఆజ్ఞాచక్రములోనూ మనస్సును స్థిరముగా నిల్పి సాధన చేస్తారు. అక్కడ స్వర్ణిమకాతిని అనుభూతి చెందుతారు. త్రాటకసాధన యొక్క ఉద్దేశ్యము దీనితో నెరవేరుతూంటుంది. స్వతంత్రముగా అంటే తమకు తామే సాధనలో ముందుకు సాగాలనుకునేవారికి కుంభక ప్రాణాయామము చేయాలని నిర్దేశించబడినది. 10 ని॥ల అభ్యాసముతో మొదలుపెట్టి 40 ని॥ల వరకు పెంచవచ్చు. ఇంత సమయము పాటు చేసిన సాధన తగినంత మనోశక్తిని ఉత్పన్నము కావిస్తుంది.

వైద్యవిధానములో చికిత్స కోసము కూడా ఈనాడు మనోశక్తిని ఉపయోగించటము జరుగుతున్నది. ఖైదీలను సంస్కరించటానికి, దుర్బల మనస్కులను 'మనోబలం' కలిగిన వారిగా మార్చటానికి, మందబుద్ధిగల విద్యార్థులలో తీక్షణమైన బుద్ధిని వికసింపజేయటానికి కూడా ఈ విద్యను విజయ వంతముగా ప్రయోగించటం జరిగింది. మెంటల్‌హీలింగ్ –డివైన్‌హీలింగ్–మనోచికిత్స–సజెస్టివ్‌మెథడ్–హిప్నోటిక్ అథార్టీ వంటి పారిభాషికపదాలు ఈ శతాబ్ది ఆరంభములోనే వాడుకలోకొచ్చాయి. డా॥ ఎమిల్ గిబ్బన్ **'వైదిక వాఙ్మయములో మనోచికిత్సకు సంబంధించిన సూత్రములు కోకొల్లలుగా లభిస్తాయి. ఈ విద్య మూలములు భారతీయుల నుండే ప్రపంచమునకు అందించబడినాయి'** అని ఘంటాపదముగా చెప్పాడు.

'హెల్త్ కల్చర్ రిపోర్ట్' లో గిబ్బన్ ఇలా వ్రాశాడు. 'వేదము లలో సప్తహోమకర్తలు చేసే హవనవిధి యొక్క వర్ణన లభిస్తుంది. **'ఏన సప్తహోతా యజ్ఞః త్రాయతే'** వంటి మంత్రము లలో వచ్చే సప్తహోమకర్తలు మన శరీరములోనే ఉంటారు. 'రెండు కళ్ళు–రెండు చెవులు–రెండు నాసికా రంధ్రములు–నోరు' ఇవన్నీ కలిసి ఏడుగురు హోతలవుతారు. ఎవరికైనా కనుక మనోచికిత్స చేయబడుతుంటే ఆ రోగికి నిర్దేశములు ఇవ్వటానికి ఈ అవయవములే ఉపయోగపడతాయి. రెండు కళ్ళు ఏకాగ్ర దృష్టితో రోగిని చూస్తాయి. చెవులు బాహ్యజగత్తునుండి వెను దిరిగి లోపలి నాదమును వింటాయి. నాసికారంధ్రములు శ్వాసప్రశ్వాసల ద్వారా ప్రాణశక్తిని ఆకర్షిస్తాయి. నోరు నిర్దేశములను ఉచ్చరిస్తూ శబ్దతరంగములను సృష్టిస్తూంటుంది. మనస్సు బ్రహ్మస్థానములో ఆసీనమౌతుంది. మనోరూప బ్రహ్మకర్తవ్యమేమిటంటే 'అది శక్తివంతముగా, అప్రమత్తముగా ఉంటూ రోగికి తగిన చికిత్సనందించుట.'

వేదములలో మనోశక్తిని ప్రయోగించేవారికి కచ్చితముగా కొన్ని అర్హతలు కూడా ఉండితీరాలి అని నిర్దేశించబడినది. వాటిననుసరించి మనఃశక్తిని పొందాలనుకునే సాధకులలో పరోపకారము చేయాలనే భావన బలముగా ఉండాలి. ప్రభు సమర్పిత జీవితము అనగా ఇసుమంతైనా స్వార్థభావము లేకుండుట! అతని హృదయము పవిత్రముగానూ, సాత్వికము గానూ ఉండాలి! తన సంపర్కములోకి వచ్చే వ్యక్తులకు మరియు తన చుట్టూ ఉన్న ప్రకృతి పట్ల అతనిలో సానుభూతి నిండి ఉండాలి. అంతేకాకుండా జీవనశైలి సాదాసీదాగా ఉండాలి. సుఖ సౌకర్యములను–సాధనములను తన కార్యసామర్థ్యము పెరిగే రీతిలో తగినంతమేర మాత్రమే ఉపయోగించుకోవాలి. సాధన విలాసములను అనుభవించుట కొరకు కాదు కదా!

'ధ్యానం, ధారణ, ఏకాగ్రత' అన్నవి అభ్యాసం–సంకల్పము మరియు భావనలను జాగృతముగా ఉంచుతూ శరీరములోని శక్తికేంద్రములకు ఇంధనము ఇచ్చేటటువంటి ఉపకరణములు! ఈ ఇంధనములతో మానవీయవిద్యుత్తు ఉత్పన్నమవుతుంది. మానవీయ విద్యుత్తు అనగా మనకు బాహ్యముగా కనిపించే తీగలలోంచి ప్రవహించే విద్యుత్తు కాదు. అది శక్తియొక్క స్థూలరూపము, **శరీరము, మనస్సు, బుద్ధిలలో మానవీయ విద్యుత్తు 'ఆకర్షణ–ప్రభావము–వర్చస్సు' రూపములలో పనిచేస్తుంది. ఇలా పనిచేయటానికి ధ్యానము, ధారణ వంటివి ఇంధనము వలె పనిచేస్తాయి.** చక్కని వ్యవహారశైలి, మంచి ఆలోచనా విధానము ద్వారా శరీరమనే యంత్రమును సువ్యవస్థితముగా సంచాలితం చెయ్యటానికి ధ్యానము వంటివి ఉపయోగపడతాయి. ఆ ఇంధనముల ప్రయోజనము శరీరమనే యంత్రమునకు చక్కని రీతిలో పనిచేయగలిగే సామర్థ్యమును కల్పించుట. ఎవరైతే మానవీయవిద్యుత్తును జాగృతము కావించుకోవాలనే అభిరుచిని కలిగియుంటూ, ఆ లక్ష్యము దిశగా సాగాలనుకుంటారో వారికి పైనచెప్పిన అభ్యాసములు (సాధనలు) మరియు సూచనలు సరైన మార్గమును చూపిస్తాయి. ఆ పథములో ముందుకు సాగుతున్నటువంటి సాధకులు మనోబలమును కూడగట్టుకుని లాభాన్వితులౌతారు అన్న ఆశ్వాసన ఇవ్వబడుతున్నది.

*– శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*
*అఖండజ్యోతి, అక్టోబర్ 2000*

**"మనలో అందరూ, అందరిలో మనం" ఇదే సమానత్వానికి నాంది**

మనం - మన ఆరోగ్యం

# ఆరోగ్యంగా నిండూ నూరేళ్ళు బ్రతకాలి

ఆహార విహారాలు సరళముగా, సౌమ్యముగా ఉన్నట్లయితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఎక్కువ కాలం జీవిస్తుంది. స్వచ్ఛమైన పోషకాలను ఇచ్చే అన్నం, జలం, వాయువు కలవడం వలన ఆరోగ్య సంతులనం చెడిపోదు, ఆ ప్రాణి సుఖంగా ఉంటుంది. రోగాల నుండి శరీరాన్ని కాపాడుకోగలిగితే శరీరంలోని శక్తి చిరకాలం. జీవితం యొక్క భౌతికమైన ఆనందం లభిస్తూనే ఉంటుంది.

ఇదేవిధంగా సూక్ష్మశరీరం యొక్క మస్తిష్కీయ చేతనత్వమును ఆవేశాలనుండి, ఉత్తేజం నుంచి కాపాడుకో గలిగితే, ఆడుతూపాడుతూ; నవ్వుతూ తుళ్ళుతూ ఉండే మానసిక ఆరోగ్యం లభిస్తుంది. ఆ స్థితిలో శరీరం ఆరోగ్యంగా, అందంగా ఇతరులను సహజంగానే ఆకర్షిస్తుంది. అనేకమంది మిత్రులు సహజంగానే లభిస్తారు. ప్రసన్నంగా, సంతోషంగా ఉండడం, ఉల్లాసం యొక్క రసాస్వాదన ఎంత హాయిగా ఉంటుందంటే దానిని అనుభవించినవారే వర్ణించగలరు. ఇలాంటివారు ఎక్కడ ఉంటే అక్కడ స్వర్గీయ వాతావరణం తయారవుతుంది. స్వర్గం అనే ప్రదేశం ఏ గ్రహనక్షత్రములలో లేదు. వికసించిన దృష్టి కోణం పేరే స్వర్గము. ఏ రంగు కళ్ళజోడు ధరిస్తే ప్రతి వస్తువు ఆ రంగులోనే కనిపిస్తుంది. దృష్టిలో హర్షోల్లాసముల బీజం ఉన్నట్లయితే ప్రపంచంలోని ప్రతి పదార్థం, ప్రాణి ఆనందం ప్రదానం చేసే ప్రతిక్రియను ఉత్పన్నం చేస్తుంది. ఈ ఆధారంపైనే కుటుంబ సభ్యులు దగ్గరవుతారు, తమ ఇల్లు స్వర్గీయ వాతావరణంతో తులతూగుతుంది.

శారీరిక ఆరోగ్యం మానసిక ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. న్యూయార్క్‌లోని మనోవిజ్ఞాన ప్రయాగశాలతో పనిచేసే డా॥ డోనాల్డ్, లెయిర్డ్‌లను ప్రకారం అజీర్ణం, మోకాళ్ళ నెప్పులు, వాతమునకు సంబంధించిన రోగములు, జీవితంలో ప్రేమ లభించని వాళ్ళను ఎక్కువగా బాధిస్తాయని చెపుతారు. చికిత్సకులు అటువంటి రోగులకు తమ ప్రేమను పంచి భావనాత్మక రక్తసంచారం చేసినట్లయితే మంచి ఫలితాలు లభిస్తాయి.

మనోవిజ్ఞాన చికిత్సకుడు ప్రొఫెసర్ ఎడెమ్ ఎన్నో అసాధ్య, కష్టసాధ్య రోగముల నుంచి ఎంతోమందికి విముక్తి కలిగించాడు. అతని దగ్గర వైద్యం చేయించుకున్నవారు నవ్వుతూ వెళ్ళిపోయేవారు. అతని వైద్యం రోగములు తగ్గించడమే కాదు. నవ యవ్వనాన్ని తిరిగి తెచ్చుకునేందుకు కూడా ఉపయోగ పడేది. అతని మందు నవ్వు. నవ్వుతూ తుళ్ళుతూ ఉండేవారి జీవనం సాఫీగా పోతుంటుందని ఆయన అంటాడు. నవ్వుతూ ఉండేవారు ముసలితనం నుంచి రక్షింపబడతారు, నవ యవ్వనం యొక్క ఆనందం పెద్ద వయస్సులో కూడా పొందగలుగుతారు. చర్మంపై ఉన్న ముడతలను పోగొట్టుకునేందుకు, ముఖంపై మెరుపు తెచ్చుకునేందుకు ఇంతకన్నా మంచి మార్గం లేదు.

ఇంగ్లాండు యొక్క సుప్రసిద్ధ చికిత్సకుడు, సంగీతజ్ఞుడు జాన్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఇలా అంటాడు. "సంగీతం కన్నా ఆరోగ్యాన్ని ఇచ్చే శక్తి ఇంకోటి లేదు. భావవిహ్వలుడై పాడుతున్న వాడికి, మనస్సు పెట్టి వాయిద్యాలు వాయించేవారికి, ఇవి వినే వారికి సుస్థిరమైన ఆరోగ్యం లభిస్తుంది. అతని చికిత్సాలయంలో రోగులకు ఆనందాన్ని పంచి ఇచ్చే పాటలను, వాయిద్యాలను వినిపించేవారు. రోగులు ఆరోగ్యాన్ని ఆనందాన్ని ప్రాప్తించుకుని వెళ్ళేవారు.

పిల్లలు, యువకుల కన్నా, ప్రౌఢుల కన్నా ముసలివారు ఎందుకు ఎక్కువగా రోగాలబారిన పడుతుంటారు? ఈ విషయమై అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఏదు సంవత్సరాల సమగ్ర పరిశోధన చేసింది. రోగాలకు కారణం శారీరిక బలహీనత కాక నలువైపుల ఉన్న వాతావరణం అని కనుగొన్నారు. 55 సంవత్సరాల తరువాత అతనికి పెద్ద పనులు ఏమీ ఇవ్వరు. ఎందుకంటే చేతకానివాడుగా భావిస్తుంటారు. ఇది పెద్ద వయస్సు వారిని బాధిస్తుంటుంది. పనులు చెయ్యగలిగే సామర్థ్యం ఉన్నప్పటికి పనులు చేయగలిగే వీలుండేది కాదు. చిన్నవారి నుండి ఉపేక్షాభావం కనిపిస్తుంటే, వారు చెయ్యగలిగే పనులు ఇతరులు లాగేసుకుంటూ పెద్ద వయస్సులో బాధాకరమైన జీవితం జీవించవలసి వస్తుంది.

**మానవజాతి బాహ్యంగా కాంతులీనుతూ అంతరికంగా మసకాబారుచున్నది.**

చేతకానివాడు అనే భావం అతనిని అయోగ్యునిగా, అశక్తునిగా చేస్తుంది. ఈ నిరాశతో మనోబలాన్ని కోల్పోయి రోగాలబారిన పడతాడు.

ప్రభుత్వం పెన్షన్ ఇస్తుంటే, కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తుంటే పరిస్థితి బాగుంటుంది. ఇలా కాక తన రెక్కల కష్టంతో జీవిత నౌకను నడపలేక ఇతరుల మీద ఆధారపడవలసి వస్తుంది అనే ఆలోచన ఆత్మవిశ్వాసాన్ని కుంగదీస్తుంది. ఇలాంటి పరిస్థితిలో శక్తిని పోగొట్టుకున్నప్పుడు రోగములు ఒక్కొక్కటిగా ముసురుతాయి. మృత్యుముఖంలోనికి తొందరగా నెట్టబడతాడు.

శరీర వయస్సుకు, మృత్యువుకు నేరుగా ఎటువంటి సంబంధం లేదని, శరీర అవయవముల దుర్బలత్వమే మరణానికి ప్రధాన కారణం అని శరీర విజ్ఞానులు అంటారు. శక్తిని పోగొట్టుకునే దురలవాట్ల నుండి దూరంగా ఉంటే మనిషి దీర్ఘజీవి కాగలడు. శక్తిని ఒక పద్ధతిగా, సంతులన రూపంలో ఉపయోగించుకోగలిగితే, అపవ్యయాన్ని ఆపగలిగితే, రాబోయే రోజులలో శారీరిక, మానసిక, భావనాత్మక దెబ్బలు తగిలినా, వాటిని అధిగమించుకోగలుగుతాడు, మృత్యువును దూరంగా ఉంచగలుగుతాడు.

శరీరాన్ని సవ్యంగా ఉంచుకోవడానికి వ్యాయామము, మస్తిష్కం ఆరోగ్యంగా సవ్యంగా ఉంచుకొనడానికి ప్రేమను విడువరాదు. ఈ సాధనములను సమ్మిళితరూపంలో సమకూర్చుకుంటే ముసలితనాన్ని, మరణాన్ని దూరంగా ఉంచవచ్చు.

భారతీయ ఋషులు, మునులు తమ అనుభవం ఆధారంగా మనిషి యొక్క ఆయువు 125 సంవత్సరములుగా లెక్కించారు. ఋషి, మునుల వలె జీవించకున్నా మనిషి కనీసం వంద సంవత్సరాలు జీవించగలగాలి. తత్వవేత్తలు, ఆయుర్వేద విజ్ఞానులు మనిషి ఆయుప్రమాణం వంద సంవత్సరాలు ఉండి తీరాలని అంటారు.

ఈ కథనం కల్పన కాదు. ఒక పరమ సత్యము. నిండా నూరేళ్ళు జీవించిన వ్యక్తులను, అనేక చోట్ల చూడటం జరిగింది. ఇప్పుడు కూడా చూడవచ్చు. కొందరు ఈ సత్యాన్ని నమ్మకపోవచ్చు. శరీరంపై నియంత్రణ లేకుండా కోరికలు తీర్చుకోవడమే పరమావధిగా భావించేవారు, నూరు సంవత్సరాలు జీవించడం అసంభవమని భావించవచ్చు. నూరేళ్ళ జీవితం మానవ మనీషులకు ఒక పరమ సత్యం, ఈ విధంగా జీవించే వారు, తమ కర్తవ్యాలను నెరవేర్చుకోవడంలో నిమగ్నులవుతారు.

ఈజిప్టులోని గాజియానా అనే గ్రామంలో 108 సం॥ల పైబడిన వయస్సుగల రజీబకాను కలుసుకోవలసినదే. అమెరికా, స్వీడన్ వంటి అనేక దేశాల ఆరోగ్య విజ్ఞానులకు, శాస్త్రవేత్తలకు రజీబకా ఒక పరీక్షా కేంద్రంగా మారాడు. ప్రతిరోజు డాక్టర్లు, అన్వేషకులు రజీబకా దినచర్యను గమనించారు, అతని దీర్ఘ ఆయువు యొక్క రహస్యాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నం చేశారు. ప్రజలు అతనిని ఒక విచిత్ర మానవునిగా భావించారు. రజీబకా – ఆరోగ్యానికి సంబంధించిన పద్ధతులకు, విశ్వాసాలకు ఒక సవాలుగా మారాడు.

రజీబకా ఒక దీర్ఘజీవి మాత్రమే కాదు ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి లక్షణానికి ఒక యువకుడే. అతని వయస్సు సంవత్సరాలు అయినప్పటికీ, శరీరం తేలికగా, స్ఫూర్తివంతంగా ఉన్నది. బరువు 123–124 పౌండ్లు. పొడవు 5 అడుగుల ఎనిమిది అంగుళాలు. ఆరోగ్యవంతమైన శరీర లక్షణాలతో పాటు అతని చర్మంపై ఒక ముడత లేదు. వెన్నెముక నిటారుగా కోమలంగా ఉన్నది. అతని వెంట్రుకలు అన్నీ నల్లగా ఉన్నాయి, దంతములన్నీ దృఢంగా ఉన్నాయి మంచి శరీర ఆకృతి, కంటి చూపులో ఎటువంటి లోపము లేదు. ఆరోగ్య, శరీర శాస్త్ర వేత్తలు, డాక్టర్లు 108 సంవత్సరాల వయస్సున్న రజీబకాలో 30 సంవత్సరాల యువకుడి లక్షణాలు అన్నీ ఉన్నాయని విశ్లేషించారు. రజీబక 30–35 సంవత్సరాలు వయస్సులో ఎంత శ్రమచేసేవాడో ఇప్పుడు కూడా అంత శ్రమ చేస్తున్నాడు, ఎటువంటి లోపం లేదు.

ఈనాటి అనారోగ్య, అల్పజీవులు రజీబకాను చూసి ఆశ్చర్య పోవచ్చు మరియు నమ్మకపోవచ్చు. కానీ అతడు మానవ జీవితానికి సరియైన, నిజమైన నమూనా. ఫ్రాన్స్ దేశపు సుప్రసిద్ధ సర్జన్ డా॥ వేతారోష్ నాలుగు రోజులు రజీబకా దగ్గర ఉండి, అతని శరీరానికి విభిన్న పరీక్షలు చేసిన తరువాత అతని ఆరోగ్యం సత్యమైనదని, మహత్వపూర్ణమైనదని, పరిశోధించవలసిన విషయం అని చెప్పాడు. డా॥ వేతారోష్ ఇతర డాక్టర్లతో చర్చించిన పిదప ఆరోగ్యానికి సంబంధించిన

**మనకు ప్రతికూలం ఇతరులకు కూడా ప్రతికూలమే**

సిద్ధాంతములను తిరగా వ్రాయవలసి వస్తుందని అన్నాడు. ఆరోగ్యం వంటి సరళమైన విషయాన్ని ఈనాడు మనం చాలా జటిలమైనదానినిగా చేశామని అన్నాడు.

తన దీర్ఘజీవనం యొక్క రహస్యమును తెలుపమని అడిగినప్పుడు రజీబకా తన జీవిత విధానాన్ని వివరించాడు. రజీబకా ఒక పేద వ్యవసాయదారుడు. చదువుకోవడం, వ్రాయడం అతనికి అబ్బలేదు. తన జీవితమంతా పొలంలోనే గడిపాడు. ఈరోజుకు కూడా రోజుకి కనీసం ఎనిమిది గంటలు పొలంలో పనిచేస్తాడు. తనకు పెంపుడు జంతువులంటే చాలా ఇష్టం. అందువలన మాంసం తినడు. తన కుటుంబంలో ఎవరు మాంసం తినరు. వీలయినంత వరకు తక్కువగా వండిన ఆహారం తీసుకుంటాడు. రోజుకి రెండుసార్లు ఆవుపాలు లేక మేకపాలు త్రాగుతాడు. ఎక్కువగా కాయగూరలు తింటాడు. సారాయి వంటి మత్తు పానీయాలు ముట్టలేదు. ఖురాన్ ప్రకారం సారాయి త్రాగడం పాపంతో సమానం. భగవంతునిపై విశ్వాస ముంచుతాడు. ఐదుసార్లు నమాజ్ చేస్తాడు. అందరిని తన సోదరులుగా భావించి ప్రేమిస్తాడు. ఎప్పుడు ఏ విషయంపై ఫిర్యాదు చేయడు. ఎల్లప్పుడు సంతోషంగా ఉంటాడు. వీలయినంతవరకు ఇతరులకు సహాయం చేస్తాడు. అవసరమైన చోట ఇప్పటివరకు తొమ్మిది నీటిబావులు తన చేతులతో తవ్వాడు.

పై విషయాలను అర్థం చేసుకుంటే మన అనారోగ్యానికి, అల్పాయువుకి కారణం ఇష్టం వచ్చినట్లు తినడం, త్రాగడం, ఎటువంటి నియమ నిబంధనలు లేని జీవన విధానమని తెలుసుకోవచ్చు. ప్రాకృతిక జీవనం జీవించేవారు దీర్ఘజీవులుగా ఉన్నారు. మనం ప్రాకృతిక జీవనం నుండి దూరంగా పోయి కృత్రిమ జీవనం జీవిస్తూ, అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నాము. ప్రకృతి నియమాలను ఉల్లంఘించి అల్పాయుష్కుల మగుచున్నాం. నేటి నుండి మనం అధికాధికంగా ప్రకృతికి దగ్గరగా, సహజంగా జీవిస్తూ మనం కూడా 'రజీబకా' వలె దీర్ఘాయువులమవుదాం. దీర్ఘజీవనం యొక్క రహస్యం ప్రాకృతిక జీవనమే. ఈనాటి కృత్రిమ జీవనం ఆరోగ్యానికి, ఆయువుకి చేటు కలిగిస్తున్నది.

ప్రకృతి మనకు నిర్ధారించిన ఆహారాన్ని తీసుకుంటూ జీవితానికి అవసరమైన నియమములను, సంయమము పాటిస్తే మనోబలంతోపాటు ఆత్మవిశ్వాసం అధికమయి నిండానూరేళ్ళు ఆరోగ్యంగా, సుఖంగా జీవించగలం.

*- పూజ్య గురుదేవుల వాఙ్మయం 42 (2.25) నుండి*

*అనువాదం: ముక్కామల రత్నాకర్*

## *అసంతృప్తికి అంతము లేదు*

*ఇంగ్లండులోని లంకాషైర్ నగరంలో అందమైన చర్చిని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ఎంత అందమైందంటే ప్రపంచంలోనే అత్యంత సుందరంగా ఉండి ప్రథమస్థానం పొందాలన్నది ఆకాంక్ష. మొత్తం మీద పట్టుదలతో సుందరంగా నిర్మించారు. వచ్చేపోయే భక్తులంతా ఆహా! ఓహో! అని మెచ్చుకుంటూ ఉన్నారు. అయినా చర్చి నిర్మాతల్లోని అనుమానం తొలగలేదు. ప్రపంచంలోనే తమ చర్చి ప్రథమ స్థానంలో ఉన్నదా? లేదా? పుర ప్రముఖులను, కట్టడాల గురించి తెలిసిన వారిని పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు అడిగారు.*

*ఒకరు పొడవు ఎక్కువైందని, మరొకరు వెడల్పు ఎక్కువైందని, వేరొకరు ఎత్తు కాస్త తగ్గితే బాగుండేదని కొందరు పూర్వపు పద్ధతుల ప్రకారమే కట్టాల్సింది అని రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచిపోతున్నాయి. వివాదం మాత్రం ఒక కొలిక్కిరావటం లేదు. ఒకరోజున "ఈశఖుడు" అనే వ్యక్తి అక్కడకు వచ్చాడు. ఎడతెగని వాదవివాదాల గురించి తెలుసుకున్నాడు. "మీరంతా అనవసరమైన వివాదంతో సమయాన్ని వ్యర్థం చేస్తున్నారు. మీకన్నా సందర్శనార్థం వస్తున్న భక్తులే నయం. చూచినంతలో తమ సంతృప్తిని హాయిగా వ్యక్తం చేస్తున్నారు. ఆనందంతో తిరిగి వెళ్తున్నారు." అన్నాడు. అయినా వారి వాదవివాదాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.*

*- ప్రజ్ఞాపురాణం నుండి*

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

**నిత్యం అభివాదం, వృద్ధులసేవ చేసెడివారికి ఆయుష్షు, విద్య, యశస్సు వృద్ధి జెందుతాయి**

బోధ కథ

# ఆదర్శవాదులు ఎన్నడూ అమ్ముడుపోరు

లోపలి గదిలో క్రిందపరచిన దుప్పటి మీద కూర్చుని; ఎదురుగా నాలుగు కాళ్ళున్న పీటమీద కాయితాలుంచుకొని; ఎప్పటిదో పాతకాలంనాటి కలానికి పాళీ ఉన్నదాన్ని సిరాలో ముంచి వ్రాసుకుంటున్న గుప్తగారు; తలుపు కొట్టిన శబ్దం విని తన చిన్న కుమారునితో ఎవరో వచ్చినట్లున్నారు. చూడు బాబూ! అని కేకవేశాడు...! తండ్రిగారి పిలుపు విన్న బాలుడు తలుపు తెరవగా ఒక గౌరవనీయుడైన వ్యక్తిలోనికి వచ్చాడు! గుప్తాగారు ఆ వ్యక్తిని చూడగానే లేచి నిలుచుని చాలా రోజులు తరువాత కన్పిస్తున్నావు మిత్రమా! ఇప్పటివరకు ఎక్కడున్నావు. ఏం చేస్తున్నావు...? అంటూ మిత్రుణ్ణి సాదరంగా పలకరించాడు!

ఆ వచ్చిన వ్యక్తి గుప్తగారి పాత మిత్రుడు! ఆయన అడిగిన ప్రశ్నలకు జవాబులిస్తూనే; ఆ పాత ఇంటిస్థితిని నాలుగు ప్రక్కల తన సూక్ష్మదృష్టితో పరికించసాగాడు! ఆ వ్యక్తి తన మదిలో "భారత్‌మిత్ర" వంటి ప్రతిష్ఠాత్మకమైన పత్రికకు సంపాదకుడైన వ్యక్తి ఇల్లు ఎంతో సిరిసంపదతో వెలిగిపోవలసినదిపోయి; కనీసం మధ్యమ వర్గపుగృహంగా కూడా లేకుండా సాధారణంగా వుండటం చూస్తూ ఆశ్చర్యపోయాడు! "భారత్‌మిత్ర" హిందీ దినపత్రిక సంపాదకుడైన శ్రీ బాలముకుంద్ గుప్త గృహం ఇంత దరిద్ర రూపంలో వుంటుందని ఊహించలేకపోయాడు! ఆయన ధరించే వస్త్రాలు పాతబడిపోయి రంగుమాసి వెనక గోడకున్న దండేనికి వ్రేలాడుతూ వున్నాయి! గుప్తాగారు లావుగా వున్న పాళీతో కలానికి బిగించి అతి తక్కువ ఖరీదున్న కలంతో వ్రాయటం గమనించాడు!

వచ్చిన సజ్జనుడు అన్ని వస్తువులను, ఇంటి వాతావరణాన్ని సూక్ష్మదృష్టితో చూడసాగాడు! ఇద్దరి మధ్య ఏదో సంభాషణ కొనసాగించే సమయంలో, వచ్చిన వ్యక్తి తన అభిప్రాయాన్ని తెలిపే ప్రయత్నంలో వుండగా; గుప్తాగారి పెద్ద కుమారుడు వచ్చి, బజారులో కొని తెచ్చిన రెండు చొక్కాలను తన తండ్రిగారికి చూపాడు!

గుప్తాగారు వాటిని చూసి – ఈ కమీజులు (చొక్కాలు బాగానే వున్నాయి వీటి వెల ఎంత? నాలుగు రూపాయాలు ఆ...! నాలుగు రూపాయాలా! ఇంత ఖరీదు పెట్టి ఎందుకు కొన్నావని" గుప్తాగారు విస్మయంతో కుమారునితో చెప్పి ఈ ధనంతో ఇంటిల్లిపాది అందరికి బట్టలకు సరిపోయేవి...! అని అన్నాడు! అది విన్న గుప్తాగారి మిత్రుడు ఇలా అన్నాడు! ఇంకా వీళ్ళు చిన్నా వాళ్ళు కదా...! ఇప్పుడు వారికిష్టమైన వాటిని తిని-త్రాగి-ధరించే సమయం గాక ఇంకెప్పుడు వారు తింటారు. ఇష్టమైన బట్టలు కట్టుకుంటారు?

ఆ మూడు విన్న గుప్తాగారు అయినప్పటికి ఇది ముమ్మాటికి అనవసరమైన దండగ ఖర్చు...! మా కుటుంబపు ఆర్థికస్థితి బాగా లేని కారణంగా; మేము ఇంత ఖరీదుపెట్టి కొన్న వస్త్రాలను ధరించుట మంచిపని కాదు.. గదా..! ఇక తిని-త్రాగే విషయానికి వస్తే; మితవ్యయం గురించి వీరికిప్పుడే నేర్పించకపోతే... ఇంకెప్పుడు నేర్పాలి? ఈ వయస్సు నుండే డబ్బు విలువేమిటో వీరు తెలుసుకోవాలి" అని గుప్తాగారు చెప్పారు.

"మిత్రమా ! ఆర్థిక బాధ ఏమిటో నాకు బాగా తెలుసు. అందుకనే; నేను ఇక్కడకు వచ్చాను. మీ లేమిని నేను తీర్చదలచుకున్నాను! అంటూ వచ్చిన సజ్జనుడు అయిదువేల రూపాయలను గుప్తాగారు ఎదురుగా వున్న పీటమీద పెట్టాడు ... ఈ ధనాన్ని చూడగానే గుప్తాగారు ఉలిక్కిపడి వేల కొద్ది తేళ్ళు-జర్రులు ఆయన శరీరం మీద పాకుచున్నట్లు అయ్యింది! గుప్తాగారు విస్మయ; విస్ఫారిత నేత్రాలతో మిత్రుని వంక చూస్తూ ఇలా అన్నాడు" – దీని అర్థం ఏంటి? ఆ మిత్రుడిలా చెప్పాడు. ఇక్కడి క్రిమినల్ కోర్టులో ఇరువురి ధనికుల మధ్య ఒక వ్యాజ్యం నడుస్తున్న విషయం తమరికి తెలుసు కదా! ఇరువురి పక్షంలో సాగుతున్న వ్యవహారాన్ని పూర్తి వివరాల ద్వారా మీ పత్రికలో వారిని సమర్థిస్తున్నట్లు వ్రాస్తే వారికెంతో లాభం ఒకగూడుతోంది! అందుకోసం నేను వారి తరపున ఈ పారితోషకం మీ కొరకు తెచ్చాను...

గుప్తాజీ గంభీరస్వరంతో ఇలా చెప్పాడు – మిత్రమా! నీవు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావు! ఒకవేళ నేను ధనం సంపాదించాలనే ధ్యేయం కలిగి వుంటే; నీవు ఈనాడు నా గృహాన్ని నాలుగువైపులా నిశితంగా చూస్తూ; నా పేదరికం మీద ఆశ్చర్యం ప్రకటించే అవసరం కలగకపోయి వుండేది! పేదరికం మీద నాకెంతో గౌరవం... నేను స్వేచ్ఛగానే ఈ పేదరికాన్ని వరించాను! కారణం నేను ఈ దేశంలో సాధారణ మానవుల్లో ఒకరిగా జీవించాలని కోరుకుంటున్నాను! వారందరి ఈతిబాధలను అర్థం చేసుకొని అనుభవం చేసుకొనుటలో తీవ్రకోరిక వున్న వ్యక్తిని! ఈ అనుభవమే నా సాహిత్యానికి ప్రాణం! మరో మాటలో పేదరికమే నాకు ప్రాణం వంటిది ! నీవు నా ప్రాణం తీయటానికి వచ్చినట్లున్నావు అది ఎన్నటికి నీ వలన అయ్యే పని కాదు... అక్కడుంచిన ధనాన్ని తీసుకొని వెళ్ళిపోయాడు!

గుప్తాగారు తిరిగి మామూలుగా తన వ్రాత పనిలో నిమగ్న మయ్యాడు... !

– అనువాదం: జి. చెన్నకేశవరావు

**స్వాధ్యాయం ద్వారా బ్రహ్మచర్య ఆశ్రమంలో విద్యార్జన చేయని వారు గృహస్థాశ్రమంలో లబ్ధి పొందజాలరు**

# సాహసోపేతమైన సంవేదన పేరే యౌవనం

యువత 'సాహసము, శౌర్యము, సంవేదన మరియు శక్తులకు' సజీవ లేక ప్రజ్వలిస్తున్న ప్రతీక! యువత శక్తి భాండారము! రాశీభూతమైన శక్తిపుంజమే యువత! గాఢమైన సంవేదన మరియు సాహసములోనే యువత యొక్క శక్తి జ్వలిస్తూంటుంది. ఎక్కడైతే భావసంవేదనలు తొణికిసలాడు తూంటాయో, సాహసము ఎగసిపడుతూంటుందో అక్కడే యౌవనమనే నిప్పుకణిక రగిలే శక్తిజ్వాలగా మారటానికి సంసిద్ధముగా ఉంటుంది. వ్యతిరేకతలు దీనికి ప్రేరణనిస్తాయి. విషమపరిస్థితుల నుండి దీనికి ప్రోత్సాహము లభిస్తుంది. సమస్యల వేదనాభారము దీనిలో నవనవోన్మేషమైన శక్తిని నింపుతుంది. కుటిలమైన వ్యూహరచనలతో నిండిన పన్నాగములు ఎదురైనప్పుడు ఆ శక్తి మరింత ఉవ్వెత్తున ఎగసి పడి ఆ కుతంత్రమును ఛేదించి, దాన్ని ఛిన్నాభిన్నము చేసేంత వరకు విశ్రమించబోదు.

యువతలో బలము-సాహసము కచ్చితముగా ఉండి ఉండవల్సినదే. ఐనా అలా ఉన్నంతమాత్రమున వారిని యువత (యువతీ-యువకులు) అని అనలేము. సాహసము లేకున్నచో అనుమానములు, సందేహములు, శంకలు మనస్సును చుట్టుముడతాయి. శంకావృతమైన మనస్సు 'సూర్యభగవానుని ప్రచండకిరణములను తమగుండా ప్రసరించనీయకుండా అడ్డుపడే తెల్లనిమబ్బు' వంటింది. మేఘావృతమైన ఆకాశము-సూర్యుని ఉనికినే ప్రశ్నిస్తూ, ఆయన లేడనే అనుమానమును రేకెత్తిస్తుంది. కానీ సాహసము ఈ దట్టమైన చీకటిని చీల్చుకుని సూర్యుని కిరణములను భూమి మీదకు తీసుకొనిరాగలిగే సామర్థ్యమును కల్గియుంటుంది.

చిన్నవయస్సైనా సరే ఓడిన మనస్సుతో-అలసిన శరీరముతో ఎవ్వరూ యువత అని అనిపించుకోరు. శక్తి అనే తుఫాను తన సంపూర్ణ సామర్థ్యముతో చండప్రచండముగా విజృంభించే చోటుననే యౌవనము ఉంటుంది. ఐతే శక్తిహీనమైన యువత బలహీనమై, రోగముతో విలవిల్లాడుతూ 'కాటికి కాళ్ళు చాపుకుని కూర్చున్న ముదుసలితో సమానము' అని చెప్పక తప్పదు. నిస్తేజమైన కళ్ళు, నిరాశతో నిండిన వదనము, హతాశురాలైన మనస్సు, బలహీనమైన-పటుత్వము లేని శరీరము ఒక శక్తిహీనమైన యువత యొక్క లక్షణము. అట్టి యువత ముసలివారి వలె దేశమునకు అభిశాపముగా నిలుస్తుంది. సరిగ్గా దీనికి వ్యతిరేకముగా శక్తితో తుళ్ళిపడే మనస్సు, పరిశ్రమతో-పురుషార్థముతో రాటుదేలిన శరీరము, సాహసమనే బలముతో మిసమిసలాడుతూండే ప్రౌఢవయస్కుడు యువత కంటే మెరుగైనవాడు, బలవంతుడు!

యౌవనము అనేది శక్తిసామర్థ్యములతో పొంగిపొరలుతూ ఎగసిపడే తుఫాను వంటిది. ఆ తుఫాన్ తన ప్రచండ వేగముతో సమస్యలనే పర్వతశిఖరములను కూలద్రోస్తు, భయంకరమైన ఆపదలనే మహావృక్షములను కూకటివ్రేళ్ళతోసహా పెకలించి వేస్తు, వ్యతిరేక పరిస్థితులనే లోతైన కందకములను పూడ్చివేస్తూ ముందుకు సాగిపోతుంది. అసలు యువత చెయ్యలేనిదేమిటో చెప్పండి. నిజమునకు యువత తన శక్తితో అధిగమించలేనటు వంటి కష్టము ఏమున్నది? యువశక్తిని అడ్డగించగలిగే శక్తంటూ ఏదైనా ఉన్నదా అసలు? ప్రచండ వేగముతో విజృంభి స్తూన్న వరదను ఎవ్వరైనా ఆపగలరా? దాని ప్రచండమైన దెబ్బకి పెద్ద పెద్ద భవంతులు, నగరములు, పట్టణములు కొట్టుకుపోతాయి. యువత యొక్క శక్తి కూడా అటువంటిదే. ఏ శక్తీ దానికి అడ్డుకట్టవెయ్యలేదు. ప్రవహిస్తున్న లావా వలె అంతటినీ భస్మీపటలము కావించగలిగే ఆ జ్వాలాముఖీ పేరే యువత!!

యువత ముందు ఏ సమస్యైనా, కష్టమైనా, బాధైనా ఎక్కువ కాలము నిలువజాలదు. ఎందుకంటే యువత యొక్క తెలివితేటలు-బుద్ధికుశలత-సాహసము-శక్తి వాటన్నింటినీ తొలగించివేస్తుంది. సాహసము-శక్తి అనే పొంగులో అడ్డంకులు, అవహేళనలు, విశృంఖలత రూపములో ప్రమాదము పొంచివుంటుంది. వివేకము-విలువల రాహిత్యముతో అట్టి స్థితి ఉత్పన్నమౌతుంది. ఈ కారణముగానే యువత దారితప్పి, ఇబ్బందులలో పడిపోయే పరిస్థితి ఎదురౌతుంది. అట్టి **లక్ష్య హీనమైన పరిస్థితి వల్లనే నేడు సర్వత్రా హింస, హత్యలు, ఉగ్రవాదము కన్పట్టుతున్నది. దారితెన్నూ లేకుండా**

**అభ్యాసంతో-జ్ఞానం, జ్ఞానంతో-ధ్యానం, ధ్యానంతో-కర్మఫల త్యాగం**

**తిరుగాడుతున్న యువతలోని అంతులేని శక్తి, సామర్థ్యములు చాలా తేలిగ్గా విధ్వంసకరమైన, వినాశకరమైన దిశగా మరలుతున్నది.**

యువతలో శక్తి, సామర్థ్యము, సాహసముతో పాటు సంవేదనాశీలత కూడా తప్పనిసరిగా ఉండాలి. సంవేదనా శూన్యత, వివేక లోపం ఉన్న కారణముగానే ఎవ్వరైనాసరే యువతలో వికాసము-సృజనల దిశగా పొంగిపొరలుతున్న శక్తిని దారిమళ్ళించి సునాయాసముగా వినాశనము-విధ్వంసము వైపుకు మరల్చవచ్చును. సంవేదనతో నిండిన మనస్సు ఎన్నడూ కూడా పరుల బాధను, కష్టమును చూసి సహించలేదు. కేవలము ఇతరులకు ఇబ్బంది, వ్యథ కలిగిందన్న కల్పన చేతనే కలతచెంది, ఉద్వేగమునకు లోనయ్యే సున్నితమైన మనస్సు మరి ఉగ్రవాదము ద్వారా సామూహిక నర సంహారమునకు ఎలా కుతంత్రమును పన్నగలదు? అందుచేత **యువతలో అంతులేని సాహసముతో పాటు అంతరంగమున సుకోమల సంవేదనల చిత్తడి తప్పనిసరిగా ఉండాలి. ఈ సద్భావనలే యువతను వినాశనము నుండి సృజన వైపు మళ్ళించగలవు.**

సనాతనపరంపరలను-మానవీయవిలువలను తమ భుజస్కంధముల మీద మోయగలిగే అంతులేని శక్తి యువతలో మెండుగా వుంటుంది. ఆ విలువలే మన సమాజము, దేశము 'ఐక్యత-సమత మరియు అఖండత్వము' దిశగా ముందుకు సాగిపోయేందుకు సహాయపడతాయి. ఇలా జరగటానికి తీక్షణమైన బుద్ధితో పాటు ప్రచండమైన సాహసము కూడా అనివార్యముగా ఉండితీరాలి. ఈ లక్షణము సామాన్యముగా ఏ యువతీ-యువకులలో నైనా సరే కన్పట్టుతుంది. ఈ మానవీయవిలువలే నేటి యువతను పతనమనే లోయ నుండి పైకి లేపి మహాశిఖరము మీదకు తీసుకువెళతాయి. మత్తు, వ్యసనములు, హింస, హత్య వంటి నేరప్రవృత్తి నుండి దూరముగా ఉండటానికి ఈ మానవీయవిలువలు మరియు బుద్ధికుశలతా మాత్రమే సహాయపడగలవు. అందుచేత తమ జీవితమునకు సంబంధించిన జీవనవిలువలను గురించి తెలుసుకొని, వాటిని వివేచన చేసుకోవటముతో పాటు, తమ జీవితమున ఆచరణలో దింపుకోగలిగే శక్తి, సాహసము మరియు ఓర్పు-నేర్పు కూడా యువతీ-యువకుల అంతరంగమున ఉండితీరాలి. ఈ సమస్యల నుండి తమంతటతాముగా బయటపడగలిగే శక్తి యువతలో ఉంటుంది.

సమస్యలు వ్యక్తిగతమైనవైనా లేక కుటుంబపరమైనవైనా లేదా సామాజిక-దేశీయమైనవైనా లేక యావత్ప్రపంచమునకు చెందినవైనా యువత వీటిని పరిష్కరించుటలో ఎన్నడూ ఓడిపోలేదు. రాణీలక్ష్మీబాయి, వీర్‌సుభాష్, స్వామీవివేకానంద, దేశభక్తుడు భగత్‌సింగ్, చంద్రశేఖర్‌ఆజాద్‌ల రూపములో ఈ శక్తి యొక్క లెక్కలేనన్ని కోణములు ప్రకటీకృతమైనాయి. ఆ ప్రక్రియ ఆగలేదు. ఈనాడు కూడా కొనసాగుతున్నది. అంతులేని శరీరబలము, పరాకాష్ఠనందుకున్న ప్రతిభ, పరమతేజస్సుతో నిండిన ఆత్మ, అన్నింటినీ మించి మహోన్నత లక్ష్యముల కొరకు వీటన్నింటినీ త్యాగము చేస్తూ సమర్పిత మవ్వగల సాహసముతో నిండిన యువశక్తి ఎల్లప్పుడూ అసంభవమును-సంభవము చేసి చూపించింది. అదృశ్యముగా ఉన్నదానిని కనుల ముందు ఆవిష్కరింపజేసింది. అస్థిరమైనదానిని-శాశ్వతమైనదానిగా పరివర్తింపజేసింది. యువత యొక్క ఒక్క హుంకారముతో సామ్రాజ్యములు కూలిపోయాయి. రాజ్యసింహాసనములు మట్టిలో కల్సిపోయాయి. నూతనవ్యవస్థ ప్రాదుర్భవించింది.

నిజముగానే యౌవనం భగవతిమహాశక్తి యొక్క కృప-వరదానము! ఆ మహాశక్తి యువతలో తన సంపూర్ణమైన మహిమలతో కొలువైయుంటుంది. దుష్టశిక్షణ-శిష్టరక్షణ, సద్గుణముల పరిపోషణ, కళల ద్వారా సౌందర్య సృజన వంటి అన్ని రూపాలలో ఆమెయే ప్రకటితమౌతూంటుంది. యౌవనములో శక్తి అనే మహావరదానము అందరికీ లభిస్తుంది. ఐతే దాన్ని సద్వినియోగము చేసుకునేవారినే అది అంటిపెట్టుకుని ఉంటుంది. కించిత్తయినా దుర్వినియోగమైనచో అదే శక్తి యౌవనమును హరించివేస్తుంది. గాఢాంధకారము ఆవరించిన చీకటిరాత్రిలో ఈ శక్తి యొక్క కాంతి లయమై పోతుంది. అందువలన శక్తిసంపన్నమైన జీవితము, సార్థకమైన యౌవనముతోనే యువత అభివృద్ధి దిశగా మున్ముందుకు సాగిపోగలదు.

*- అఖండజ్యోతి, జూన్ 2015*

*అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*

**పరహితంతో సమానమైన ధర్మం, పరపీడనతో సమానమైన పాపం లేవు**

# వెన్నుతట్టి ప్రోత్సహించే భార్య పతి నుదుటిరాతను తిరగరాస్తుంది

ఒక వ్యక్తి విశ్వవిద్యాలయస్థాయి వరకు తన చదువుటను కొనసాగించలేకపోయాడు. తల్లి తన వంతు బాధ్యతగా కుమారునికి వివాహం చేసింది, భార్య కాపురానికి వచ్చింది. ఒక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయ సాగాడు. అతని అనుభవరాహిత్యం వలన వారం లోపు అతడు ఉద్యోగం నుంచి తొలగించబడ్డాడు.

ఇంటికి తిరిగి వచ్చిన భర్తను చూచి, భర్త కనుకొలకుల నుండి వచ్చెడి కన్నీటిని భార్య తుడిచింది. ఊరడింపుగా భర్తతో ఇలా అంది "సంపూర్ణంగా నిండి ఉంటే కొంత దానిని వెలికి తీయవచ్చు. లేనిచో వెలికి పంపజాలకపోనూ వచ్చు. కావున అంతగా నీ స్థితికి చింతించవలసిన పనిలేదు. బహుశ మీకు తగిన మరో ఉద్యోగం మీకై ఎదురుచూస్తూ ఉన్నదేమో.

తదుపరి అతనికి మరో ఉద్యోగం లభించింది. పనిలో వేగవంతం చూపలేనందున అచ్చట కూడా అతనిని పంపి వేయుట జరిగింది. తిరిగి భార్య అతనిని ఊరడిస్తూ ఇలా అంది. "కొందరు పనిలో నేర్పరులుగా ఉంటారు. కొందరు ఉండజాలకపోవచ్చు. కొందరికి పనిచేయగా చేయగా అనుభవం ద్వారా నేర్పరితనం పెరగవచ్చు. మీ వరకు మీరు నిన్నటి వరకు ఉపాధ్యాయులుగా ఉన్నారు. కావున మీకు ఈ పనిలో నిపుణత కొరవడింది" అని సముదాయించింది.

తదుపరి అనేక ఉద్యోగాలలో ప్రవేశించాడు ఎచ్చట కుదురుగా ఉండలేకపోయాడు. ప్రతిసారి ఉద్యోగంలో ఓటమితో ఇంటికి తిరిగి వచ్చాడు. ప్రతిసారి అతని భార్య అతనిని ఊరడించి, ధైర్యము చెప్పి, నిరాశకు, నిస్పృహకు లోనుకాకుండా చూసేది.

అతనికి 30 సంవత్సరాల వయస్సు వచ్చింది. అప్పుడు అతనికి భాషల పట్ల అభిరుచి పెరిగింది. ఒక స్కూలులో చెవిటి వారికి మూగవారికి చదువు నేర్పే బాధ్యతను తీసికొన్నాడు. కొలది సంవత్సరాలలో దేశంలోని వివిధ నగరాలలో గొలుసుకట్టుగా దుకాణాలను తెరచాడు. వీని ద్వారా అంగవికలురకు కావలసిన పరికరాలను అమ్మ సాగాడు. అతడు కోట్లకు అధిపతి అయ్యాడు. అతని పేరే "జాన్‌దోయి".

ఒకరోజు తన భార్య వద్ద కూర్చొని ఇలా ప్రశ్నించాడు. "నేను నిరాశ నిస్పృహలకు లోనై నా భవిష్యత్తు అంధకారంగా నున్నప్పుడు నన్ను ఎంతగానో ప్రోత్సహించావు, ధైర్యం చెప్పావు. ఆత్మ విశ్వాసాన్ని కలిగించావు. నాపై అపార నమ్మకాన్ని ఉంచావు. కారణం ఏమిటి?" అని అడిగాడు.

అతని భార్య చాలా క్లుప్తంగా సమాధానమిచ్చింది. "కొద్దిపాటి నేల గోధుమను పండించుటకు వీలుకానిచో, అచ్చట బీన్స్ పండించుటకు ప్రయత్నించవచ్చు. బీన్స్ కూడా పండనిచో అచ్చట పండ్ల మొక్కలు నాటి పెంచవచ్చు. రాబడి పొందవచ్చు. ఆ నేల ఏదో ఒకదానికి పనికి వస్తుంది. మనం ఓర్పుతో, నేర్పుగా దానిని సాగులోనికి తేవాలి". తప్పక ఫలితాన్నిస్తుంది" అన్నది.

భార్య సమాధానాన్ని విన్న జాన్‌దోయి ఒక్కసారిగా తన ఆనందాన్ని పట్టలేక బిగ్గరగా అరచాడు, కేరింతలు కొట్టాడు. అతని భార్య తనపై ఉంచిన నమ్మకం, ప్రేమ, సహనము, ఓర్పు, మొక్కవోని విశ్వాసము తనను ఇంతగా చేశాయని ఆమెను హృదయానికి హత్తుకున్నాడు.

ఈ ప్రపంచంలో ఉపయోగపడని వ్యక్తి అంటూ లేరు. అతనిని ఉంచవలసిన స్థానంలో ఉంచితే రాణిస్తాడు, ఉపయోగపడతాడు.

*ఒంటరిగా నేను అనగలను*
*కాని ఉమ్మడిగా మాట్లాడగలం*
*ఒంటరిగా ఆనందిస్తాను కాని ఉమ్మడిగా జరుపుకోగలం*
*ఒంటరిగా చిరునవ్వు కాని ఉమ్మడిగా నవ్వుకోగలం*
*ఇవే మానవ సంబంధాలకు అందాన్ని తెచ్చేవి*
*ఒకరికొకరు లేనిచో మనం లేనట్లే*

*– అనువాదం: ఎ. వేణుగోపాలరెడ్డి*

**భారతీయ సంస్కృతి ఒక్క భారతీయులకు చెందినదికాదు - ఇది విశ్వసంస్కృతి**

# కర్మఫల సిద్ధాంతము విధాత యొక్క విధివ్యవస్థకు ప్రమాణము

మానవ జీవితము విచిత్రములతో నిండిన ఒక సమాహారము. ఆ విచిత్రములు చూసినప్పుడు కారణము తెలియకపోవుటచేత నిశ్చేష్టులమైపోవల్సివస్తుంది. ఇలాంటి అనేకానేక అద్భుత కోణములు జన్మించినది మొదలు మరణ పర్యంతము మనిషిని నలుచెరగులా చుట్టుముట్టి ఉక్కిరిబిక్కి చేసివేస్తాయి. సామాన్యమైన బుద్ధి వాటిని సరిగ్గా అర్థము చేసుకొనలేదు. ఒకేలాంటి పరిస్థితులు, సమానమైన సాధనములు ఉన్నప్పటికీ కూడా ఒకే తల్లి–తండ్రికి జన్మించిన ఇద్దరు బిడ్డలలో భిన్నప్రకృతి ఎందుకు వికసిస్తూంటుంది? అన్న విషయము అవగాహనకు అందని అంశము. భౌతిక దృష్టితో గమనించినచో ఒకడు ఎంతో బుద్ధివికాసమును పొందితే అనగా అంతులేని తెలివితేటలను సొంతము చేసుకుంటే; మరొకడు మందబుద్ధిని కల్గియుండుటను చూస్తూనే ఉంటాము. భావసంవేదనల దృష్టితో ఒకరు కోమల హృదయమును కల్గియుంటే; మరొకరు కఠినహృదయులుగా ఉండటము గోచరిస్తూనే ఉంటుంది. ఒకరు పిరికితనము, బేలమనఃస్థితి కలవానిగా రూపొందితే; మరొకరు నిర్భయము, సాహసము, సంతులన మనోస్థితిని పొందుతున్నారు.

వాతావరణము, వంశపారంపర్య లక్షణము మరియు బాహ్యజగత్తుతో ముడిపడియున్న వేర్వేరు పరిస్థితులే సంతానమునకు భిన్నభిన్న రూపురేఖలను ప్రసాదిస్తాయి అన్నది విశ్లేషకుల అభిప్రాయము. విశేషజ్ఞులు పరిశీలించిన మీదట తమ యొక్క పై అభిప్రాయమును తేటతెల్లము చేసినప్పటికినీ 'ఒకేలాంటి పరిస్థితులు మరియు అనువంశిక లక్షణములు ఉన్నాకూడా పూర్తిగా వ్యతిరేకమైన మనోవికాసము ఎందుకు జరుగుతున్నది? అన్న ప్రశ్నకు మాత్రము సమాధానము చెప్పలేకపోతున్నారు. ప్రత్యక్ష కారణము అవగతము కానప్పుడు మనిషి ఊహాగానములు చేయుట స్వాభావికమే కదా!

జన్మతః వచ్చిన ప్రతిభల గురించిన భవిష్యద్వాణులకు చెందిన అనేక ఉదాహరణలు రాబోయే కాలములో చదవటానికి దొరుకుతాయి. ఇతర పిల్లలతో పోలిస్తే కొద్దిపాటి శ్రమ, నిరంతర ప్రయత్నము, ఉత్సాహములతోనే ఇటువంటి ప్రతిభావంతుల ప్రతిభ కాంతులీనటమును చూస్తూనే ఉంటాము. అనేకమంది పిల్లలలో బాల్యమునుండే వైజ్ఞానిక దృష్టికోణము గల మేధస్సు అంకురించడము కనిపిస్తే; మరో ప్రక్క కొంత మందిలో కళలు, సంగీతము మొదలగువాని పట్ల అభిరుచి అనే గుణము చిన్న అంకురము రూపములో కానవస్తుంది. శ్రమలేకుండా, సహజముగానే ఇవి ప్రకటితమవుతాయి. అంతేకాకుండా ఒక సమర్ధ శిక్షకుని శిక్షణతో అవి ఫలించి పుష్పించడము గోచరిస్తూనేయుంటుంది. తీవ్ర ప్రయత్నము, మనోయోగము లేకుండానే ఈ అసామాన్య ప్రతిభలు వికసించి తగిన లేదా అభీష్టమైన స్థాయిని అందిపుచ్చుకోవడమును చూసినప్పుడు జనులు ఆశ్చర్యమునకు గురవుతూంటారు. సామాన్య బుద్ధిగల వ్యక్తులు దీనిని కేవలము దైవానుగ్రహము అని భావించి సంతోషిస్తూవుంటారు. ఐతే ప్రపంచములో ఏ సంఘటనైనా అకారణముగా జరగదు. ఆకస్మిక దైవానుగ్రహము వెనుక కూడా పరోక్షజగత్తుతో ముడిపడిన ఒకానొక సూక్ష్మకారణము సన్నిహితమైయుంటుంది' అని తత్త్వదర్శులకు, అధ్యాత్మవేత్తలకు తెలుసు.

'వర్తమాన మానవ జీవన వికాసమునకు చెందిన ప్రతి సంఘటనాక్రమము పూర్వజన్మల కర్మల ఫలితమే' అని మనీషులు భావిస్తారు. భారతీయ ఆధ్యాత్మిక మర్మమును అవగాహన చేసుకుని, విషయమును స్పష్టముగా విశదపరచే దార్శనికుల అభిప్రాయము ఏమిటంటే– 'ఈ కర్మల సూక్ష్మసంస్కారములు జీవాత్మతో పాటు మరణానంతరము కూడా నిలిచేవుంటాయి. ఈ సంస్కారములే తరువాతి జన్మలలో వికసించడము కనపడుతూనే ఉంటుంది. అవే జన్మతః వచ్చిన విశేషత(ప్రతిభ)ల రూపములో ప్రకటితమవుతాయి. మనిషి యొక్క ప్రాకృతిక విశిష్టతలకు చెందిన సంఘటనలలో వంశపారంపర్య లక్షణముల యొక్క కారణములు ఎంత ప్రాధాన్యతను కలిగియుంటాయో, పూర్వార్జిత సూక్ష్మసంస్కారములు కూడా అంతే ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. రెండూ కూడా అంతే ప్రభావమును చూపిస్తాయి. జన్మతః వచ్చిన ప్రతిభలకు ఆ ఉదాహరణలే సత్యమునకు ప్రమాణములుగా నిలుస్తాయి. ప్రతిభలే కాదు, స్వభావములో అనాయాసముగా ప్రకటితమయ్యే మంచి–

**ఇతరుల కొరకై జీవించేవారు, ఇతరుల హితం కొరకై మరణించే వారి ప్రతికన్నీటి బొట్టు ఒక రామాయణమే**

చెడు లక్షణముల యొక్క విశిష్టతలు కలసి ఉండటానికి వంశ పారంపర్య లక్షణములు కారణము కాదు, అలాగే శిక్షణ నిచ్చుట ద్వారా చేసే ప్రయత్నముల వల్లగానీ, బాహ్యపరిస్థితుల ప్రభావము చేతగానీ అవి ఉద్భవించవు. వాస్తవానికి అవి కూడా సూక్ష్మసంస్కారముల ప్రతిక్రియల కారణముగానే అంకురిస్తాయి. ఆ విశిష్ట లక్షణములే స్వభావములోని ముఖ్య అంగములుగా రూపొందుతాయి. వ్యావహారిక విజ్ఞానవేత్తలు, మనోవైజ్ఞానికులు వాతావరణములో ఈ స్వాభావిక విశేషతలకు గల కారణములను పూర్వీకుల గుణగణములలో అన్వేషించే ప్రయత్నము చేసినప్పుడల్లా వారు పలుమార్లు అసఫలతను చవిచూశారు.

జన్మతః ఎంతోమందికి అనుకూల పరిస్థితులు అనాయాసముగానే లభిస్తాయి. పురుషార్థము చేయకుండానే వారు సంపద-వైభవములకు స్వాములవుతారు. చక్కని అభివృద్ధిని సాధించటానికి ఇంకొంతమందికి కుటుంబము యొక్క సుసంస్కారిత వాతావరణము తోడు నిలుస్తుంది. ఐతే మరోప్రక్క ఇంకొంతమంది ఘోరమైన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుంది. సర్వాంగీణ వికాసము కొరకు తగిన స్థాయిలో సాధనములు సమకూరవు, సహకారము లభించదు. వారికి తమ పురుషార్థమే ముందుకు సాగటానికి ఒకే ఒక్క ఆధారముగా నిలుస్తుంది. అంగవైకల్యము, వికలాంగత్వము బారినపడిన బిడ్డలు కూడా జన్మిస్తారు. జీవితములో ఒక్క వసంతకాలమును కూడా చూడని ఆ పసికూనలు, పాప-పుణ్యములు, మంచి-చెడుల జ్ఞానము ఇసుమంతైనా లేని ఆ చిన్నారులు అకారణముగా ప్రకృతి యొక్క కోపమునకు గురవ్వటమును చూసినప్పుడు ఆ విషయము మ్రింగుడుపడదు, తర్కమునకు అందదు. జన్మతః వచ్చిన అంగవైకల్యము, దుర్ఘటనలలో మరణించడము, విషమ-పరిస్థితుల నుండి సైతము బయటపడటానికి వెనుక గల కారణమును సామాన్యబుద్ధి అర్థము చేసుకొనలేదు. వాటిని కేవలము 'దైవఘటన' (అదృష్టము, దురదృష్టము) అని అంగీకరించుట చేత సమాధానము దొరకదు. అదృష్టము (దైవఘటన) ఐనప్పటికినీ దానికి కూడా ఏవో కొన్ని కారణములు, మరికొన్ని ఆధారములు తప్పకుండా ఉంటాయి.

ఆధ్యాత్మిక మార్గములో కర్మఫల సిద్ధాంతమునకు సంబంధించి పైన చెప్పిన చిక్కుముడులకు అన్ని పరిష్కారములు దాగి ఉన్నాయి. చెట్లు-తీగల వలె జీవితము కూడా శరీరముతో పాటే అంతమైపోదు. ఆద్యంత రహితమైన ఈ జీవితము నిరంతరము ప్రవహిస్తూ ఉంటుంది, కొనసాగుతూవుంటుంది. మృత్యువనేది శారీరక పరివర్తనలో తొంగిచూసే ఒకానొక అస్థితి. అందులో నూతనజన్మ తాలూకూ పృష్ఠభూమి దాగి ఉంటుంది. జీవాత్మకు చెందిన ఆ మజిలీ నుండి నూతన ఏర్పాట్లు, నవీనోత్సాహములతోపాటు ఒక నవ జీవనము ఆరంభమౌతుంది. కర్మయొక్క సూక్ష్మసంస్కారములు దానితో పాటే ముందుకు సాగుతాయి. జీవాత్మకు వాటి ఆధారముగానే భావిజీవితమునకు చెందిన మంచి-చెడు అనే పరిస్థితులు తారసిల్లుతాయి. జన్మతోపాటే ప్రకటితమయ్యే మంచి-చెడుల యొక్క విశేషతలు పూర్వజన్మల తాలూకూ కర్మల యొక్క ప్రతి ఫలములే! అవి అనాయాసముగానే జీవితములో ప్రత్యక్షముగా దృగ్గోచరమౌతూంటాయి. కర్మల యొక్క ప్రతిఫలము తక్షణమే ఈ జన్మలోనే లభించితీరాలన్న ఆవశ్యకత లేదు. కర్మఫలము పరిపక్వమయ్యి, అది జీవితములో ఎదురవ్వగలిగే సువ్యవస్థ ప్రకృతిలో ఉన్నప్పటికినీ అది అజ్ఞాతముగానే ఉంటుంది. ఒకానొక రహస్యమయ కర్మఫల స్వ-సంచాలిత వ్యవస్థ **'సత్కర్మ-దుష్కర్మ యొక్క ఫలితాలు తప్పక లభిస్తాయి'** అన్న సత్యమును అది సుస్పష్టముగానే చెప్తున్నది. ఎప్పుడు మరియు ఎంత పరిమాణములో కర్మఫలమును ఇవ్వాలి అన్న విషయమును ఆ భగవంతుడు తన చేతుల్లోనే అట్టిపెట్టుకున్నాడు.

లోతుగా ఆలోచించినచో సృష్టియొక్క ఈ కర్మఫల వ్యవస్థలో భగవంతుని దూరదృష్టే గోచరిస్తుంది. జడ-జగత్తు జనన-మరణముల (వికాసము మరియు లయముల) సునిశ్చితమైన మరియు తెలిసిన క్రమములో ఏవిధమైన కుతూహలము కన్పట్టదు. భూ-పరిభ్రమణము వలె నిరంతరము అంతా అలా సాగుతూనేవుంటుంది. ఒక పద్ధతిలో తీగలు అంకురించి, పెరిగి, తిరిగి ఎండిపోతాయి. జీవ-జంతువుల జీవనశకటము కూడా ఒక పద్ధతిలో ముందుకు సాగుతూవుంటుంది. పరమాత్మ మనిషిని కూడా అటువంటి స్థితిలోనే ఉంచియున్నట్లయితే మానవ జీవితమునకు ఏ విశేషమైన మహత్వమూ ఉండి ఉండేదికాదు. బుద్ధి-పురుషార్థములకు తమ తమ తళుకు బెళుకులను ప్రదర్శించే అవకాశము లభించదు. దొంగతనము

**ఎవ్వరూ చదవనిది చదువు - ఎవ్వరూ ఆలోచించనిది ఆలోచించు - ఎవ్వరూ చేయని దానిని చెయ్యి - ఇవే విజయానికి సోపానాలు**

చెయ్యగానే అంగవిహీనుడవ్వటము, వ్యభిచరించగానే కుష్ఠు రోగము బారినపడటము, అబద్ధమాడగానే నాలుక త్రెగిపోవడము, హత్య చెయ్యగానే అకస్మాత్తుగా మరణించడము వంటివి కర్మఫల వ్యవస్థలో ఉన్నచో మనిషి యొక్క స్వేచ్ఛకు, కార్యకుశలతకు ఏవిధమైన గొప్పతనమూ ఉండివుండేదికాదు. సమస్తమూ యాంత్రికముగా సాగుతుంది. కొంత విశేషముగా ఆలోచించి, ఆంగీకరించే ఉత్సాహము ఉండదు. భవిష్యత్తు తెలియుటచేత జీవనక్రమము నీరసముగా ఉండటమేకాదు, భయావహముగా కూడా ఉంటుంది. నలువైపులా అకర్మణ్య త్వము ఆవరిస్తుంది. కర్మఫల వ్యవస్థను లెక్కలేనన్ని జన్మ పరంపరలతో జోడించి మనిషి వివేకమునకు 'తన వర్చస్సును' పరిచయము చేయగల స్వేచ్ఛతో కూడిన అవకాశమును ప్రదానము చేసిన ఆ నియామకశక్తికి నిజముగానే మనసారా కృతజ్ఞతను ఆవిష్కరించవలెను.

కర్మకు ఉచితమైన న్యాయమును అందించుటలో సమాజ గతమైన వ్యవస్థలలో లోటుపాట్లు దొర్లవచ్చును. కానీ ఈశ్వర వ్యవస్థలో అలా జరుగుట అసంభవము. త్రికాలదర్శిత్వము గల భగవంతుని కన్నుల నుండి ఏదీ దాగదు. కనిపించకుండా పోదు. మంచికి -మంచి, చెడుకు-చెడు అనే కర్మఫలము లభించుట సునిశ్చితము. ఏ మనిషి ఐనా సమాజము మరియు న్యాయవ్యవస్థ కళ్ళల్లో దుమ్ముకొట్టి తన దుష్కర్మలకు, పాపములకు పడే శిక్ష నుండి తప్పించుకోవటము సాధ్యమేమోగానీ; భగవంతుని న్యాయవ్యవస్థ నుండి తప్పించుకొనుట అసంభవము. ఈ జీవితములోనే వాటి ఫలితములు లభించకపోవటము సంభవమేమోగానీ, భావిజన్మలలో అవి లభించుట సునిశ్చితము.

ఈ తథ్యము మీద యోగదర్శనము సుస్పష్టమైన అభిప్రాయమును వెలువరించినది. యోగదర్శనము, సాధనా పాద సూత్రములు 13, 14లలో 'సతిమూలే తద్విపాకో జాత్యాయు భోగా' అని ఉల్లేఖించబడినది.

అనగా కర్మకు మూల మున్నచో అది పరిపక్వమైనప్పుడు జాతి లేదా జన్మ, ఆయువు మరియు యోగము రూపములో ప్రకటితమౌతుంది. ఈ మానవ జన్మ అనేది ఆయువు, భోగము మరియు పుణ్యము-పాపముల కన్నా కూడా సుఖ-దుఃఖముల రూప ఫలితముగానే లభిస్తుంది.

కర్మఫల సిద్ధాంతమును మరింత సుస్పష్టము చెయ్యటానికి ప్రాచీన ఋషులు కర్మను మూడు భాగాలుగా విభజించారు. 1) సంచితకర్మ, 2) వర్తమానకర్మ, 3) ఆగామికర్మ. ఇప్పటికిప్పుడే ఫలితాన్నివ్వని, ఫలించక ఒకచోట ప్రోగుచెందేవాటిని 'సంచిత కర్మలు' అంటారు. కాలాంతరములో అవి ఫలించటానికి అనువైన రీతిలో సురక్షితముగా ఉంచబడతాయి. వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్స్ అనే పేరుతో పిలువవచ్చును. ఐతే సంచిత కర్మలన్నీ కూడా ఒకేలా ఉండవు. అలాగే వాటి కర్మఫలితములూ ఒకే సమయములో ప్రాప్తించవు. విభిన్న రకాలైన సంచితకర్మలు పరిపక్వమయ్యే కాలావధి వేరువేరుగా ఉంటుంది.

ఈవిధముగానే వర్తమానకాలములో చెయ్యబడే కర్మ 'క్రియమాణకర్మ'. సంచితకర్మలలో నుండి విపాకము చెందిన అనగా ఏవైతే పక్వమై ఫలితాన్నిస్తూంటాయో వాటిని 'ప్రారబ్ధకర్మలు' అంటారు. ప్రారబ్ధకర్మలు జన్మతః సహజముగానే మంచి-చెడు పరిస్థితులను తోడ్కొని మరియు జీవితములో అకస్మాత్తుగా ఉపలబ్ధమవ్వబోయేవాటిని వెంటబెట్టుకొని ప్రకటితమవుతాయి. వర్తమానకర్మలు అనేవి సంచితకర్మలలో అంతమవుతాయి. సంచితకర్మలలో కర్మఫల మిస్తూన్నవాటిని 'ప్రారబ్ధకర్మలు' అంటారు. కర్మఫల శృంఖల ఈవిధంగా ఉంది.

వర్తమానకర్మల మీదనే మనిషికి అధికారమున్నది. సంచిత, ప్రారబ్ధకర్మలు వాటి ఉపలబ్ధులు! వాటిమీద మనిషికి ఏవిధమైన అధికారమూ లేదు. వర్తమానములో సత్కర్మలు-దుష్కర్మలు చెయ్యటానికి లేదా చెయ్యకుండా ఉండటానికి మనిషికి సంపూర్ణ స్వేచ్ఛ ఉన్నది, ఐతే ఫలితాన్ని పొందుటలో మాత్రము ఆ స్వేచ్ఛ లేదు. 'అవశ్యమేవ భోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్' అనగా చేసిన శుభాశుభ కర్మ(సత్కర్మ-దుష్కర్మ) ఫలితమును తప్పక అనుభవించవల్సినదే. ఇదే కర్మఫల సిద్ధాంతము యొక్క ముఖ్యసూత్రము.

కర్మసిద్ధాంతములోనే జీవితములోని లెక్కలేనన్ని చిక్కు ముడులకు, విచిత్ర సంఘటనలకు సమాధానము లభించుట సాధ్యము! ఆస్తికత మరియు నైతికతలనే కొలమానముగా గల ఈ సిద్ధాంతమును అంగీకరించుట ద్వారానే మానవుడు-సమాజము సత్ప్రవృత్తుల, సత్కర్మల పక్షము వహించి నిలబడుట సాధ్యపడుతుంది.

*- అఖండజ్యోతి, ఫిబ్రవరి 1984*

అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు

**సమత్వం ఫలాలు మధురంగా ఉంటాయి**

పూజ్య గురుదేవుల అమృతవాణి

# ఆధ్యాత్మికతకు సంబంధించిన మూడు అంశములు-2

*పరమపూజ్య గురుదేవులు శ్రోతల హృదయాలను స్పృశింపజేసేటటువంటి తమ యొక్క ఈ ప్రత్యేక ప్రవచనములో ఆధ్యాత్మిక మార్గము మూడు సిద్ధాంతముల ద్వారా నిర్వచించబడుతుందని తెలియజేస్తున్నారు. వారు స్వయముగా తమ జీవితమునే ఉదాహరణగా చూపిస్తూ 'మానవుని లోపల భగవంతుని పట్ల, ఆయన యొక్క సర్వవ్యాపకత్వము పట్ల ఆస్తికతతో నిండిన విశ్వాసము ఉండాలి. తన హృదయమును ఆవరించియున్న కషాయకల్మషములను తొలగించేయాలని దృఢసంకల్పము ఉండాలి. అతడి ఆలోచనలలో ఇతరుల దుఃఖమునూ, బాధనూ తొలగించాలనే సహజమైన ఉదారస్వభావము ఉండాలి. అప్పుడే మానవ జీవితములో ఆధ్యాత్మికత దృష్టిగోచరమవుతుందని చెప్పటముతోపాటు రకరకములైన కథలను మాధ్యమముగా తీసుకొని వారు ఆధ్యాత్మికతకు చెందిన ఈ మూడు సిద్ధాంతములను నిర్వచిస్తూ దృష్టిగోచరము కావింపజేస్తున్నారు. రండి! వారి మధురవాణిని మరింతగా హృదయంగమము చేసుకుందాము!*



### నమ్మకము

భగవంతుని యెడల నమ్మకము ఉన్న వ్యక్తి అందరిలోనూ భగవంతుడిని చూస్తాడు కాబట్టి ఎంతో ఔదార్యముగా ప్రవర్తిస్తాడు. ఇంటి ముందుకు వచ్చి మంచినీళ్ళు అడిగిన వారిలో రాముడినీ, కృష్ణుడినీ చూస్తాడు, కావున వారిని ఆదరముతో పిలిచి వారి అవసరములను తీర్చటానికి ప్రయత్నము చేస్తాడు.

### సాధువుల హృదయములు నవనీతసదృశములు

ఒకసారి సంత్ ఏకనాథుడు రెండు కుండల నిండా గంగాజలమును నింపుకొని కావడి చేపట్టి రామేశ్వరమునకు కాలినడకన బయలుదేరాడు. గంగాజలముతో రామేశ్వరుడిని అభిషేకిస్తే ఆయన ప్రీతిచెంది ముక్తిని ప్రసాదిస్తాడని ఆయన ఇదివరకే చదివున్నాడు. కాబట్టి 'ఓం నమశ్శివాయ' అని శివపంచాక్షరీ జపిస్తూ ఏకనాథుడు రామేశ్వరమునకు పయనమైనాడు. దారిలో ఒక గాడిద నేలపై పడిపోయి కాళ్ళు నేలకు కొట్టుకుంటున్నది. 'ఏమైంది నీకు' అని అగిగాడు ఏకనాథుడు.

'స్వామీ' ఈ ఎడారిలో నెలరోజుల నుండీ నాకు ఒక్క చుక్కైనా నీరు దొరకలేదు. దాహముతో ప్రాణములు కడగట్టిపోతున్నాయి. ప్రాణం పోవటానికి కూడా ఆలస్యమయ్యేటట్లున్నది. అందుకని ప్రాణం పోవటానికి ఇలా కాళ్ళు బాదుకుంటున్నాను, అని అన్నది గాడిద. 'ఓం గార్దభమా! నీవు జీవాత్మవు! జీవాత్మకు మరొక జీవాత్మ యొక్క సహాయము అవసరము' అని అంటూ ఏకనాథుడు కావడిని నేలపై పెట్టి ఒక కుండను పైకెత్తి గంగా జలమునంతా గాడిద నోట్లో పోశాడు. గాడిద లేచి నిలబడి 'స్వామీ' నీళ్ళు త్రాగిన పిదప నా గొంతు చల్లబడింది. కానీ పొట్ట చల్లబడలేదు. నా ఆకలి బాధ తీరకపోతే నేను ఈ ఎడారినెట్లా దాటేది? ఇంకొక్క కుండ నీరు పోస్తే నా క్షుద్బాధ తీరుతుంది. మీకు త్రాగించిన ఫలితమూ దక్కుతుంది. ఆ ఒక్క కుండ నీరు మాత్రం ఏమి చేసుకుంటారు' అని అన్నది. ఏకనాథుడు రెండవ కుండ నీరు కూడా పోశాడు. ఆ నీళ్ళన్నీ త్రాగిన గాడిద 'స్వామీ! వచ్చి నన్ను కౌగిలించుకోండి' అన్నది.

చాల్లే పోవే! పోనీగదాని దాహం తీరిస్తే వచ్చి నన్ను గాడిదలతో కలిసి తిరగమంటావా?' అన్నాడు. 'నేను రామేశ్వరాన్ని! మీరెవరు? అన్నది గాడిద. 'మరి ఇక్కడెందుకు పడున్నావు? అన్న ఏకనాథుని ప్రశ్నకు – ఈ మార్గం గుండా రామేశ్వరమునకు వెళ్ళే సాధుసత్పురుషులను పరీక్షించటానికి ఇలా గాడిద రూపములో పడియున్నాను. వేలకొద్దీ సాధువులు,

**ఒంటరి తనం యొక్క మాధుర్యం, దానిని అనుభవించే వానికే తెలుస్తుంది**

సన్యాసులు 'ఓం నమశ్శివాయ' అన్న జపం చేస్తూ ఈ దారి వెంట పోతూనే ఉన్నారు. ఒక్కరికీ జాలీ, దయ, కరుణ అన్న మాటే లేదు. అందరూ కఠినమైన రాతి హృదయములను కలిగినవారే! భగవద్భక్తులైనవాళ్ళు ఈవిధముగా ఉంటారా?' అని ప్రశ్నిస్తూ 'తులసీదాస్' – సంత్ హృదయ నవనీత సమానా! అన్నాడు. సాధువన్న వ్యక్తి మనస్సు వెన్నవలె మృదువుగా ఉండాలి కదా! ఎండవేడికి వెన్న కరిగినట్లే ఇతరుల కష్టమును చూసి ఏ సాధువైనా ద్రవించకపోతాడా అనుకున్నాను. కుండలు కుండలు నీళ్ళు తీసుకొని మోక్షమును పొందాలనే తహతహతో జనం వెళ్ళిపోతున్నారే కానీ కొంచెం దయ చూపిద్దామనుకునే వారే లేరు. ఇన్నాళ్ళకు నీవొక్కడివే కనిపించావు' అని సవివరముగా తెలియజేసింది గాడిద. ఏకనాథుడు – గాడిదరూపములో ఉన్న భగవంతుడూ (రామేశ్వరం) ఒకరికొకరు హత్తుకున్నారు. ఇద్దరి కన్నుల వెంట అశ్రువులు గంగా – యమునల వలె అవిరళధారగా ప్రవహించాయి. జీవుల పట్ల దయ, కరుణ చూపించగలిగే ఇటువంటి వ్యక్తులు ఎక్కడో ఎప్పుడో ఒకసారైనా తారసపడుతుంటే ఈ ప్రపంచములో ఎంతటి ఆనందము వెల్లివిరుస్తుందో కదా!

### భగవంతుని పట్ల భక్తి అనే మత్తు

భగవంతుడి పట్ల భక్తి, నమ్మకము అనేవి మానవుడిని ఒక విధమైన మత్తు అనబడే ఆనందములో తేలియాడిస్తాయి.

మద్యం త్రాగిన వ్యక్తి అడుగులు ఎలా తడబడతాయో, గొంతు ఎలా మారిపోతుందో; అలాగే భగవద్భక్తి పారవశ్యములో మునిగిన వ్యక్తి కూడా అదేవిధముగా ప్రవర్తిస్తాడు. ప్రపంచములో లభించే పదార్థములన్నింటినీ అందరూ కలిసి పంచుకొని తింటే ఈ సృష్టిలో అభాగ్యులనబడే వారెవరైనా ఉంటారా? విద్య పుష్కళముగా ఉన్న వ్యక్తి – చదువులోనూ, జ్ఞానంలోనూ వెనుకబడినవారికి తగిన చేయూతనందించి జ్ఞానమును వారికి కూడా పంచి, వారిని కూడా ఉన్నతస్థాయికి తీసుకెళ్ళేందుకు కావలసిన సహకారమందిస్తే ఈ ప్రపంచములో ఆకలితో అలమటించేవారెవరైనా ఉంటారా? మానవుడి స్వార్థపరత్వము, నీచత్వము, లోభత్వము వల్లనే ఈ ప్రపంచములో 3/4 వంతు జనం దుఃఖములో, లేమిలో పడియున్నారు. కేవలము కొద్ది మంది మాత్రమే హర్షోల్లాసములతో జీవితము గడుపుతున్నారు. భగవంతుని పట్ల భక్తి అనేది గుళ్ళు గోపురములకే పరిమితము కాకుండా సమాజములోకీ, మానవ జీవితములోకీ కూడా ప్రవేశించాలి. భగవద్భక్తి అనేది సర్వాంగీణమైనది. అది పూజా గదికి మాత్రమే పరిమితము కాకూడదు. వెలుపలికి పరుగెత్తుకు రావాలి. భగవంతుడు, సూర్యుడు పూజా మందిరములో మాత్రమే ఉంటున్నారా? అలాగే మానవుడు తనకున్న జ్ఞానమును పరిమితము చేసుకోకుండా దానిని బయటకు విస్తృతం చెయ్యాలి.

### భగవద్భక్తి అంటే పరస్పర సహాయమే

ఒకానొక అడవిలో ఒక సన్యాసి ఒక్కరు నివసించ గలిగినంత స్థలములో కుటీరమును నిర్మించుకున్నాడు. ఒకరోజు రాత్రివేళ సన్యాసి తన కుటీరములో నిద్రిస్తుండగా మరొక సన్యాసి వచ్చి తలుపుతట్టి 'సోదరా! వర్షంలో తడిసి చలికి వణుకుతున్నాను. జ్వరం వచ్చేటట్లుగా ఉన్నది. దయచేసి నన్ను లోపలికి రానివ్వండి అన్నాడు. లోపలున్న సన్యాసి తలుపు తెరచి లోపల 'ఒక్కరు మాత్రమే పడుకునేందుకు స్థలముంది. అయినా పర్వాలేదు. మీరు కూడా లోపలికి రండి. ఇద్దరమూ కూర్చునే ఈ రాత్రి గడుపుదాము' అన్నాడు. ఇద్దరూ కూర్చున్నారు. రాత్రి గడుస్తోంది. ఇంకొక సన్యాసి వచ్చి తలుపు తట్టి తాను వర్షములో తడిసి పోతున్నాననీ, చలికి తట్టుకొనలేక పోతున్నాననీ, లోనికి రానివ్వమనీ ఆర్తనాదం చేశాడు. మొదటి సన్యాసి తలుపు తెరచి 'ఈ కుటీరములో ఒక్కరు మాత్రమే పడుకునేందుకు జాగా ఉన్నది. ప్రస్తుతము ఇద్దరము కూర్చుని కాలం గడుపుతున్నాము. మీరు కూడా లోపలికి వస్తే ముగ్గుర మౌతాము. ఐనా పర్వాలేదు. ముగ్గురం నిలబడి ఈ రాత్రిని వెళ్ళదియ్యవచ్చు. కష్టకాలములో ఒకరికొకరం సహాయం చేసుకుంటే ఆ కష్టమును తేలికగా సహించగలము' అన్నాడు. మానవుడిలో ఇలాంటి నిజాయితీ, ఆధ్యాత్మికత, సహకార భావము ఉత్పన్నమైతే ప్రపంచములో ఇక ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా దానికి పరిష్కారము సులువుగా లభిస్తుంది.

అమెరికాలో కావలసినంత భూమి ఖాళీగా పడుంది. ఆసియాలో జనం చాలా కొద్ది స్థలములో అధిక సాంద్రతతో నివసిస్తున్నారు. అలాగే ఆఫ్రికాలో ఎంతో స్థలం మిగులుగా ఉంది. కానీ ఇతర దేశములలో జనం అతి తక్కువ స్థలములో బ్రతుకుతున్నారు. కొంతమంది దగ్గర అపారమైన సంపద మూలుగుతూ పడుంటుంది. తుపాకులు, ఆయుధసామాగ్రి

**అహంకారంతో కూడిన అంధకారం, అంధకారం కన్నా చీకటిగా ఉంటుంది**

మొదలగువాటిని కొనుగోలు చెయ్యటానికి అధిక మొత్తాలను వినియోగిస్తున్నారు. అదే డబ్బును ఒక బడి కట్టించటానికో, ఒక ఆసుపత్రికో, వ్యవసాయరంగమునకో వెచ్చించినట్లయితే ఈ భూమిమీదనే స్వర్గము అవతరించదా? ఒక మనిషి తోటి మనిషి పట్ల ప్రేమభావనలు ప్రసరింపజేస్తే ప్రస్తుతము మనం నరకం చవిచూస్తున్న ఈ భూమిపైనే గంగలో మునకలేసినంత ఆనందమును పొందగలము కదా?

### మానవీయ సమస్యలకు ఒకే ఒక్క పరిష్కారము ఆధ్యాత్మికతయే!

మన జీవితాలలో ఎదురయ్యే సమస్యలకు ఆధ్యాత్మికత మాత్రమే సరియైన పరిష్కారములను సూచించగలదు. ఆధ్యాత్మికత అంటే పూజాపారాయణలు చెయ్యటమో, జపం చెయ్యటమో కాదు. అది జీవితమును జీవించే ఒక విధానము. జీవితమును గడిపేటందుకు దిశానిర్దేశము చెయ్యగలిగిన సాధనము. మేము భగవంతుడిని ఎంతగా వేడుకున్నా ఆయన దయ మాకు లభించటము లేదు అని మీరనుకుంటే అది వ్యర్థమైన ఫిర్యాదే అవుతుంది. భగవంతుడు పరమ దయామయుడు! కౌరవసభలో ద్రౌపదికి వస్త్రాపహరణము జరుగుతున్న సమయములో ఆమె ప్రార్థనకు తక్షణమే స్పందించి అనంతమైన వస్త్రసంపదను ప్రసాదించాడు. ఆమె మానం కాపాడబడింది. భగవంతుని పట్ల ఆమెకున్న విశ్వాసమే ఆమెను అవమానభారం నుండి కాపాడింది.

### ఆధ్యాత్మిక సిద్ధాంతములు అందరికీ వర్తిస్తాయి

మహాభారతకథలోని ద్రౌపది యొక్క ప్రార్థనా ఫలితమును గురించి తెలుసుకున్నాము. ఇదే సిద్ధాంతము అందరికీ వర్తిస్తుంది. ఇక్కడ వివరిస్తున్న కథలు ఆధ్యాత్మిక జీవితము గడిపే ప్రతి ఒక్కరికీ వర్తిస్తాయి. దీనిని బట్టి మనం 'మానవ జీవితము మూడు రకములైన ఘటనాక్రమములననుసరించి సాగుతుంది. మనిషి భగవంతుడి పట్ల విశ్వాసమును కలిగి ఉండాలి. శీలవంతుడై ఉండాలి. ఉదారహృదయమును కల్గి ఉండాలి' అన్న సారాంశమును తెలుసుకోవాలి.

భగవంతుడు మనకు ఈ జీవితమును అకారణముగా ప్రసాదించలేదు' అని మనం దృఢముగా విశ్వసించాలి. జంతువులకు చదవటము, మాట్లాడటము, బట్టలు వేసుకోవటము, వివాహము చేసుకోవటము... వంటి పనులేమీ రావు కదా! మిగిలిన జీవరాసులన్నింటికీ ఇవ్వని అన్ని రకములైన విద్యలు, జ్ఞానము, అర్హతలు మున్నగు వాటన్నింటినీ భగవంతుడు ఒక్క మానవుడికి మాత్రమే ఎందుకు ప్రసాదించాడు?

మనకు ఆయన ప్రసాదించిన జ్ఞానము, బుద్ధి, వైభవము... ఇవన్నీ ఒక సంపద లాంటివి.

### మానవుడికి లభించిన సంపదలన్నీ భగవంతుని స్వంతమే!

భగవంతుడు ఈ ప్రపంచమును ఎంతో అందముగా సృష్టించాడు. తాను సృజించిన ఈ ప్రపంచమును మరింత అందముగా, గొప్పగా, ఘనముగా తీర్చిదిద్దటానికిగానూ మనకు తెలివితేటలనీ, బుద్ధినీ, జ్ఞానమునూ ప్రసాదించాడు. కానీ మనమేం చేస్తున్నాము? ఆయన ప్రసాదించిన ప్రత్యేకతలనన్నింటినీ మన స్వార్థము, స్వప్రయోజనాల కోసము వాడుకుంటున్నాము. మన దృష్టికోణము మన సంతానమును దాటి ఏనాడైనా ఇంకొంచెము బయటకు వెళ్ళిందా? మన అహంకారమును పెంచుకొనటానికీ, రాబోయే మన ఏడుతరములవాళ్ళు అనుభవించటానికి కావలసినంత ధనమును సంపాదించటానికీ ఉపయోగిస్తున్నాము. మనకున్న జ్ఞానము, తెలివితేటలు, సమర్థత... వగైరాలతో ఈ ప్రపంచమునకు చాలా అవసరమున్నది. మనం వాటిని సరియైన రీతిలో ఉపయోగించుకొనగలిగితే ప్రకాశంపంతులు, భగత్‌సింగ్ మొదలైనవారివలె మహామానవులం కాగలం. తమ జీవన లక్ష్యమును తెలుసుకొని దాని స్వరూపమును అర్థము చేసుకొని తమకు లభించిన తెలివితేటలు, జ్ఞానము మొదలగు వాటి ప్రాముఖ్యతనూ, అర్హతనూ తెలుసుకొని వాటిని సరియైన పద్ధతిలో ఉపయోగించటము నేర్చుకున్నవారు మహాపురుషులైనారు.

### అన్ని గ్రంథముల సారము ఈ మూడు సిద్ధాంతములే

మేము చదివిన సమస్త గ్రంథములలోనూ ఈ మూడు సిద్ధాంతములే చెప్పబడినాయి. సాధువులు, మహానుభావుల చెంతకు వెళ్ళి మాకు కొన్ని సిద్ధులను నేర్పించమని అడిగితే 'అవి నీ లోపలే అణచిపెట్టబడి ఉంటాయి. వాటిని వెలికి లాగుకొనటమే నీ కర్తవ్యము' అని చెప్తారు. తమరే వాటిని ప్రసాదించమని వేడుకున్నా; అర్హులైనవారికే వాటిని

**చెడు వార్తకు బెదరనివాడు, మంచివార్తకు ఉప్పొంగడు**

ప్రసాదిస్తారు. తగిన అర్హత, యోగ్యతలను మీరు సంపాదించుకోనివాడు సిద్ధపురుషుల పాదాలు పట్టి అర్థించినా ఏ దేవతలూ, సిద్ధులూ, మహాపురుషులూ మీకు సహాయపడరు. ప్రతి మనిషీ భగవంతుని సహాయము పొందాలంటే అందుకు తగిన అర్హతను సంపాదించుకోవాలి. అందుకు కావల్సిందల్లా భగవంతునిపై నమ్మకము, ఆయనపై విశ్వాసము కలిగినవాడు ఎవరికీ భయపడనవసరం లేదు.

## మానవ జీవితము ఉన్నతమైన లక్ష్యము కోసమే!

తల్లి గర్భం నుండి బయటకొచ్చే శిశువుకు తాను బయటకు రాగానే తన కోసము అమ్మ దగ్గర నులివెచ్చని పాలు సిద్ధముగా ఉంటాయనీ, తను విసర్జించిన మలమూత్రములను అమ్మ శుభ్రము చేస్తుందనే నమ్మకము, ధైర్యము ఉంటాయి. అంటే మనిషి ఏమీ ఆలోచించలేని, ఏమీ చెయ్యలేని స్థితిలో ఉన్నప్పుడు భగవంతుడు అన్నీ సమకూర్చుతాడు. పెరిగి పెద్దయిన పిమ్మట ఇప్పుడు మనకు జ్ఞానం, తెలివితేటలు, కార్యనిర్వహణాశక్తి అన్నీ ఏర్పడ్డాయి. కష్టపడి పనిచెయ్యగల్గిన శక్తీ, మనం తిని ఇతరులకు పెట్టగలిగే సామర్థ్యమూ ఉన్నాయి. ఇంతటి విలువైన జీవితమును పొందిన మనము ఆ జీవితమును జంతువుల వలె కేవలము తినటానికి, సంతానోత్పత్తికీ మాత్రమే ఉపయోగించటము ఎంత తప్పు? మనిషి కర్తవ్యము కోసము, ధర్మము కోసము, ఒక లక్ష్యము కోసము బ్రతకాలి. తన ఇంటి పూదోటలో వజ్రం లాంటి, రత్నం లాంటి పిల్లలను కని పెంచి పెద్దచేసి, సంస్కారవంతులుగా తీర్చిదిద్ది సమాజమనే దేవతకు సమర్పించాలి. ఈ ప్రపంచమనే ఉద్యానవనమును మరింత అందముగా తీర్చిదిద్దవలసిన బాధ్యతను వారికప్పగించాలి. ఎంతమంది వ్యక్తులను మనుష్యులుగా, జ్ఞానవంతులుగా తీర్చిదిద్దామనేది మన లక్ష్యముగా ఉండాలి. కుక్కలు, గాడిదల వలె మనం కాముకులము కాకూడదు. భారతీయ సంస్కృతిలో వివాహమనేది రెండు ఆత్మల కలయిక! ఇక్కడ రంగుకు, అందానికీ ప్రాధాన్యత లేదు. ఐతే దురదృష్టవశాత్తూ నేటి యువత శారీరక సౌందర్యమునకు ప్రాముఖ్యతనిస్తున్నది. అది శోచనీయము.

## మనం అంటే శరీరము కాదు, ఆత్మ!

ఇది భౌతికయుగము. ఇక్కడ రంగు, రూపముతోపాటు ముఖాకృతి కూడా అందముగా ఉంటేనే వివాహమవుతుంది. ఇప్పుడు జనము ఆత్మను, ప్రేమను మరచిపోయారు. మోసానికి ఎక్కువ ప్రాముఖ్యత నిస్తున్నారు. ఇటువంటి వ్యక్తులు ఆధ్యాత్మికవాదులు కాగలరా?

అష్టావక్రమహర్షికి శరీరము 8 చోట్ల వంకరలు తిరిగిపోయుంటుంది. ఒకసారి వారు జనకుని సభలోనికి రాగా; సభాసదులందరూ ఆయనను చూసి నవ్వుకొనటం ప్రారంభించారు. జనకుడు ఆ మహర్షిని ఆశీనులని చేశాడు. 'మహారాజా! మీకు మంచి సభాసదులు దొరకలేదా?' అన్నాడు మహర్షి. 'స్వామీ వీరంతా పండితులు, విద్వాంసులు' అని జవాబిచ్చాడు జనకుడు.

వీరంతా చర్మకారులు. మంచి పండితులతో సభనెందుకు ఏర్పాటు చేసుకోలేదు? చర్మానికి మాత్రమే విలువనిచ్చే వీళ్ళు పండితులు, విద్వాంసులు ఎలా కాగలరు? పండితునికీ-చర్మకారుడికీ తేడా ఏమిటంటే పండితుడు ఎదుటి వ్యక్తిలోని ఆత్మను చూస్తాడు, అతనిలోని జ్ఞానమునూ, ప్రేమనూ, నిజాయితీని గమనిస్తాడు. నిజాయితీతో, సహృదయముతో, ఎండిపోయిన రొట్టెను తినైనాసరే జీవనము గడిపేవారిని మనము గౌరవించాలి. వారికి పాదాభివందనము చేయాలి. అది మనము మరచిపోతుంటాము' అని వివరించాడు అష్టావక్రుడు.

## ఆధ్యాత్మికత యొక్క అసలు జీవితములో ప్రవేశించడము

ఆధ్యాత్మికత యొక్క మూలమూ, ఋషులు ఇచ్చిన శిక్షణా మన చేతిలో నుండి జారిపోయాయి. వేదములను సుస్వరముతో ఉచ్చరించటము మనకు బాగా వచ్చు. కానీ వేదముల యొక్క ఆత్మను మనము మర్చిపోయాము. అలాగే రామాయణము, భాగవతము వంటి పురాణగాథలను బాగా చదువుతాము, వింటాము. కానీ రామాయణము యొక్క ఆత్మను గురించిన జ్ఞానము మనకు లేదు. సాధువులు కౌపీనమును ధరిస్తున్నారు. పొడవాటి గడ్డమూ పెంచుతున్నారు, నుదుటిన పెద్ద నామమునూ తీర్చిదిద్దుకుంటున్నారు. కానీ అసలు ఉండవల్సిన లక్ష్యము అనేది ఏదీ వారి దగ్గర మనకు కనబడుట లేదు. నిరుపేదలుగా ఉండి, కందమూలాలు తింటూ, కుటీరములో నివసించిన నాటి ఋషివర్యులకు యావత్ ప్రపంచమూ మోకరిల్లినది. అదీ అసలైన ఆధ్యాత్మికత అంటే. అందుకే

**తల్లిదండ్రుల పట్ల ప్రగాఢ భక్తి శ్రద్ధలు కలిగియుండుటయే నిజమైన భక్తి**

భగవంతుడు నేటి దుఃస్థితిని తిరిగి ఆనాటి ఆధ్యాత్మికత వైపు తీసుకువస్తున్నాడు.

## ఉన్నతస్థాయి వ్యక్తులే దేవుని కృపకు వారసులవుతారు

ఆధ్యాత్మికత మనలో ఉంటే ఏనుగు వలెనో, సింహము వలెనో శ్రేష్ఠమైన ఉన్నతస్థాయి వ్యక్తి వలె మనము జీవిస్తాము. నిజాయితీగా బ్రతుకు గడుపుతుంటే, సమస్యలను ఎదుర్కొన టానికి తగిన సమర్థత కలిగియుంటే భగవంతుడు తప్పక మీ వెన్నంటే ఉంటాడు. బలహీనులను కూడా సదా రక్షిస్తూనే ఉంటాడు. రావణాసురుడు సీతను అపహరించుకుపోతున్నప్పుడు ఆమె బలహీనురాలు. అప్పుడు భగవంతుడు ఆమెను వెన్నంటే ఉన్నాడు. లకుముకిపిట్ట చిన్నదే. దాని గ్రుడ్లను ఒకసారి సముద్రుడు నీటిలోపలికి లాగేశాడు. అప్పుడు సముద్రునిపై యుద్ధము ప్రకటించింది. 'నా గ్రుడ్లను నాకు ఇస్తావా? ఇవ్వవా?' అని గర్జించింది. భగవంతుడు అగస్త్యుని రూపములో వచ్చి సముద్రములోని నీటినంతటినీ మూడే మూడు గుక్కల్లో త్రాగివేసి గ్రుడ్లను సురక్షితముగా పిట్టకు అప్పగించాడు. మన ప్రార్థనలో, మన నడవడిలో నిజాయితీ ఉంటే ఫలితము కూడా మనకు కావలసిన రీతిలో లభిస్తుంది. మనకు దగ్గు వచ్చింది. చ్యవన్‌ప్రాశలేహ్యం ముందు పెట్టుకుని దాని పేరును జపిస్తూ, దానికి పూమాల వేసి, ఆరతిస్తే మనకు దగ్గు తగ్గదు కదా! చ్యవనప్రాశలేహ్యమును నిర్ణీత పరిమాణములో తింటే దగ్గు తప్పకుండా తగ్గుతుంది. అదేవిధముగా ఆధ్యాత్మికత అంటే ఊరికే చెప్పుకుంటే సరిపోదు. ఆధ్యాత్మికతను ఆచరణలో పెట్టాలి.

## బ్రహ్మను జీవితములో ధరించటమే బ్రహ్మచర్యము!

ఆవు గడ్డిని బాగా నమిలి తిని జీర్ణము చేసుకొని, మనకు 'పాలు' అనే అమృతమును ప్రసాదిస్తుంది. అలాగే మనము కూడా బ్రహ్మ అనే భావనను జీవితములో నిత్యమూ, నిరంతరమూ మననము చేసుకుంటూండాలి. **బ్రహ్మచర్యమంటే భగవంతుడు విధించిన నియమములను, ఆయన ఆదేశములను బాగా అర్థము చేసుకొని వాటిని జీవితములో అమలుచేస్తూండటమే!**

ఈ మూడింటిని కలిపి మా జీవితములో పూజ–ఉపాసన–సాధనలతో 24 మహాపురశ్చరణలు చేశాము. కన్నీళ్ళతో మా వద్దకు వచ్చినవాళ్ళు చిఱునవ్వుతో తిరిగివెడుతుండేవారు. **సక్రమముగా సంపాదించిన ఆర్జనతో ఆహారమును భుజిస్తూ, ఎవ్వరిపట్లా క్రోధము తెచ్చుకోకుండా, ఎవ్వరినీ మోసగించ కుండా, ఎవ్వరినీ మార్గభ్రష్టులను చెయ్యకుండా జీవించినవారి వాక్కు ఫలిస్తుంది. ఎదుటివారికి దుఃఖము తొలగించి శాంతిని ప్రసాదిస్తుంది.**

## దేవుని దయకు సాక్ష్యము మా జీవితమే!

నేను నడుస్తున్నప్పుడు భగవంతుడు నా ముందు–వెనుక నడుస్తున్నట్లు అనుభూతి కలుగుతుంది. కుడిచేతి వైపు నిలబడి ఉండే స్టెనోగానో, ఎడమవైపు ఉండే పి.ఎ.గానో ఆయన నా వెంటే ఉంటున్న అనుభూతి! ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయములో ఆయన సంరక్షకుని వలె నన్ను వెన్నంటి రక్షిస్తున్నట్లుగా భావన కలుగుతుంటుంది. నేను ఏనుగు వలెనో, సింహం వలెనో ధీరగంభీరస్వరముతో 'యుగనిర్మాణ యోజన' యొక్క నినాదాలు ఇస్తూ ముందుకు సాగుతుంటాను.

'ఈ బక్కపలుచని బ్రాహ్మణుడు యుగమును మార్చి వేస్తానని కలలు కంటున్నాడు' అని ప్రజలు నన్ను హేళన చేస్తారు. చిన్నినోటితో గొప్పలు చెప్పుకుంటున్నాడు అని అనుకుంటారు. కానీ చూడండి. కాలం మారితీరుతుంది. కాలమును మనుష్యులు మారుస్తారు. మనుష్యులు మారతారు. మనిషి ఎంతో గొప్పవాడు. అతడు తన రూపమును తెలుసుకొని ఆధ్యాత్మికత అనే త్రివేణిలో స్నానమాచరించగలిగితే మనిషి భగవంతుడే అవుతాడు!'

గంగ–యమున–సరస్వతుల సంగమస్థలమును త్రివేణి అంటారు. అది తీర్థరాజముగా చెప్పబడుతుంది. భగవంతుని పట్ల విశ్వాసము, వ్యక్తిత్వాన్ని సంస్కరించుకొనటము, ఉదార హృదయము కలిగి ఉండటము – అనే ఈ మూడు కూడిన చోట మనిషి త్రివేణి అవుతాడు. అతడి జీవితము తీర్థరాజమవు తుంది. తీర్థరాజము, త్రివేణిలో స్నానం చేసిన పిదప మనిషికి శాంతి, సద్గతి లభిస్తాయి. దానికి మీరు–మేము హక్కుదారుల మవుతాము. ఈ 24 సంవత్సరముల జీవితకాలములో మేము చదివినవి, విన్నవి, అర్థము చేసుకొని అనుభూతి చెందినవి.... మొదలగువాటన్నింటి యొక్క సారాంశము సంక్షిప్తముగా అందరికీ అవి ఉపకరిస్తాయన్న భావనతో తెలియజేశాను.

*– అఖండజ్యోతి, డిసెంబర్ 2015*

*అనువాదం: శ్రీమతి కృష్ణకుమారి*

రైలు బండిని కదిపేది గార్డుఊదె విజిల్ శబ్దముకాదు - ఇంధనములో దాగియున్న శక్తి

# నిరంతర ప్రగతిశీల యువతకు క్రమపద్ధతిలో ప్రశిక్షణ

## యువక్రాంతి సంవత్సరపు ప్రణాళిక (3)



చూస్తూండగానే జులై మాసం వచ్చేసింది. ఎప్పట్నించో ఎదురుచూస్తున్న ఋతుపవనాల పుణ్యమా అని దేశం దాహార్తి తీరుతోంది. జూన్ 21న యోగా దినోత్సవం సుజావుగా సాగి పోయింది. జులై 19న గురుపౌర్ణమి ఉత్సవాలు ముగిసిన మర్నాడే అంటే 20వ తేదీ నుండి దేశమంతటా మళ్ళీ కొత్త వృక్షారోపణ కార్యక్రమం మొదలుపెట్టాలి. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడే సూచనలున్నాయి కాబట్టి ఈ కార్యక్రమం తప్పక విజయవంత మవుతుంది. ఇప్పటికే మనం దేశంలో 80 లక్షల చెట్లను నాటాము. లెక్కలేనన్ని కొండలను పచ్చగా మార్చాము. గంగమ్మతో కలిపి దేశంలోని నదులన్నిటికీ పచ్చకొంగు కప్పాలని సంకల్పించాము. ఈ సంవత్సరంలో సంగఠిత యువశక్తి ద్వారానే ఈ భాగీరథ ప్రయత్నం నెరవేరుతుంది.

## సంగఠనతో సశక్తీకరణ

సంగఠనను బలపరచడానికి ఈ సంవత్సరం 25 జిల్లాల లోని యువ కార్యకర్తలకు 17 ప్రశిక్షణ శిబిరాలు కేంద్రం ద్వారా ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ యువాక్రాంతి సం॥ లో సృజనాత్మకులు, ప్రతిభావంతులు అయిన మాణిక్యా ల్లాంటి యువతను వెలికి తీసి సానపట్టి వారిని సంఘటిత పరచాలన్నది లక్ష్యం. యువమండలాలను వ్యవస్థీకరించి, సంగఠితపరిచి, ఆ మాణిక్యాలను మాలగా అల్లి దేశ నవ నిర్మాణానికి ఉపయోగించాలి, అంటే గురువుగారి మెడలో ఆ రత్నాల హారాన్ని అలంకరించాలి. ఈ సంవత్సరం కనీసం ఒక్క శాతం యువతను, అంటే కనీసం 8 కోట్లు (0-35ఏళ్ళ మధ్యవారిలో 65%) యువతతో దగ్గర సంబంధాన్ని ఏర్పర్చుకోవాలి.

## యువ ప్రశిక్షణ శిబిరాల వివరాలు

(1) ఐదు రోజుల ప్రశిక్షకుల శిక్షణా శిబిరం (TOT శిక్షకుల ప్రశిక్షణ) (2) ప్రవాసులకు ఒక్క రోజు శిబిరాలు

నేటి సమయాభావ యుగంలో పట్టణాలు, నగరాల్లోని యువతను యుగనిర్మాణ యోజన మరియు దాని సప్తక్రాంతుల ద్వారా సమాజ నిర్మాణం కోసం వినియోగించాలి. ఈ శిబిరాల్లో ఒక గంట ధ్యానం, యోగ క్లాసు. విభిన్న విషయాలపై వ్యాఖ్యానం, మనోరంజకమైన ఆటల ఏర్పాటు, ప్రశ్నోత్తరాల క్రమం కొనసాగుతుంది. ఆదర్శవంతమైన ఒక్క రోజు యువశిబిరాల్లో ఆరోగ్యకరమైన జీవితానికి బంగారు సూత్రాలు, దుర్వ్యసనాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటిని వదిలించుకునే ఉపాయాలు గురించిన బోధన ఉంటుంది. తరువాతి విడతలో స్వావలంబన గురించి సిద్ధాంతపరమైన, ప్రయోగాత్మకమైన శిబిరాలు ఉంటాయి. చివరలో పర్యావరణ సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చ ఉంటుంది.

ఏ ప్రదేశం యొక్క పరిస్థితులను బట్టి, దానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్లు తయారుచేసి కార్పరేట్ ఎమ్మిలెన్స్ మీద కార్యశాల, మానసిక ఒత్తిడిని నియంత్రించు కొనుట శిబిరం, స్పిరిచ్వాలిటీ అండ్ వర్క్ ప్లేస్ - పని చేస్తున్న చోట ఏ విధంగా విజ్ఞాన సమ్మతమైన ఆధ్యాత్మ ప్రతిపాదనలు ఎలా చేయాలి, ఆలోచనా క్రాంతి కార్యశాల - ఆలోచనలో మార్పు ద్వారా స్వీయనియంత్రణ కలిగిన యువత నిర్మాణం, జీవన ప్రబంధన కార్యశాల ద్వారా జీవిత ఉద్దేశాన్ని నిర్ధారించుకుని ఎలా ముందుకు సాగాలి, నాయకత్వ వికాసం కోసం కార్యశాల - నిర్ణయ సామర్థ్య వికాసం మరియు అంతః శక్తి నియోజన, హోలిస్టిక్ హెల్త్ కార్యశాల, వ్యసన విముక్త జీవన దేవతను ఉపాసించే యువతను వికసింప చేయడం, ఆత్మనిర్మాణం కోసం గాయత్రిని ఒక సూపర్ సైన్స్ రూపంలో అవలంబించుకోవడం, కర్మ నియమాలు, ఏ విధంగా సమాజ సేవలో నిమగ్నమవాలి, అండర్‌స్టాండింగ్ సెల్ఫ్ కార్యశాల, యుగ ప్రవక్తల ప్రత్యేక ప్రశిక్షణ - ప్రత్యేకించి యువత మానసిక స్థితిని అర్థం చేసుకుని - వాక్ సామర్థ్యం మరియు ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్, ఆచరణను మాటల్లో కలబోసి వినిపించడం, ఇన్నర్ పవర్ అవేకనింగ్ (ఆత్మవిశ్వాసం మరియు స్మృతి వికాసం)

**అత్యంత అనుకూల పరిస్థితులలో కూడా చలించనిదే నిజమైన ప్రగాఢ విశ్వాసానికి ప్రతిరూపం**

మరియు పుంసవనం, వూంబ్ సెరిమనీ మొదలుకుని మహిళా సశక్తీకరణ యొక్క ప్రత్యేక నారీ జాగరణ ప్రశిక్షణ శిబిరాల క్రమం మొదలవుతుంది.

ప్రశిక్షణలో చాలా విధానాలున్నాయి. యువత తమ తమ అభిరుచి ప్రకారం విషయాన్ని ఎన్నుకోవచ్చు. అన్ని విషయాలకు సంబంధించి కావలసిన సామగ్రి సర్వం ఉంది. వ్యక్తిత్వ వికాసం, భారతీయ సంస్కృతి శిక్షణ ప్రశిక్షణ, యువ చైతన్య సాధన, డిసాస్టర్ మానేజ్‌మెంట్ శిబిరం, ఆర్థిక స్వావలంబన మరియు జీవన ప్రబంధన శిబిరాలు కూడా వీటిలో వస్తాయి. ఈ పేర్కొన్న శిబిరాలన్నీ ఒక్క రోజు లేదా అవసరాన్ని బట్టి ఎక్కువ వ్యవధితో ఏర్పాటు చేసుకోవచ్చు. పెద్ద నగరాల్లో ఉండడానికి ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి పొద్దున్నే వచ్చి రాత్రికి వెళ్ళచ్చు. లేదా శని, ఆదివారాలు, సెలవు దినాలు చూసుకుని ఏర్పాటు చేసుకోవచ్చు. కన్యలు/యువతులకు మూడు రోజుల శిక్షణ శిబిరాలు కూడా రూపొందించబడ్డాయి.

శిబిరాల్లో యువశక్తికి 'ధ్యానం' గురించి ప్రఖర ప్రశిక్షణ ఇవ్వాలి. పరమపూజ్య గురువుగారి నిర్దేశానుసారంగా చేయించబడే ధ్యానాలు చెప్పచ్చు. లేదా గైడెడ్ మెడిటేషన్, నిర్దేశాలనిస్తూ స్వర్ణిమ సూర్యోదయ ధ్యానం, దీపంతో బిందు యోగ (జ్యోతి అవధారణ) సాధన, ఇష్టదైవాన్ని ధ్యానించడం లేదా నాద యోగం మొదలైన వేటినైనా ఉపయోగించవచ్చు. ధర్మ సాంప్రదాయాలకు అతీతంగా అంతర్జగత్తును దృఢపరిచే విధానమే ధ్యానం. ధ్యానంతో జ్ఞాపకశక్తి ఎలాగూ పెరుగు తుంది, ఐ.క్యూ, ఈ.క్యూలు కూడా పెరగడానికి తోడ్పడుతుంది. ఓపిక పెరుగుతుంది, బద్ధకం మొదలైనవాటి నుండి విముక్తి లభిస్తుంది. అనేక రకాలైన ధ్యానం సీడీలు, వాటి గురించి చెప్పే ప్రవచనాల డి.వి.డీలు కూడా శాంతికుంజ్, హరిద్వార్‌లో దొరుకుతాయి. అందులో పది రకాల ధ్యానాల గురించి చెప్పబడింది. వాటిలో దేనితోనైనా ప్రారంభించవచ్చు.

యువ కార్యకర్తల ప్రశిక్షణలో యోగ వ్యాయామాలకి చాలా ముఖ్య స్థానం ఉంది. గతి యోగం (వార్మ్ అప్) సూక్ష్మ వ్యాయామం. పవనముక్తాసనం మొదలుకుని ప్రజ్ఞాయోగం, సూర్యనమస్కారం మరియు భస్త్రిక, నాడీశోధన, అనులోమ-విలోమ, ప్రాణాకర్షణ, భ్రామరి మరియు ఉద్గీత. ఈ విధంగా ఆరు రకాల ప్రాణాయామాలు చేయించవచ్చు. యోగ అనేది కచ్చితంగా వ్యక్తిని క్రమశిక్షణతో కూడినవాడిగా, ఫిట్‌గా మార్చి, కార్యసామర్థ్యం పెంచుతుంది. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం చాలా ప్రభావం చూపుతుంది. రోజుకు 20 నుండి 30 నిమిషాలు వెచ్చించాలి. తెలివితేటలు మెరుగుపరిచి, చిత్తాన్ని స్ఫటికంలా నిర్మలంగా మార్చడానికి ప్రాణాయామానికి మించిన విధానం లేదు.

వీటితో పాటు సాంప్రదాయిక ఆటలు (కబడ్డీ, ఖో-ఖో...), వక్తృత్వ పోటీలు, చిత్రకళల పోటీలు, ప్రేరణాత్మక ప్రసంగాల పోటీలు, వ్యాసరచన పోటీలు. పోస్టర్లు, నినాదాల తయారీ, దేశభక్తి ప్రజ్ఞాగీతాల అంత్యాక్షరి, ప్రశ్నోత్తరాలు, ముగ్గులు, ఏక పాత్రాభినయం, క్రాఫ్ట్, వ్యర్థాలతో కళాకృతులు, సామాజిక విషయాలపై యువత సమకాలీన అభిప్రాయాలు ఐదు నిమిషాల్లో చెప్పడం మొదలైనవాటి పోటీలు నిర్వహించవచ్చు. వివిధ టాస్క్ (కార్య ప్రణాళికలు తయారు చేయటం), ఆత్మవిశ్వాసాన్ని వికసింపచేయడం, అన్నీ ప్రశిక్షణల్లో భాగమే. వీటితో చాలా మంది ప్రతిభావంతులు బయటపడతారు.

ఈ శిబిరాల్లో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు కూడా చేయవచ్చు. ఐదు రోజుల శిబిరాల్లో ఏదో ఒక రోజున దేశ కాల పరిస్థితులను బట్టి ఏర్పాటు చేసుకోవచ్చు. పాటలు, ఉపన్యాసాలు, కవితలు వంటివి ఏర్పాటుచేసుకోవచ్చు. సౌమ్యమైన బృందగానాలు, నృత్యాలు, ప్రేరణాత్మకంగా, శిక్షణపరంగా లేదా ఏదైనా సమస్యకు పరిష్కారికంగా ఉండేవి ఎన్నుకోవచ్చు. అయితే ఇవన్నీ ముందే అనుభవజ్ఞులైన కార్యకర్తల ద్వారా పరీక్షింపబడి ఉండాలి.

శ్రమదానం కోసం దగ్గరలోని వృద్ధాశ్రమం, నారీ శిశు సంక్షేమ గృహాలు, జలాశయాలు, గుడిసెలు, గోశాలలు మొదలైన సంస్థానాలకు తీసుకుని వెళ్ళచ్చు. పరిశ్రమ విలువ తెలిపేందుకుగాను అక్కడి వారితో కలిసి పనిచేయాలి. వికలాంగుల గృహాలలో ప్రయోగాత్మకమైన సేవకార్యాలు చేయచ్చు. ముసలివారితో కలిసి వారి అనుభవాలు వినడం, వారికి సేవ చేయడం, చేయూతనివ్వడం వంటివి వారితో సన్నిహితంగా ఉంచుతాయి. సేవారాధనకు ఇదొక అద్భుత ప్రయోగం. గుడిసెల్లో, బస్తీల్లో శుభ్రత కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయి. పాట్నా కార్యకర్తలు ఈ విధమైన సేవ కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచారు. పలు చోట్ల వ్యసన ముక్తికి ర్యాలీలు నిర్వహించవచ్చు. జనజాగృతికి కావలసిన విలక్షణ వాతావరణం ఏర్పర్చవచ్చు.

**పవిత్రమైన ఆలోచన, వెలికి చెప్పిన మాటకన్న శక్తివంతమైనది**

ఈ యువక్రాంతి సంవత్సరంలో యువత ప్రశిక్షణ అనేది చాలా ముఖ్యమైన భాగం. అన్ని వైపుల నుండి ఏదో విధంగా ప్రయత్నాలు జరుగుతూనే ఉండాలి. గురుపౌర్ణమికి గురువు గారికి ఇంతకు మించిన శ్రద్ధాంజలి ఏమివ్వగలం.

## సకాలంలో తొలగిపోయిన సంకోచం

ఈ మధ్య జరిగిన సంఘటనా క్రమం కుటుంబంలో అందరికీ తెలియడం మంచిది. మనది ఆలోచనాపరుల దేశం, దాంతో పాటు భావుకతలో కొట్టుకుపోయే భావనాపరుల దేశం కూడా. ఒకొక్కరిదీ ఒక్కో స్పందన. సృజనాత్మక కార్యాలు చేసేటప్పుడు కొన్ని సందర్భాల్లో ఆకర్షించే అవకాశాలొస్తాయి, పని చేయడానికి అనంతమైన అవకాశాలొస్తాయి, ప్రపంచంతో ముడిపడడం వల్ల ఆపదలు ఉంటాయి. వ్యక్తిగతమైన ఆపదైనా, మొత్తం సంగఠన మీద కూడా ప్రభావం పడుతుంది. ప్రజాసేవ కోసమే జీవించే సమాజసేవకులు ఏ నిర్ణయమైనా ఆచీ తూచీ తీసుకోవలసి ఉంటుంది. ఉపనిషత్తులలో **"క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గమ పథః తత్ కవయో వదంతి"** (కఠోపనిషత్ 1/3/14). ఆధ్యాత్మిక మార్గం చాలా దుస్సాధ్యమైనది, పదునైన కత్తి మీద సాము వంటిదీ, అందులోనూ ఇప్పుడే పదును పెట్టిన కత్తి. ప్రజాసేవకులు తప్పకుండా ఈ విషయం మీద ధ్యాస పెట్టాలి.

రాష్ట్రపతి ద్వారా నామినేట్ అయి రాజ్యసభలో సభ్యునిగా చేరాలనే ప్రస్తావన ఇవ్వడం జరిగింది. ఈ పిలుపు కూడా చాలా గౌరవాత్మకంగా ఇవ్వబడింది. ఒక గుర్తింపు ఇవ్వబడు తోంది. గాయత్రి పరివార్ ద్వారా జరిగిన ప్రజాసేవ కార్యక్రమా లకు గౌరవం దక్కబోతోంది. ఏప్రిల్ మూడో వారంలో జరిగిన విషయం. గురువుగారి ఆజ్ఞ. **రాజకీయాల్లో మేమెందుకు భాగం పంచుకోము** (అక్టోబరు 1980, అఖండజ్యోతి) ఈ 7 పేజీల వ్యాసంలో స్పష్టమైన నిర్దేశం ఇవ్వబడింది. గురువుగారి పాదాల దగ్గర మార్గదర్శనం తీసుకున్న ఆంతరిక కార్యకారిణి సభ్యులం దరితో ఈ విషయం చర్చించబడ్డది. ఆదరపూర్వకంగా ప్రస్తావన తిరస్కరించబడింది. మేము నేరుగా జనతంత్రంతో ముడి పడ్డాము. ఆధ్యాత్మిక వేదికనుండే ప్రజాసేవ చేస్తూ ఉంటాము అని జవాబివ్వడం జరిగింది. రెండు వారాలు గడిచాయి. ఒక యాత్ర కూడా అయిపోయింది. ప్రస్తావన స్వీకరించాల్సిందిగా చాలా పెద్ద స్థాయి నుంచి కబురొచ్చింది. సీటింకా ఖాళీగానే ఉంది.

మళ్ళీ మంథన కొనసాగింది, చర్చలు జరిగాయి. చివరికి ఆరేళ్ళు రాజ్యసభకు వెళ్ళి వైజ్ఞానిక ఆధ్యాత్మికతను, 'మేము మారుతాం - యుగం మారుతుంది' అనే ఘోషణ చేయాలని నిర్దేశం లభించింది. కాని ఇదేంటి? దేశంలో అందరి అభిప్రాయం సేకరిస్తే ప్రబుద్ధులు, భావనాశీలురు అందరి పరిజనుల్లో బహుసంఖ్యాకులు అభిప్రాయం తెలిపారు. గురువుగారు శత సూత్రాలతో ఇచ్చిన యోజన బైటనుండే చేయవచ్చని తెలిపారు. సదనంలోని వాతావరణం కూడా నిర్ణయం తీసుకోవడానికి అనుకూలంగా సహకరించింది. వెంటనే 36 గంటల్లో గౌరవనీయులైన రాష్ట్రపతి గారికి, ప్రధానమంత్రి గారికి అస్వీకృతి గురించిన సందేశం పంపించ బడింది. ఎటువంటి శపథం తీసుకోలేదు కాబట్టి ఏ ఇబ్బంది లేకుండాపోయింది. రాజీనామా ఇవ్వడం జరిగింది. మనసు కుదుటపడింది. నష్టపోయిందేమీ లేదు. దేశవిదేశాల్లోని కార్యకర్తల ప్రేమ, గౌరవపూర్వక అభినందనలు లభించాయి. ఎప్పటి లాగానే ఈ మిషన్ సైనికుడు, పత్రిక సంపాదకుడు, ఒక ప్రజాసేవకుడిగా అందరి మధ్యనా ఉంటూ నిరంతరం పని చేస్తూ ఉంటాడు. అయోమయ స్థితి ఏర్పడింది, అది సకాలంలో తొలిగిపోయింది, ఆపద తొలిగిపోయింది. నేను మీ వాడిని, మీ వాడిగానే ఉంటాను.

*- అఖండజ్యోతి, జులై 2016*

*అనువాదం: ఎం.వి.ప్రసాద్*

## సేవామార్గం

*దేశబంధు చిత్తరంజన్ దాసు తాతగారు జగబంధు దాసు. ఆయన పరోపకారపరాయణుడు. అలసిసొలసి వచ్చే బాటసారుల కోసం తన గ్రామంలో ఒక ధర్మశాల కట్టించారు. ఆయన ఇతరుల దుఃఖాన్ని చూడలేకపోయే వారు. ఒకరోజున పల్లకిలో కూర్చుని పొరుగు గ్రామానికి పోతున్నారు. వేసవి రోజులు. త్రోవలో ఒక బ్రాహ్మణుడు ఎదురయ్యాడు. వేసవి తాపానికి బాగా డస్సిపోయాడు. నడవలేకపోతున్నాడు. వెంటనే జగబంధుదాసు పల్లకి నుండి క్రిందికి దిగి ఆ బ్రాహ్మణుని పల్లకిలో కూర్చుండబెట్టి గ్రామానికి చేర్చాడు.*

- ప్రజ్ఞాపురాణం నుండి

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

**పరస్పర వ్యతిరిక్త భావాలను లేక వ్యతిరిక్త పనులను ఒకే సమయంలో చేయజాలం**

ఆయుర్వేద వైద్యం-17

# పెరుగు-మజ్జిగ & బెల్లము-గుఢము

## పెరుగు - మజ్జిగ

దక్షిణ భారతదేశంలో పెరుగు, మజ్జిగ లేకుండా భోజనం పూర్తిచేయరు. సరియైనక్రమంలో శాస్త్రీయంగా ఉపయోగిస్తే అమృతంలా పనిచేసి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.

**ఉపయోగాలు:**

**1. అర్శమొలలలో:** నిత్యం పెరుగు సేవిస్తుండిన రక్తము స్రవించడం ఆగిపోతుంది. లేదా మజ్జిగ, సైంధవ లవణము, వాము చూర్ణము కలిపి త్రాగించాలి.

**2. నీళ్ళ విరేచనాలలో:** పెరుగులో దానిమ్మ ఇగుళ్ళు కలిపి సేవించాలి. లేదా వేయించి పొడి చేసిన, తెల్ల జీలకఱ్ఱ 1.స్పూను మజ్జిగలో కలిపి త్రాగించాలి.

**3. జిగట విరేచనాలలో:** పెరుగు లేదా మజ్జిగలో తేనె కలిపి తినిపించాలి.

**4. శరీరముపై మంటలకు:** ఆవు మజ్జిగలో శుభ్రమైన బట్ట తడిపి దానితో శరీరమంతటా రుద్దాలి.

**5. దీర్ఘకాలిక మలబద్దకంలో:** ఆవు మజ్జిగలో వాము, బిడాల లవణం (నల్ల ఉప్పు) కలిపి త్రాగించాలి.

**6. అర తల నొప్పి:** మజ్జిగ అన్నములో మిశ్రి కలిపి ప్రతిరోజూ ఉదయం సూర్యోదయానికి ముందే భుజించాలి.

**7. మూత్రము జారీగా రాకపోవటం:** మజ్జిగలో శుద్ధిచేసిన గంధకము 1/2 స్పూను కలిపి త్రాగించాలి.

**8. అజీర్ణ వ్యాధి:** మజ్జిగ ఉప్పు చేర్చి త్రాగించాలి.

**9. బలమునకు:** పెరుగు, బెల్లముతో కలిపి రోజూ ఉదయమే సేవిస్తుండాలి.

## బెల్లము - గుఢము

బెల్లము కూడా వంటింటి సంభారమే. శాఖ పాకాలలో వాడడమే కాక, బెల్లాన్ని వివిధ పిండి వంటలలోను ఉపయోగిస్తారు. ఉగాది పచ్చడిలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది. మత్తు పదార్థాలను తయారు చేయడానికి కూడా ఉపయోగిస్తున్నారు. బెల్లం ఎంత పాతదైతే అంత మంచిది.

**ఉపయోగాలు:**

**1. ఆకలికి:** బెల్లము, మిరియాలను పానకముగా చేసి త్రాగించిన ఆకలి కలుగుతుంది.

**2. వాపులు:** బెల్లములో నీరు సున్నము చేర్చి మర్ధించి దెబ్బ తగిలినచోట అంటించిన, వాపు, నొప్పి శమిస్తాయి.

**3. బలానికి:** పెరుగు, బెల్లము కలిపి ప్రతిరోజూ ఉదయమే తీసుకొన్న బలము కలుగుతుంది.

**4. అర్శమొలలు:** బెల్లము, పసుపు ఒక్కొక్క భాగం, కరక్కాయ చూర్ణం అర్ధభాగం మర్దించి కుంకుడు కాయ ప్రమాణం తీయటి మజ్జిగతో రోజుకు రెండుసార్లు సేవిస్తుండాలి.

**5. వాతవ్యాధులు:** బెల్లం, శొంఠి చూర్ణం సమానం కలిపి నిత్యం సేవిస్తే వాత నొప్పులు తగ్గిపోతాయి.

## పండుగలు

**ఆగస్టు 2016**

| | |
|---|---|
| 06-08-2016 | నాగుల చవితి |
| 10-08-2016 | సంత్ తులసీదాస్ జయంతి |
| 11-08-2016 | కృష్ణానదీ పుష్కరారంభం |
| 12-08-2016 | వరలక్ష్మీ వ్రతం |
| 15-08-2016 | స్వాతంత్ర్య దినోత్సవం |
| 18-08-2016 | రాఖీపూర్ణిమ |
| 25-08-2016 | శ్రీకృష్ణాష్టమి |

**సెప్టెంబర్ 2016**

| | |
|---|---|
| 05-09-2016 | వినాయక చవితి |
| 06-09-2016 | ఋషి పంచమి |
| 13-09-2016 | వామన జయంతి |
| 17-09-2016 | విశ్వకర్మ జయంతి |
| 20-09-2016 | మాతాభగవతీదేవిశర్మ జయంతి |
| 28-09-2016 | పండిత శ్రీరామశర్మ ఆచార్య జయంతి |

**మన చక్కని ఆదర్శాలకు ఎంత దగ్గరగా మనం జీవిస్తామో, అంత చక్కని సత్యవాదులమగుట తథ్యం**

# స్ఫూర్తిదాయక గాయత్రీపరివార్ సభ్యులు - 27

### ఘుటకాల మల్లిఖార్జునరావు, నర్సరావుపేట



శ్రీ ఘంటకాల కోటోజి - శ్రీమతి లక్ష్మీబాయి దంపతులకు 25 అక్టోబరు 1955లో నర్సరావుపేట పట్టణము, గుంటూరు జిల్లాలో మల్లిఖార్జునరావు జన్మించారు. తల్లిదండ్రుల పూర్వీకులు కొన్ని దశాబ్దాల క్రితము మహారాష్ట్ర నుండి, ఆంధ్ర రాష్ట్రానికి వలసవచ్చి స్థిరపడ్డారు. వీరిది ఖాద్య తైలముల వ్యాపారము. నర్సరావుపేటలోనే బికాం డిగ్రీ వరకు చదువుకొన్నారు.

1978 జులైలో వైశ్యాబ్యాంకులో ఉద్యోగాన్ని సంపాదించుకొని, దానిలోనే పదవీ విరమణ చేసేంత వరకు తన సేవలను అందించారు. 1980 జులైలో కుమారి ఈశ్వరీబాయిగారితో వివాహం జరిగింది.

తల్లిదండ్రుల నుండి సంక్రమించిన దైవచింతన, దేవాలయాల సందర్శన వీరిలో ఆధ్యాత్మిక బీజాలను బలంగా నాటింది. నాటి నుండి నర్సరావుపేట చుట్టు ప్రక్కల ఎచ్చట సత్సంగాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు జరిగినా శ్రీ మల్లిఖార్జునరావు హాజరవుతూ ఉండేవారు. ఈ క్రమంలో 1992లో గాయత్రీ పరివార్ ప్రచారకులలో ప్రముఖులైన శ్రీ తుమ్మూరి శివరామ కృష్ణారెడ్డి, గాయత్రీ శక్తి పీఠము వ్యవస్థాపకులుగారి ద్వారా గాయత్రీ పరివార్‌తో అనుసంధాన మేర్పడింది. బ్యాంకు ఉద్యోగంలో, సెలవు దినాలప్పుడు గాయత్రీ పరివార్ పనులలో చురుకుగా పాల్గొంటూ సమయదానమిచ్చుటను అలవర్చుకొన్నారు. ఇదే సమయంలో శ్రీ డి.బి.ఎన్.బి. విశ్వనాథ్‌గారి ద్వారా గాయత్రీ మంత్రదీక్షను పొందారు. ఈ దీక్షతో శ్రీ మల్లిఖార్జునరావుగారి నిత్యజీవితంలో గాయత్రీ సంస్కృతి మరింతగా పెనవేసుకుపోయింది. గాయత్రీ సద్బుద్ధికి ప్రతీకయైనందున "చెడును విడచి మంచిని గైకొనుము" అనెడి మాటలను తదుపరి డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ మాష్టారి ప్రసంగాలపట్ల మరింత ఆకర్షితులై, వారి కనుసన్నలలో మెలగుచూ అనేకానేక కార్యక్రమాలలో పాలుపంచుకొనుట జరిగింది. వీనిలో భాగంగా, నెల్లూరు జిల్లా కాకివాయి ఆశ్రమ నిర్మాణంలో, గుంటూరు పట్టణములోని సప్తఋషి ఆశ్రమ నిర్మాణంలో ప్రముఖ పాత్రను పోషించుట జరిగింది.

వీనితో అనేకానేక యజ్ఞాలలో పాల్గొని వాని విజయానికి తనవంతు అంశదానాలను, సమయదానాలను అత్యంత సమర్పణాభావంతో చేస్తూ వచ్చారు. 2001లో తిరుపతి అశ్వమేధ మహాయజ్ఞంలో ప్రచారంలో పాల్గొని యజ్ఞ నిర్వహణలో తన సేవలనందించారు. "నాటు-కోసుకో" అనెడి సూత్రాన్ని తన నిత్యజీవితంలో వివిధ సందర్భాలలో ఆచరణలో పెట్టుట జరిగింది. పరమ పూజ్య గురుదేవుల 18 సత్సంకల్పాలను, కార్డులపై ముద్రించి ఉచితంగా వేలమందికి పంచి పెట్టారు. ఉద్యోగ విరమణానంతరము తన సమయాన్ని గాయత్రీ పరివార్ వ్యాప్తికి, యుగనిర్మాణ కార్యక్రమాలకై (ధనాన్ని కూడా) వెచ్చించుచున్నారు. పూజ్య గురుదేవుల ఫోటో వేసి కార్డుపై ముద్రించి ఈ క్రింది వానిని వ్యాప్తి చేయుటలో ప్రస్తుతం నిమగ్నమైయున్నారు.

*"మనస్సులో మంచిని నాటుకుందాం-*
*మంచిని కోసుకుందాం*
*మంచిపనులు చేద్దాం - మంచి ఫలితాన్ని పొందుదాం*
*పరిస్థితులకు (ప్రకృతి) అనుకూలంగా జీవించుదాం*
*మనం మారుదాం - సమాజాన్ని మార్చుదాం*
*21వ శతాబ్ది ఉజ్జ్వల భవిష్యత్"*

— పండిత శ్రీరామశర్మ ఆచార్య

*ఆహారము-ప్రాముఖ్యత : తీసుకున్న ఆహారమే మనస్సుగా మారుతుంది. ఆ మనస్సే ఆలోచన రూపాన్ని తీసికొంటుంది. మీ వాక్కుగా మారి కర్మరూపం ధరిస్తాయి.* తన యొక్క తన్, మన్, ధన్‌లను" పూర్తి సమర్పణతో తన గురువు లక్ష్యసాధనకై వెచ్చిస్తూ ఉన్న శ్రీ మల్లిఖార్జునరావు దంపతులను ఆ గురుసత్తా ఆశీర్వదించి రక్షించుగాక.

**మనోనిశ్చలతను, శాంతిని కోల్పోయినవారు భగవంతుని దర్శించజాలరు**

## సైకం చిన యోగిరెడ్డి, కుందూరువారిపాలెం



సైకం వెంకటేశ్వరరెడ్డి – పిచ్చమ్మ దంపతులకు 1961వ సంవత్సరములో, కుందూరువారిపాలెం గ్రామం, జి.ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లాలో ఒక వ్యవసాయ కుటుంబంలో సైకం చిన యోగిరెడ్డిగారు జన్మించారు. ఉన్నత ప్రాథమిక విద్య 7వ తరగతి వరకు సమీపంలో ఉన్న ముప్పాళ్ళ గ్రామం ఉన్నత పాఠశాలలో పూర్తిచేశారు. తదుపరి కుటుంబ వృత్తియైన వ్యవసాయంలో స్థిరపడినారు. యుక్తవయస్సురాగానే కుమారి సామ్రాజ్యం గారిని వివాహమాడి గృహస్థజీవితంలో 1978లో ప్రవేశించారు. శ్రీమతి సామ్రాజ్యమ్మగారికి భగవద్భక్తి చిన్ననాటి నుండి మెండు. ఈ భగవద్భక్తి మెట్టినింట పుష్పించి మరింతగా వికసించింది. భర్తగారి సహకారంతో, ప్రోత్సాహంతో కుందూరువారిపాలెంలోనున్న రామాలయ దేవాలయాన్ని తరచు సందర్శిస్తూ ఉండేవారు. వీరిలోనున్న ఈ భగవద్భక్తి వీరిని సత్సంగాలవైపు పయనింపజేసింది. దీనికి తోడు సంతానలేమి కూడా వీరిని మరింతగా, ఆధ్యాత్మిక మార్గంలో పయనించుటకు తోడ్పడింది. ఈ రీతిగా ఈ దంపతులిరువురు గాయత్రీ యజ్ఞాలవైపు తమ దృష్టిని సారించి, వానిలో విరివిగా పాల్గొనసాగారు. అప్పటికే నర్సరావుపేట ఫిర్దాను కేంద్రంగా చేసికొని చుట్టుప్రక్కల గ్రామాల్లో గాయత్రీ యజ్ఞాలను, సత్సంగాలను నిర్వహించుచున్న శ్రీ పేరిశాస్త్రిగారి నాయకత్వంలోని గాయత్రీ పరివార్‌తో పరిచయం వీరికి ఈ మార్గంలో మరింత ముందుకు తీసికొనివెళ్ళింది. వీరి ఇంటిలో గాయత్రీ ప్రజ్ఞాపీఠాన్ని స్థాపించి నిత్యం గాయత్రీమాతను సేవించుట అలవరచుకొన్నారు. ఈ అలవాటు క్రమక్రమంగా గాయత్రీ ఆరాధనకు దారితీసింది. 2007లో నర్సరావుపేట సమీపంలోని కోటప్పకొండ పుణ్యక్షేత్రం వద్ద జరిగిన 108 కుండముల యజ్ఞములో మిషన్ ఆర్.కె. సంస్థను, డా॥మారెళ్ళ శ్రీరామకృష్ణమాస్టారు గాయత్రీ పరివార్, గాయత్రీతీర్థ్, శాంతికుంజ్, హరిద్వార్‌లో విలీనం చేసినప్పుడు వీరు కూడా శాంతికుంజ్ హరిద్వార్‌తో జోడింపబడ్డారు.

ఈ రీతిగా వీరు శాంతికుంజ్, హరిద్వార్‌ను ఇప్పటికి 3 మార్లు దర్శించుట జరిగింది. పరమపూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ప్రవచనాల స్ఫూర్తితో ప్రేరణను పొంది, గాయత్రీ పరివార్‌ను తమ విశాల కుటుంబంగా భావించి, ఈ ఆనందంలో తమ సంతానలేమియనెడి భావనను తమ మనస్సులలో నుండి పూర్తిగా తొలగించుకొన్న వివేకవంతులు, స్ఫూర్తిదాతలు.

పూజ్య గురుదేవులు డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ మాష్టారి ప్రవచనాలకు మరింతగా ప్రభావితులై తమ గ్రామంలో గాయత్రీ శక్తిపీఠాన్ని స్థాపించాలనెడి దృఢ సంకల్పం ఈ దంపతులలో బలంగా నాటుకొనగా తమకుగల వ్యవసాయ భూమి 75 సెంట్ల పంట భూమిని, శక్తిపీఠ నిర్మాణానికై కానుకగా ఇచ్చారు. దీనిలో ఋషి సాందీపుని పేరిట (శ్రీకృష్ణుని గురువు) గాయత్రీ శక్తిపీఠము కుందూరువారిపాలెంలో వెలసింది. ఈ పుణ్యదంపతులకు పూజ్య గురుదేవులు పరమ వందనీయ మాతాజీల సూక్ష్మ సంరక్షణలో సంపూర్ణ ఆశీస్సులు లభించుగాక.


దైవీశక్తుల తోడ్పాటుకై
కష్ట నష్టముల నివారణకై
చేసిన కృషి సత్ఫలితములనిచ్చుటకై
జ్ఞానము, సంపదల ఆర్జన కొరకై
జీవితంలో స్థిరపడుటకై

యుగశక్తి  గాయత్రి

మాసపత్రిక చదవండి !
చదివించండి !!

ప్రతుల కొరకై సంప్రదించండి:
ఫోన్: 040-23700722, 9949111175


**పరిసరాలు పరిశుభ్రత లోపించినచోట వ్యక్తి పరిశుభ్రతకు గుర్తింపు చేకూరదు**

# తొమ్మిది రోజుల సంజీవిని సాధనా శిబిరంపై నివేదిక-3

**ప్రవచన అంశము: పరివార నిర్మాణము**

**ప్రవచన కర్త: శ్రీమతి సుశీలా ఘోరే**

సామూహిక గాయత్రీ మంత్రోచ్చారణతో ఆనాటి ప్రవచనము ప్రారంభించబడింది.

మీ అందరికీ స్వాగతం!

విశ్వం మారుచున్నది. ఈ మార్పు అనేది మన అందరి మాధ్యమంగా జరుగుచున్నది. ఈ యుగసంధికాలములో జీవించుచున్న మనమంతా భాగ్యశాలురమే. పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యుల వారు మనకొక లక్ష్యాన్ని నిర్దేశించి వెళ్ళారు. అదే యుగనిర్మాణం. యుగ నిర్మాణానికై చేపట్టవలసిన కార్యక్రమాలలో ప్రధానమైనది కుటుంబ నిర్మాణం అదే పరివార నిర్మాణం.

మానవ జన్మనెత్తి మహాపురుషులుగా వినుతికెక్కిన వారంతా కుటుంబము నుండి వచ్చినవారే. ఋషులు, మునులు, ప్రజా సేవకులు, శాస్త్రవేత్తలు, కళానిధులు మున్నగు వారంతా వారి వారి కుటుంబాల నుండి పెరిగి పెద్దవారై వచ్చినవారే! దీనిని బట్టి మనకు అవగతమయ్యేది, కుటుంబం కేంద్రస్థానంగా నిలచి మనందరి జీవితాలకు కావలసిన సంస్కృతీ సంస్కారాలను అందించింది. మనలను తీర్చిదిద్దింది. కావున ప్రతి వ్యక్తి జీవితంలో కుటుంబ ప్రభావం, పరిసర సమాజ ప్రభావం అతడు / ఆమెపై అధికంగా పనిచేస్తుంది. తదనుగుణంగా అతడు / ఆమెలో తగిన అలవాట్లు, సంస్కారాలు, సంస్కృతి, సభ్యత రూపుదాల్చుతాయి. కావున కుటుంబానికి మూల పురుషులైన తల్లి తండ్రి తమ సంతానాన్ని చక్కగా తీర్చిదిద్ది సమాజ కళ్యాణ కార్యక్రమాలకై వారిని సంసిద్ధులగావించుట అత్యంత బాధ్యతాయుతమైన పని. ప్రతి మనిషి మరణానంతరం తన జీవితకాలంలో చేసిన తప్పొప్పులకు సమాధానమివ్వవలసి ఉంటుంది. తదుపరి ఫలితాలను అనుభవించవలసి ఉంటుంది. కుటుంబ పెద్దలైన తల్లిదండ్రి తమ సంతానాన్ని కని, పెంచి పెద్దజేసి, వివాహం జరిపించి, సంతానం జీవన యాత్రకు కావలసిన వనరులనందించుట సహజం. కాని ఇదే మానవ జీవన లక్ష్యం కాదు. కేవలం సంతానాన్ని పెంచి, పోషించి పెద్ద చేయుట ప్రతిప్రాణి చేస్తుంది. మానవులు దీనికి మించిన కర్తవ్యాన్ని, లక్ష్యాన్ని చేరుకొనవలసి ఉంది. అదే వ్యక్తి నిర్మాణము, కుటుంబ నిర్మాణం (పరివార నిర్మాణం) సమాజ నిర్మాణం. ఇది పూర్తిచేసిననాడే సమాజం, కుటుంబం మరియు వ్యక్తి, సుఖశాంతులతో వర్ధిల్లి ప్రగతిపథంలో పయనించగలరు.

పై లక్ష్యసాధనకై మన ఆలోచన విధానంలో మార్పు రావాలి. తద్వారా ఆచరణలో, జీవన విధానంలో మార్పు రావాలి.

బుద్ధ భగవానుడు తన శిష్యగణంతో ఒక పట్టణంలోగుండా పోతూ ఉన్నాడు. 'అది మధ్యాహ్నవేళ, ఒక మేక వచ్చి ఒక దుకాణం ఎదురుగా నిలిచింది. దుకాణ యజమాని దానిని అదిలించి, దూరంగా తోలాడు. మరల వచ్చి దుకాణం ఎదుట నిలిచింది. ఇది పలుమార్లు జరుగుట బుద్ధుని కంట పడింది. ఆయన దీనిని చూచి నవ్వుకున్నాడు. దీనిని చూచిన ఆయన శిష్యులకు ఆశ్చర్యం కలిగి బుద్ధుని నవ్వుకు కారణమడిగారు. బుద్ధుడు బదులిస్తూ ఇలా అన్నారు "ఈ మేక పూర్వజన్మలో ప్రస్తుత ఈ దుకాణాదారుని తండ్రి-కుమారునిపైన దుకాణం పైగల అవ్యాజమైన మోహాన్ని వీడజాలకపోవుటచే ఈ జన్మలో మేకగా జన్మించి, ఆ దుకాణం చుట్టూరా అదిలించినా అంటి పెట్టుకొని ఉంటున్నది. దీనిని మోహబంధ మనెదరు. ఆ జీవి మోహబంధానికి లోనై పడరాని పాట్లు పడుతూ మరింతగా మోహపాశానికి బందీగా మారుచున్నది.

యజమాని కుటుంబ సభ్యుల పట్ల ప్రేమను పెంచుకోవాలి. వారికి జీవన విధానాన్ని తెలుపుచూ ప్రేమానురాగాలను, త్యాగబుద్ధిని వారిలో పెంపొందింపజేయాలి. అంతేకాని మోహ పాశాలతో వారిని చుట్టి వైచి, తాను చెడుతూ వారిని కూడా చెడగొట్టరాదు. దీని నివారణకై తొలుత తనను తాను సంస్కరించుకొంటూ, కుటుంబాన్ని సంస్కరించి, తద్వారా సమాజాన్ని సంస్కారాలతో నింపుటకు ప్రయత్నించాలి అని బుద్ధుడు తన శిష్యులకు తెలుపుతూ వెలుగు మార్గాన్ని చూపాడు.

**మనిషిలోని ఆత్మ ప్రకాశవంతమానమైనచో అది ప్రపంచాన్నంతా వెలుగు నింపుతుంది**

సంస్కరించబడిన కుటుంబం భూమిపై స్వర్గాన్ని అవతరింప చేస్తుంది. నేడు మనిషి యాంత్రికంగా జీవిస్తున్నాడు. యాంత్రిక మయమైంది. ఒంటరితనానికి లోనై సంఘజీవనానికి, కుటుంబ జీవనానికి దూరమై భావోద్రేకాలకు లోనై తీవ్ర ఒత్తిడికి లోనై ప్రేమ, అనురాగాల లేమితో ఆత్మాహుతికి పాల్పడుచున్నాడు. ఘోర నేరాలకు పాల్పడుతూ ఉన్మాదిగా కూడా మారుచున్నాడు.

పై అనర్థాలన్నింటికీ మూలం కుటుంబ వ్యవస్థ. మనము రోగ మూలాలకు మందువేయక రోగానికి మందు వేస్తున్నాం. కావున సమాజంలో జరిగెడి దురాగతాలకు మూలమైన కుటుంబ వ్యవస్థను సంస్కరించవలసి ఉంది. కుటుంబానికి ఆధారం తల్లి తరువాత తండ్రి కావున తల్లీ-తండ్రి మొదట సంస్కారవంతులు కావాలి. వీరిలో వ్యక్తిత్వ నిర్మాణం జరగాలి. దీనికై ఉపాసన నిత్యము చెయ్యాలి. దీనికి స్వాధ్యాయ సత్సంగాలను జోడించాలి. వాక్ సంయమనం, అర్థ సంయమనం, సమయసంయమనం మరియు ఆలోచనా సంయమాల పాటించాలి. ఇవన్నీ తల్లిదండ్రుల నుండి సంతానికి అలవడాలి. అప్పుడు కుటుంబ నిర్మాణం, పరివార నిర్మాణం జరుగుతుంది.

దీనికి ఉదాహరణగా శివాజీ తల్లి, ధృవుని తల్లి, ఝాన్సీ లక్ష్మిభాయి తల్లి, భరతుని తల్లి నిలుస్తారు.

గాయత్రీ పరివార్ సభ్యులైన మీరంతా పూజ్యగురుదేవుల యుగనిర్మాణ సందేశాన్ని ఇంటింటికి, గ్రామ గ్రామానికి, పల్లెలకు, పట్టణాలకు, నగరాలకు చేర్చాలి. వారి ఆలోచనలను తద్వారా ఆచరణను సన్మార్గం వైపు నడిపించాలి. స్వాధ్యాయం, సత్సంగాల విలువను వారికి తెలియజెప్పి, వీనిపట్ల వారిలో ఉత్సుకతను పెంపొందించాలి. గురుదేవుల సాహిత్యాన్ని, యుగశక్తి గాయత్రి మాసపత్రికను ప్రజలకు అందేలా చూడండి. జ్ఞానంతోనే మనిషి ఆలోచనలు, ఆచరణ మారతాయి.

---

## దేశ పౌర సత్వానికి పునాది నైతికత

*అపనమ్మకము, ద్వేషాలతో మనుష్యుల మధ్య కొట్లాటలు, ప్రేమ రాహిత్యం ఏర్పడుతున్నాయి. దీని వలన నిత్యజీవితంలో అవాంఛిత, అనారోగ్య, అనైతిక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నేడు, ప్రతివారు, వారి వారి హక్కులకై, పోరాడుచున్నారు. ఎదుటి వారిని మించిన, సౌకర్యాలను, తాను పొందాలని కోరుకొనుట పరిపాటియైనది.* ***బాధ్యతల నెరవేర్చుటయనెడిది, ప్రాధాన్యత కోల్పోయినది. బాధ్యతలు హక్కులు ఒకదానితో ఒకటి విడదీయరానివి.*** *ఇతరుల పట్ల, మన బాధ్యతలు నెరవేర్చిననాడే, సమాజంలో శాంతి నెలకొంటుంది.* ***దేశప్రగతి, ఆదేశంలోని ప్రజల ప్రగతి, వారి వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించుచున్న దానిపై ఆధారపడి ఉంటుంది. దేశప్రగతి, ఆ దేశానికున్న భౌతిక వనరులపై ఆధారపడక, ఆదేశ ప్రజల సత్య సంధతపై, శ్రమించే దానిపై, ప్రధానంగా ఆధారపడి ఉంటుంది.*** *అప్పుడే ఆ సమాజం ప్రపంచంలో మంచి గుర్తింపు పొందుతుంది.*

***మనష్యుల మధ్య ప్రేమ, సుహృద్భావము, సద్భావనలు, పరస్పర విశ్వాసము సమాజ ప్రగతికి ప్రధాన సోపానములు.*** *ఇవి పొంగి పొరలుచున్న సమాజం, దేశం, త్వరితగతిన సుస్థిర ప్రగతిని అన్ని రంగాలలో సాధిస్తుంది. ఎన్నో గ్రంధాలు, పైవానిని పెంపొందించు కొనుటకు అందుబాటులో ఉన్నాయి.* ***కొంత వరకు మాత్రమే మంచి నడవడిని బోధించగలం, కాని అంతిమంగా, మంచినడవడి సాంఘిక స్థితిగతులు, ఆధ్యాత్మిక పరంగానే పెంపొందించుకొనుటకు సాధ్యం.*** *దీనిని ఆచరణాత్మకంగా పెంపొదించుకోవాలి. అప్పుడే నాగరికులుగా మనం ఎదుగుతాం. అట్లే, ఇతరులకు, అవసర వేళలో సేవలనందించుట (మనస్ఫూర్తిగా).* ***నిజమైన మానవత, తన అవసరాలను కుదించుకొని, తద్వారా మిగిల్చిన సమయాన్ని, సంపదలను పరులకందించుట అత్యంత ఉన్నతమైన సేవ. ఇతరుల బాధలను పంచుకొనుచూ, మనసుఖాలను వారి కందించుటయే, నిజమైన మానవత, దీనిని మరువరాదు.***

***స్వార్థమున్నచోట పరస్పర ప్రేమకు, నిస్వార్థసేవకు, స్నేహానికి తావుండదు. సుఖసంతోషాలు, వస్తువుల ద్వారా లభించవు. ఇవి కేవలం మానవత్వ విలువలైన ప్రేమ, దయ, కరుణ, మమత, సేవలతోనే విరాజిల్లుతాయి.*** *ఇవే నిజమైన, స్వచ్ఛతతో నిండిన పౌరుని కుండవలసిన లక్షణాలు, అవేనైతిక లక్షణాలు.*

*- 'మన సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారం' పుస్తకం నుండి*

---

అ

# ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన వివిధ కార్యక్రమాలు

## గుంటూరు జిల్లా పొన్నూరులో

15 జూన్ 2016 గాయత్రీ జయంతిని పురస్కరించుకొని పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లాలో పంచకుండీ గాయత్రీ యజ్ఞము గాయత్రీ పరివార్ పొన్నూరు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహింప బడింది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యజ్ఞాన్ని నిర్వహించారు. పూజ్యగురుదేవుల యుగనిర్మాణ కార్యకలపాలలో చురుకుగా పాల్గొనుటకై దీక్షబూనారు.

## గుంటూరు జిల్లా కుందూరువారి పాలెంలో

గుంటూరు జిల్లాలోని నర్సరావుపేట – సత్తెనపల్లి మార్గ మధ్యములో నూతనంగా నిర్మించిన 'గాయత్రీ శక్తిపీఠము – సాందీపుని ఆశ్రమం' లో గాయత్రీ జయంతి కార్యక్రమం 2016 జులై 15న అశేష గాయత్రీ పరివార్ సభ్యుల మధ్య జరిగింది. దాదాపు యాభై పై చిలుకు గ్రామాల నుండి 2000 మంది గాయత్రీ పరిజనులు 24 కుండముల గాయత్రీ యజ్ఞములో పాలుపంచుకొన్నారు.

గాయత్రీ జయంతి విశిష్టతను తెలుపుట జరిగింది. దీనితోపాటుగా 2018లో జరుగనున్న అశ్వమేధ మహాయజ్ఞ ప్రాశస్త్యాన్ని ఆహుతులకు వివరించుట జరిగింది.

పై యజ్ఞాన్ని గాయత్రీ పరివార్ వరిష్ట కార్యకర్త శ్రీ పేరిశాస్త్రి గారి సారథ్యంలో నిర్వహించారు. వచ్చిన వారందరికీ భోజన ప్రసాద వితరణ జరిగింది.

## గుంటూరు జిల్లా నర్సరావుపేటలో

గాయత్రీ ప్రజ్ఞాపీఠము, నవోదయనగర్, నర్సరావుపేటలో 2016 జూన్ 15న గాయత్రీ జయంతిని, గాయత్రీ మహిళా మణులు అత్యంత భక్తి, శ్రద్ధ, విశ్వాసాలతో నిర్వహించారు. అదేరోజు అనాథ పిల్లలకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పీఠము గత దశాబ్దకాలముపైగా నిర్వహింపబడుచున్నది. దీనిని శ్రీ బి. శ్రీనివాసరావు క్రమం తప్పక నిష్ఠ, శ్రద్ధాపూర్వకంగా భక్తిప్రపత్తులతో నిర్వహించుట అత్యంత ముదావహం.

## గుంటూరు జిల్లా నారాకోడూరులో

2016 జూన్ 15న గాయత్రీ శక్తిపీఠము, నారాకోడూరులో 9 కుండముల గాయత్రీ యజ్ఞమును గాయత్రీ జయంతి సందర్భంగా నిర్వహించుట జరిగింది. గుంటూరు, తెనాలి, పొన్నూరు మరియు నారాకోడూరు చుట్టుప్రక్కల గ్రామాల నుండి 200 మంది గాయత్రీ పరివార్ సభ్యులు ఈ యజ్ఞములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ జుజ్జూరి సాంబశివరావు గారి సారథ్యంలో నిర్వహించుట జరిగింది.

గాయత్రీ పరివార్ సభ్యులకు గాయత్రీ జయంతి విశిష్టతను గురించి వివరించుట జరిగింది.

## మూసాపేట గాయత్రీ చేతనా కేంద్రములో

గాయత్రీ చేతనా కేంద్రము, మూసాపేటలో 2016 జూన్ 14న గాయత్రీ జయంతిని పురస్కరించుకొని సప్తకుండీ గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. 100 మంది యజ్ఞంలో పాల్గొన్నారు. భూమిపై గంగావతరణ మరియు గాయత్రీ అవతరణ జరిగిన రోజు త్యాగ, బలిదానాలకు ప్రతీకగా నిలిచిన ఈ రోజు విశిష్టతను తెలియజేయుట జరిగింది.

అదే రీతిలో 2016 జులై 19న గురుపౌర్ణమినాటి విశిష్ట కార్యక్రమాన్ని కూడా సప్తకుండీ యజ్ఞంతో నిర్వహించారు. గురు పౌర్ణమి విశిష్టతను తెలుపుతూ శ్రీ అశ్విని సుబ్బారావు, దక్షిణ భారత గాయత్రీ పరివార్ ప్రధాన సంచాలకులు ఆహుతులనుద్దేశించి ప్రవచించారు. భక్తి, శ్రద్ధ, విశ్వాసాలతో గురువులకు సమర్పణ చేసికొని వారి మార్గంలో నడచి జీవితాలను ధన్యం చేసికొనండి అని ఉద్బోధించారు.

పై రెండు కార్యక్రమాలను యజ్ఞాన్ని శ్రీమతి హైమావతి గారు (నెల్లూరు) నిర్వహించారు.

## నెల్లూరు జిల్లా రేవూరులో

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ జన్మభూమి పట్ల ప్రేమతో ఆ ఊరిని దత్తత తీసుకొని ప్రగతిపథంలో

**సంగీతము కంఠము నుండి మాత్రమే వెలువడదు - హృదయం నుండి వెలువడుతుంది**

పయనింపజేస్తూ శ్రీ బోయిన జనార్దన్‌రెడ్డి గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో 108 కుండీలతో గాయత్రీ మహాయజ్ఞమును 2016 జూన్ 19న నిర్వహించారు.

2,50,000 గాయత్రీ మంత్రాలను ఆ గ్రామ ప్రజలు దీక్షగా వ్రాసి, జూన్ 18న కలశయాత్ర, 19న పూర్ణాహుతిగా 108 కుండముల గాయత్రీ మహాయజ్ఞాన్ని నిర్వహించారు.

ఈ యజ్ఞకార్యక్రమాన్ని శ్రీ సీతారామాంజనేయులు, శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతులు అనిత, లక్ష్మి, సురేఖగార్లు నిర్వహించారు. జనార్దన్‌రెడ్డిగారికి తోడుగా నిలిచి యువ గాయత్రీ పరివార్ కార్యకర్తలు అయిన శ్రీ హరి, శ్రీ రాజేశ్‌రెడ్డి, శ్రీ జనార్దన్, శ్రీ వేమారెడ్డి, శ్రీ నరేందర్‌రెడ్డి మరియు శైలజగార్లు తమ సేవలను అందించి యజ్ఞసఫలతకు తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10,00,000 మంత్రలేఖనాలను వ్రాయాలని దీక్ష బూనారు. తదుపరి యుగనిర్మాణ ప్రణాళికలో భాగమైన వృక్షారోపణ (చెట్లు నాటే) కార్యక్రమాన్ని 10వేల మొక్కలు నాటి పూర్తిచేయవలెనని సంకల్పించారు.

## విజయనగరం పట్టణములో

21 జూన్ 2016న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రీ పరివార్ విజయనగరం శాఖ యోగా దినోత్సవాన్ని విజయనగరం పురజనులతో మరియు కొన్ని పాఠశాలల బాలలతో కలిసి నిర్వహించారు.

ఆహుతులైన బాలలకు, పరిజనులకు, యోగా విశిష్టతను గురించి, నిత్య జీవితంలో క్రమం తప్పక యోగ విద్యను అభ్యసించెడి వారికి కలిగెడి అద్భుత ఫలితాలను వివరించుట జరిగింది. తదుపరి పట్టణ వీధులలో యోగా విశిష్టతను తెలిపెడి నినాదాల చేబూని పురజనులలో యోగా ప్రాధాన్యత స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పి.వి. చలమయ్య, శ్రీ విశ్వేశ్వర రావు మరియు శ్రీ కుసుమంచి సుబ్బారావుగార్లు నిర్వహించారు.

## గాయత్రీ జ్ఞానమందిరం, స్వర్ణధామనగర్

2016 జులై 3న చల్మేడా గ్రా॥, రామాయంపేట మం॥లో 24 కుండముల గాయత్రీ యజ్ఞము 500 మందితో చేశారు. ప్రభావితులైన ప్రజలు దాదాపు 10 వేల రూపాయల సాహిత్యం ఖరీదు చేశారు. గాయత్రీ మంత్రలేఖనము, బలివైశ్య ప్రాశస్త్యాల గురించి వచ్చిన వారికి తెలియజేయుట జరిగింది. ఈ కార్యక్రమం గాయత్రీ జ్ఞానమందిరం, స్వర్ణధామనగర్ సారథ్యంలో జరిగింది. దీనికి ఆలయ నిర్వాహకులు శ్రీ వి. బ్రహ్మం గారు తమ సహకారాన్ని అందించారు.

గాయత్రీ జ్ఞానమందిరం, స్వర్ణధామనగర్, సికింద్రాబాదు వారు ప్రారంభించిన గాయత్రీ యజ్ఞ శృంఖలలో భాగంగా ఈ క్రింది చోట్ల యజ్ఞాలు నిర్వహించారు.

- 06.07.2016న తుజాల్‌పూర్ గ్రామంలో 11 కుండీల యజ్ఞము
- కామారెడ్డి పట్టణములో హరిజనవాడలో 5 కుండీల యజ్ఞము

వందల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. పై యజ్ఞాలను శ్రీ తోషన్ సాహూ, చంద్రశేఖర్ దంపతులు నిర్వహించారు. కన్‌కల్ గ్రామంలో 12 మందితోను, కుద్రియాల్ గ్రామంలో 5గురితోను ప్రజ్ఞామండళ్ళను ఏర్పాటు చేయుట జరిగింది. పై కార్యక్రమాల విజయానికి శ్రీ చాట్ల ఉపేంద్రగారి కృషి మరువరానిది.

### దప్పిక తీరేది అక్కడే

*గురు గోవిందసింహుడు పదహారేండ్ల పెద్ద కుమారుని పిలిచి, ఖడ్గం చేతికిచ్చి యుద్ధం చేయుమని ఆజ్ఞాపించాడు. తండ్రిమాట ప్రకారం అజీతోసింహుడు యుద్ధానికి వెళ్ళాడు. అక్కడే వీరగతిని పొందాడు. తరువాత రెండవ కుమారుడు జోరఖార్ సింహుని పిలిచి యుద్ధానికి వెళ్ళమని ఆజ్ఞాపించాడు. నాన్నాగారూ! దప్పిగా ఉంది. నీరు త్రాగి వెళతాను" అన్నాడు. "నీ అన్న పడిపోయిన చోట రక్తపు నది ప్రవహిస్తోంది. అక్కడకే వెళ్ళి నీ దప్పిక తీర్చుకో" అన్నాడు తండ్రి. జోరఖార్ సింహ వెంటనే యుద్ధ రంగానికి వెళ్ళాడు. శత్రువులను చీల్చి చెండాడుతూ తన ప్రియ సోదరుని దగ్గరకు చేరుకున్నాడు.*

– ప్రజ్ఞాపురాణం నుండి

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

**ఆదర్శాన్ని వీడని వానిని, ఆ ఆదర్శము అతని వెన్నంటి ఉంటుంది**